అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 25-7-2023

సంపుటి : 9 | సంచిక : 205 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50



వీఆర్ఏల క్రమబద్ధీకరణ జీవో జారీ

వీఆర్ఏలకు సీఎం శుభాకాంక్షలు

- సూపర్ న్యూమరరీ పోస్టుల్లో 20,555 వీఆర్ఏలు
- జేఏసీ నేతలకు జీవో అందజేసిన సీఎం కేసీఆర్

వివరాలు 11లో..

మోడీ మౌనమేల!

మణిపూర్‌పై ప్రధాని ప్రకటన చేయాలి

- ప్రతిపక్షాల ఆందోళన..అట్టుడికిన పార్లమెంట్
- సమాధానమివ్వకుండా పోటీగా అధికారపక్షం నిరసన : ఆప్ రాజ్యసభ నేత సంజయ్ సింగ్ సస్పెండ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్ హింసాకాండ అంశం పార్లమెంట్‌లో మంటలు రేపుతోంది. ఈ ఘటనలపై ప్రధాని మోడీ ప్రకటన చేయాలంటూ ప్రతిపక్షాలు కొనసాగిస్తున్న ఆందోళన ఉభయసభలను కుదిపేస్తోంది. దీంతో సోమవారం కూడా వాయిదాల పర్వం కొనసాగింది. ఆప్ రాజ్యసభ నేత సంజయ్ సింగ్‌పై వేటు వేయటం రాజ్యసభను మరింత వేడెక్కించింది. మణిపూర్‌పై చర్చ జరపాలని, ప్రధాని సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఐక్యంగా ఆందోళన చేపడుతున్నాయి. సమాధానమివ్వకుండా ప్రతిపక్షాలకు పోటీగా రాజస్థాన్, పశ్చిమబెంగాల్‌లో మహిళలపై దాడుల గురించి అధికార పక్షం కూడా ఆందోళనలు చేస్తుంది. ఉభయ సభల్లో కూడా ప్రతిపక్షాల నోటీసులకు పోటీగా అధికారం పక్ష ఎంపీలు కూడా నోటీసులు ఇచ్చారు. రూల్176 కింద బీజేపీ ఎంపీలు లక్ష్మీకాంత్ వాజ్‌పేయ్ తెలంగాణలో మహిళలపై జరుగుతున్న దాడులు గురించి, సుధాన్షు త్రివేది పశ్చిమ బెంగాల్‌లో హింస గురించి ప్రస్తావించారు. సుశీల్ కుమార్ మోడీ పాట్నాలో ఆందోళనపై పోలీస్ దాడి, జీవీఎల్ నరసింహారావు ఛత్తీస్‌గఢ్‌లో ఫేక్ కుల ధ్రువీకరణ పత్రాలకు వ్యతిరేకంగా యువత ఆందోళన, హరనాథ్ సింగ్ యాదవ్ ఛత్తీస్‌గఢ్‌లో మహిళలపై లైంగికదాడులు, గణశ్యాం తివారీ రాజస్థాన్‌లో మహిళలపై దాడులు, శాంతి భద్రతలపై ఇచ్చిన 11 నోటీసులు తన పరిశీలనలో ఉంటాయని, మణిపూర్ హింసపై సీపీఐ(ఎం) ఎంపీ వి.శివదాసన్ ఇచ్చిన నోటీస్‌ను తిరిగి వెనక్కి



పంపిస్తున్నానని రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ అన్నారు. రూల్ 267 కింద 27 నోటీసులు తన వద్దకు వచ్చాయని, మల్లికార్జున్ ఖర్గే, జాన్ బ్రిట్టాస్, ఎడి సింగ్ వంటి నోటీసులు ఇచ్చిన ఎంపీల పేర్లను చదువుతున్న సందర్భంలో టీఎంసీ ఎంపీ డెరిక్ ఓబ్రెయిన్ జోక్యం చేసుకొని బీజేపీ ఎంపీల పేర్లను పార్టీ పేరుతో కలిపి చదివారు, ప్రతిపక్ష ఎంపీల పేర్లు చదివేటప్పుడు మాత్రం పార్టీ పేరును ఎందుకు జోడించటం లేదని ప్రశ్నించారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలంతా డెరిక్ ఓబ్రెయిన్‌కు మద్దతుగా నిలబడ్డారు. డెరిక్ ఓబ్రెయిన్ మీరు మీ స్థానంలో కూర్చోవాలని చైర్మెన్ ధన్కర్ సూచించారు. డెరిక్ కూర్చోకపోవడంతో, మీరు చైర్‌ను సవాల్ చేస్తున్నారని ధన్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సభను

...11లో

పార్లమెంట్‌లో ఆందోళన

మణిపూర్ అంశంపై ప్రధాని ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో ఆందోళన చేపట్టాయి. పార్లమెంట్ ఆవరణలో మహాత్మాగాంధీ విగ్రహం ముందు ప్రతిపక్షాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'మణిపూర్ కోసం

...11లో



ఇండియా ఫర్ మణిపూర్

లోక్‌సభలో ప్రతిష్టంభన



లోక్‌సభ ప్రారంభం కాగానే మణిపూర్ అంశంపై ప్రధాని మోడీ సభలో సమాధానం ఇవ్వాలని సభలో ప్రతిపక్ష నేత అధిర్‌రంజన్ చౌదరీ డిమాండ్ చేశారు. ఆయనకు మద్దతుగా ప్రతిపక్ష పార్టీల ఎంపీలు తమ స్థానాల్లోంచి లేచి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో హోరెత్తించారు. దీనిపై స్పీకర్ ఓంబిర్లా స్పందిస్తూ, దీనిపై ప్రభుత్వం సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని, అయితే కేంద్రం తరపున ఎవరూ సమాధానమి వ్వాలో మీరు ఆదేశించలేరని అన్నారు. అయినప్పటికీ సభ్యులు వెనక్కి తగ్గకపోగా మోడీ సమాధానం చెప్పాలని మరింత తీవ్రస్వరంతో నినాదాలు చేశారు. ఇండియా ఫర్ మణిపూర్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. సభ్యుల నినాదాల మధ్యే ప్రశ్నోత్తరాలను స్పీకర్

...11లో



ఆయన ఎవరికీ అర్థం కారు...!

అంతా తానే...అన్నీ తానే

- ప్రజా ప్రతినిధులకు విలువే లేదు
- విమర్శలు సహించలేరు

భారతీయులందరూ 'మణిపూర్' వీడియోలో కన్పించిన దృశ్యాలను చూసి సిగ్గుతో తలదించుకున్నారు. దేశమంతా నివ్వెరపోయింది.కానీ ప్రధాని, పాలకపక్షం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పోనీ ప్రతిపక్షాల ప్రశ్నలకైనా స్పందిస్తారా అంటే అదీ లేదు. ప్రతిపక్షాల ప్రశ్నలన్నీ జాతి వ్యతిరేకమైనవని ఈ 'విశ్వగురువు' అభిప్రాయం. మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వ వైఫల్యాన్ని కోట్లాది మంది ప్రజలు ఎండగట్టారు. మోడీ ప్రభుత్వం సమస్యను ఎలా పరిష్కరిస్తుందా అని ఎదురు చూశారు. కానీ ప్రధాని చేసిందేమిటి? కంటితుడుపు మాటలు చెప్పి తప్పించుకున్నారు. పార్లమెంటులో ఆయన ఓ ప్రకటన చేయాలని ప్రతిపక్ష పార్టీలన్నీ ముక్తకంఠంతో డిమాండ్ చేసినప్పటికీ సమావేశాల ప్రారంభానికి ముందు, చట్టసభ వెలుపల ఆయన రెండు ముక్కలు మాట్లాడి మమ అనిపించారు. ప్రధానమంత్రి స్వభావమేమిటో చాలా మంది ఇప్పటికీ అర్థం చేసుకోలేకపోతున్నారు. గతంలో పని చేసిన ప్రధానులు పార్లమెంటుకు జవాబుదారీగా వ్యవహరిస్తే మోడీ మాత్రం అలాంటి ప్రయత్నమే చేయడంలేదు. అసలు ఆయన ఎంపీలను, ఇతర ప్రజా ప్రతినిధులను విశ్వాసంలోకి తీసుకొన్న దాఖలాలే లేవు. అంతా తానే...అన్నీ తానే. యూరోపియన్ పార్లమెంటులో మణిపూర్ హింసపై చర్చ జరిగితే మన చట్టసభలో మాత్రం అందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదు. మూడు రోజులుగా సభా కార్యక్రమాలు స్తంభిస్తున్నాయి. అయినా ప్రధాని కానీ, ప్రభుత్వంలోని ఇతర పెద్దలు కానీ ఏ మాత్రం స్పందించడం లేదు. ప్రభుత్వ సంస్థలు సైతం జరుగుతున్న దారుణాలను చూస్తూ మౌన ప్రేక్షకులుగా మిగిలిపోతున్నాయి.

కేంద్రం అప్పు రూ.155.6 లక్షల కోట్లు

పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్

2014 మార్చి 31 అంటే నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిన నాటికి కేంద్ర ప్రభుత్వం అప్పు రూ.58.6 లక్షల కోట్లు కాగా, 2023 మార్చి 31 నాటికి కేంద్ర ప్రభుత్వ అప్పు రూ. 155.6 లక్షల కోట్లు (జీడీపీలో 57.1 శాతం)కు పెరిగింది. సోమవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం

...5లో



సమాఖ్యపై దాడి

మణిపూర్ హింసపై ఏచూరి

వివరాలు 11లో..

మోసగించడంలో కేసీఆర్‌ను మించిన వారు లేరు

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజలను మోసగించడంలో సీఎం కేసీఆర్‌ను మించిన నాయకులు లేరని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. దళితులకు మూడెకరాలు, ప్రతి నియోజకవర్గంలో 1,500 మందికి దళిత బంధు వంటివి మాటలుగానే మిగిలిపోయాయని తెలిపారు. బీసీలకు ఎంత మందికి ఆర్థిక సహాయం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. గడిచిన ఐదేండ్లలో మైనార్టీ యాక్షన్ ప్లాన్ ఏమైందో చెప్పాలన్నారు. మైనార్టీలను కేసీఆర్ మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లీం రిజర్వేషన్లు ఎత్తేస్తామని కిషన్ రెడ్డి అంటున్నారనీ, ఆ రిజర్వేషన్లు మతపరమైనవి కావని గుర్తుచేశారు.

వంటావార్పు.. చెవిలో పువ్వు.. దున్నపోతుకు వినతిపత్రం

జీపీ కార్మికుల వినూత్న నిరసన

నవతెలంగాణ- విలేకరులు

ఉద్యోగ భద్రత, వేతనం పెంపు కోసం గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 19వ రోజుకు చేరుకుంది. సోమవారం పలు రూపాల్లో ప్రభుత్వానికి నిరసన తెలిపారు. వారికి రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు సంఘీభావం తెలిపారు.

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో జీపీ కార్మికుల సమ్మెకు మధ్యాహ్న భోజన సంఘం మండల కార్యదర్శి ఎర్రమళ్ల శాంతికుమారి మద్దతు తెలిపారు. పెన్‌పహాడ్ మండలంలో జీపీ కార్మికులు మోకాళ్ల మీద కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. కోదాడ మండలంలో వంటావార్పు నిర్వహించారు.



యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండల కేంద్రంలో జీపీ కార్మికులు రాస్తారోకో చేశారు. నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేసి

...5లో

కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టమాటాలు పంచారు..

3డీ స్క్రీన్‌పై మంత్రికి శుభాకాంక్షలు

- థ్రిల్ సిటిలో తలసాని సాయికిరణ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు
- హాజరైన మంత్రులు మహమ్మద్ అలీ, తలసాని శ్రీనివాస్...రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వేడుకలు



నవతెలంగాణ-మట్టివాడ/ బేగంపేట్

మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మంత్రులు ఆలయాల్లో పూజలు చేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా పలుచోట్ల టమాటాలు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పీవీ మార్గ్‌లోని థ్రిల్ సిటీ థీమ్ పార్క్‌లో వినూత్నంగా జరిపారు. ఈ వేడుకలకు హోంమంత్రి మహమూద్ అలీ, పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో అతిపెద్ద 3డీ తెరపై 3డీలో కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కేటీఆర్ పనితీరు, వ్యక్తిత్వం, సాధించిన విజయాలను వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక సాంగ్‌ను ప్రదర్శించారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేయించిన భారీ కేక్‌ను సాయి కిరణ్ యాదవ్‌తో కలిసి మంత్రులు కట్ చేశారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూ.. కేటీఆర్ గొప్ప నాయకుడు అన్నారు. రాష్ట్రంలో నూతనంగా పరిశ్రమల ఏర్పాటు, ఐటీ రంగం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. ఎంతో మంది యువతకు కేటీఆర్ స్ఫూర్తిగా నిలిచారన్నారు.

ప్రపంచ రికార్డ్ సాధించిన రూబిక్స్ క్యూబ్ ఆర్టిస్ట్ ఇర్ఫాన్ కుట్టి కండ్లకు గంతలు కట్టుకొని రూబిక్

...5లో

బీజేపీ ప్రోద్బలంతోనే మణిపూర్ మంటలు

మహిళలను వివస్త్రలను చేయటమే మోడీ సర్కార్ చెప్పే దేశభక్తి

- జాషువా స్ఫూర్తితో మనువాదంపై మహోద్యమం: కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ అయిన మణిపూర్‌లో సంఘ్‌పరివార్ శక్తుల ప్రోద్బలం తోనే ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి, సామూహిక లైంగిక దాడి జరిగిందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ ఆరోపించారు.సోమవారం హైదరాబాద్‌లోని

...11లో

30న కొల్లాపూర్‌లో భారీ బహిరంగసభ

మహిళా డిక్లరేషన్‌ను ప్రకటించనున్న ప్రియాంకగాంధీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొల్లాపూర్‌లో ఈ నెల 30న నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ మహిళా డిక్లరేషన్ ప్రకటిస్తారని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి తెలిపారు. సోమవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బహిరంగసభకు సంబంధించిన సన్నాహక సమావేశం మంగళవారం మహబూబ్ నగర్‌లో ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. బహిరంగ సభలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎంపీపీ మేఘారెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ఆయన కుమారుడు రాజేష్ రెడ్డి, గద్వాల జడ్పీ చైర్ పర్సన్ సరితా తిరుపతయ్యా, ఆ జిల్లా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరుతారని తెలిపారు. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌కు వెళ్లే ఆలోచనలో ఎవరూ లేరని స్పష్టం చేశారు.

బీసీల సీట్లను వెంటనే గుర్తించాలి

ప్రతి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లను బీసీలకు

...11లో

పాఠశాలల పనివేళల్లో మార్పు

9.30 నుంచి ప్రాథమిక, ప్రాథమికోన్నత స్కూళ్ల ప్రారంభం

- హైదరాబాద్, సికింద్రాబాద్‌లో మార్పులేదు : విద్యాశాఖ ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళలను ప్రభుత్వం మార్చింది. ఆయా పాఠశాలలు ఉదయం తొమ్మిది గంటల నుంచి కాకుండా 9.30 గంటలకు ప్రారంభమవుతాయని ప్రకటించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఎ శ్రీదేవసేన సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పనిచేస్తాయని తెలిపారు. అయితే హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళల్లో ఎలాంటి మార్పులేదని స్పష్టం చేశారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ప్రాథమిక పాఠశాలలు ఉదయం 8.45 నుంచి సాయంత్రం 3.45 గంటలకు, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉదయం 8.45 నుంచి సాయంత్రం నాలుగు గంటలకు ఉంటాయని వివరించారు. ఉన్నత పాఠశాలల



పనివేళల్లో మార్పులేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అవి ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటలకు ఉంటాయనీ, హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో ఉదయం 8.45 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు తరగతులుంటాయని వివరించారు. ఆర్జేడీలు, డీఈవోలు, ఎంఈవోలు, హెడ్మాస్టర్లు రాష్ట్రంలోని అన్ని


...5లో

రెడ్ అలర్ట్..

12 జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరిక

వచ్చే మూడు రోజులూ భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు

- ఆరెంజ్ అలర్ట్ జాబితాలో పలు జిల్లాలు
- సోమవారం 940 ప్రాంతాల్లో వర్షపాతం నమోదు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే మూడు రోజులు భారీ, అతి భారీ, అత్యంత భారీ వర్షాలు పడనున్న నేపథ్యంలో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను బీఅలర్ట్ చేసింది. మూడు రోజులకుగానూ 12 జిల్లాలకు రెడ్ హెచ్చరికను విడుదల చేసింది. ఆయా జిల్లాల్లో పలుచోట్ల భారీ, అతి భారీ, అత్యంత భారీ, కుండపోత వర్షాలు పడే సూచనలున్నాయని హెచ్చరించింది. 'పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం నెలకొంది. రానున్న 12 గంటల్లో మరింత బలపడి అల్పపీడనంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో ఉపరితల ఆవర్తనం మధ్యప్రదేశ్ ప్రాంతాల్లో నెలకొని ఉంది. దీని ప్రభావం వల్ల రాష్ట్రంలో వచ్చే ఐదు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందనీ, చాలా చోట్ల భారీ నుంచి అత్యంత భారీలు వానలు కూడా పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో సోమవారం రాత్రి 10 గంటల వరకు 940 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో 10.5 సెంటీమీటర్లు, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామంలో అత్యధికంగా

...11లో



ఆగస్టు 12న టీటీసీ పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ (టీటీసీ లోయర్ గ్రేడ్) పరీక్షలు వచ్చేనెల 12న జరుగుతాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 42 రోజులపాటు నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరానికి హాజరైన అభ్యర్థులకు ఈ పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్, హన్మకొండ, నిజామాబాద్, నల్లగొండ, కరీంనగర్ జిల్లాల్లో జరుగుతాయని వివరించారు.

రాష్ట్రంలోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



రాష్ట్రంలో వివిధ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఆ యూనియన్ వర్కింగ్ కమిటీ సమావేశంలో దీనిపై ప్రత్యేకంగా తీర్మానం చేసింది. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. అందులో ఆ యూనియన్ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఆఫీస్ బేరర్లు, వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. 'కనీస వేతనాలు, మల్టీపర్పస్ విధానం రద్దు, కారోబార్లు, బిల్‌కలెక్టర్లకు ప్రమోషన్లు, తదితర డిమాండ్లతో రాష్ట్రంలోని 12,769 గ్రామాల్లో 50వేల మంది పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నారు. ప్రభుత్వం విచ్ఛిన్న ధోరణితో వ్యవహరిస్తున్నది. జేఏసీ నాయకులతో చర్చించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి' అని డిమాండ్ చేసింది.

'ఆర్టీసీ ఉద్యోగులకు వేతన సవరణ చేయాలి. యూనియన్లను అనుమతించాలి. పీఎఫ్ బకాయిలు, సీసీఎస్ నిధులను విడుదల చేయాలి' అని సీఐటీయూ కోరింది. 'రాష్ట్రంలో 17,965 మంది ఐకేపీ వీఓఏలు రూ.3,900 వేతనంతో వెట్టి చేస్తున్నారు. వారి డిమాండ్లను నెరవేర్చాలి' అని విజ్ఞప్తి చేసింది. 'సింగరేణిలో తక్షణమే ఎన్నికలు నిర్వహించాలి. సంస్థలో బ్లాకుల ప్రయివేటీకరణను ఆపాలి. రూ.20వేల కోట్ల బకాయిలను వెంటనే ఇవ్వాలి. సొంత ఇంటి కల నెరవేర్చాలి. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీవో నెం 22ను గెజిట్ చేసి వేతనం పెంచాలి. 2022 సెప్టెంబర్ 26న జరిగిన ఒప్పందాన్ని సింగరేణి యాజమాన్యం అమలు చేయాలి' అని కోరింది. 'మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి. వివిధ పనులు, రిపోర్టుల పేరిట వేధింపులు, మెమోలు ఆపాలి. ఆశాలు కోరుతున్నట్టుగా ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి. అర్హులకు ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు కల్పించాలి' అని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఐటీయూ కోరింది.

'రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వాలి. ప్రమోషన్లు, బదిలీలు, హెల్త్ కార్డులు, ఇతర సమస్యలు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడంలేదు. 5,000 మందిని మాత్రమే పర్మినెంట్ చేసి చేతులు దులుపుకున్నది. వైద్య రంగంలో 5వేల మంది కాంట్రాక్టు ఎఎన్ఎంలు రెగ్యులర్ కాలేదు. 104, 108, 102, ఆరోగ్యశ్రీ, టి సాక్స్, అర్బన్ హెల్త్ ఉద్యోగులు నిరాశలో ఉన్నారు. పర్మినెంట్, వేతనాల పెంపు దల కావాలని కోరుతున్నారు. వారందరి సమ స్యలను పరిష్క రించాలి' అని విజ్ఞప్తి చేసింది. 'రాష్ట్రంలో కోటి మంది కార్మికులకు ప్రయోజనం కలిగించే 73 షెడ్యూల్డ్ ఎంప్లాయి మెంట్స్‌లో కనీస వేతనాలను సవరించాలి' అని డిమాండ్ చేసింది. 'యూనివర్సిటీ ఉద్యోగులకు టైంస్కేల్ ఇవ్వడంలేదు. వారిని పర్మినెంట్ చేయాలి. పశుమిత్రలను కార్మికులుగా గుర్తించి హక్కులు కల్పించాలి' అని కోరింది. ఎన్‌టిపిసిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేసింది. రాష్ట్రంలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లకు కూడా వేతనాలు పెంచాలి. బీడీ కార్మికులకు కనీస వేతన జీవో అమలు చేయాలి. 26 రోజులు పని కల్పించాలి' అని విజ్ఞప్తి చేసింది.

డీఎస్సీ-2003 టీచర్లకు పాతపెన్షన్!

- ఆర్థిక శాఖ సూత్రప్రాయ అంగీకారం
- పూర్తి వివరాలు కోరిన విద్యాశాఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకం (ఓపీఎస్) వర్తింపజేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇందుకు సంబంధించి ఆర్థిక శాఖ సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. అయితే డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకం వర్తింపునకు సంబంధించిన పూర్తి వివరాలను పంపించాలంటూ పాఠశాల విద్యాశాఖ సంచాలకులను విద్యాశాఖ కోరింది. ఈ మేరకు విద్యాశాఖ జాయింట్ సెక్రెటరీ ఎం హరిత సోమవారం మెమోను జారీ చేశారు. ఈ క్రమంలో త్వరలోనే డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకం వర్తింపచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను విడుదల చేసే అవకాశమున్నట్టు తెలుస్తున్నది. 2003, డిసెంబర్ 22 కంటే ముందు నోటిఫికేషన్ విడుదలై, 2004, సెప్టెంబర్ ఒకటి తర్వాత నియామకాలు జరిగిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకం వర్తింపజేయాలంటూ కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి మూడో తేదీన ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. దానిప్రకారం రాష్ట్రంలోని డీఎస్సీ-2003 ఉపాధ్యాయులతోపాటు ముందే నోటిఫికేషన్ విడుదలై 2004, సెప్టెంబర్ ఒకటి తర్వాత నియామకాలు పూర్తయిన ఇతర ఉద్యోగులకు పాత పెన్షన్ పథకాన్ని వర్తింపచేయాలని ఇటీవల ఆర్థిక శాఖ అధికారులతో జరిగిన సమావేశంలో మంత్రి హరీశ్‌రావు నిర్ణయం తీసుకున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమోదం తీసుకుని త్వరలోనే ఉత్తర్వులను విడుదల చేయాలని భావిస్తున్నట్టు సమాచారం.

వెంటనే ఉత్తర్వులివ్వాలి : టీఎస్‌పీటీఏ

డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు ఓపీఎస్ వర్తించే అంశంపై ప్రభుత్వం అధికారిక నిర్ణయం తీసుకోలేదని టీఎస్‌పీటీఏ అధ్యక్షులు సయ్యద్ షౌకత్‌అలీ, ప్రధాన కార్యదర్శి పిట్ల రాజయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే ఉత్తర్వులు వెలువడే వరకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం సానుకూలంగా ఉందనీ, ఎప్పుడో జరగాల్సిన నిర్ణయాన్ని కాలయాపన చేయడం సమంజసం కాదని తెలిపారు. వెంటనే దానిపై ఉత్తర్వులివ్వాలని డిమాండ్ చేశారు.

DIPLOMA SPOT ADMISSIONS 2023-24

Applications are invited from the eligible candidates as per the rules of Government of Telangana / SBTET in force for the Left over seats in Diploma courses under Convener quota and minority quota for the academic year 2023-24. Qualified / not qualified / other states / other countries students can also apply

Name of the College	CS		ES	
	Counselling	Minority	Counselling	Minority
St. Mary's Group of Institutions Hyderabad	9	150	-	-
St. Mary's Engineering College	5	90	50	60

Deshmukhi Village, Pochampally Mandal, Yadadri Bhongir District - 508 284. Ph.: 9010455590/91/92

Abbreviations: CS : Computer Science & Engineering ES: Embedded Systems

Last date for submission of applications: 25.07.2023 to 27.07.2023. Spot Admissions: 28.07.2023

ADMISSION NOTIFICATION - 'B' Category

Applications are invited as per rules of Govt. of Telangana in force for 30% 'B' category quota for admission into 1st year B.Tech and B.Pharmacy courses for the year 2023-24 in the following Christian Minority Institutions. Admissions will be done on merit basis as per the rules of Government of Telangana

St. Mary's Group of Institutions Hyderabad

B.Tech	AID - 54	CSM - 90	CSE - 72	B. Pharmacy - 30

Applications and details of submission are available at the college and in www.smgoih.org Tuition Fee: Rs.60,000/-

St. Mary's Engineering College

B.Tech	AID - 54	CSM - 54	CSE - 72

Applications and details of submission are available at the college and in www.smecd.com. Tuition Fee: Rs.50,000/-

St. Mary's Integrated Campus Hyderabad

B.Tech	AID - 54	CSM - 54	CSE - 72

Applications and details of submission are available at the college and in www.smichyderabad.org. Tuition Fee: Rs.45,000/-

Abbreviations: AID: Artificial Intelligence & Data Science, CSM: Computer Science & Engineering (Artificial Intelligence & Machine Learning) & CSE: Computer Science & Engineering

(Approved by AICTE, PCI, permitted by Govt. of Telangana and affiliated to J.N.T. University Hyderabad), Near Ramoji Film City, Behind Mount Opera, Deshmukhi (V), Pochampally (M), Yadadri Bhongir Dt, Batasingaram (V), Hayathnagar (M), R.R. Dist., Under HMDA, Greater Hyderabad - 508284. Contact No.9010455590/91/92

Last date for submission of applications : 31.07.2023 | Cost of the application & Registration: Rs.200/-

---

TERA SOFTWARE LIMITED

Regd. Office: #8-2-293/82/A/1107, Plot No 1107, Road No 55, Jubilee Hills, Hyderabad-33. CIN: L72200TG1994PLC018391, Website: www.terasoftware.com, Tel: 040 2354 7447

NOTICE OF 29th ANNUAL GENERAL MEETING, BOOK CLOSURE AND REMOTE E-VOTING

Notice is hereby given that the 29th Annual General Meeting (AGM) of the Members of Tera Software Limited Scheduled to be held on Thursday, 17th August, 2023 at 11:00 a.m. (IST), at Jubilee Hills International Centre (Jubilee Hills Club), Near Post Office, Road No.14, Jubilee Hills, Hyderabad-500 033, Telangana, India, to transact the businesses as set out in the Notice of AGM, in compliance with Companies Act, 2013 ("Act"), rules framed there under and Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 ("Regulations").

In accordance with the MCA General Circulars No. 20/2020 dated May 5, 2020 & MCA General Circular No. 02/2022 dated May 5, 2022, SEBI Circular Nos. SEBI/HO/CFD/CMD2/CIR/P/2022/62 and SEBI/HO/DDHS/P/CIR/2022/0063 dated May 13, 2022 and in accordance with the General Circular No. 10/2022 and General Circular No. 11/2022 dated December 28, 2022 & SEBI/HO/CFD/PoD-2/P/CIR/2023/4 dated January 5, 2023 the financial statements (including Board's Report, Auditor's Report or other documents required to be attached therewith) for the Financial Year ended 31st March, 2023 pursuant to Section 136 of the Act and Notice calling the AGM pursuant to Section 101 of the Act read with the Rules framed thereunder, such statements including the Notice of AGM are being sent only in electronic mode to those Members on 24-07-2023 whose e-mail addresses are registered with the Company / KFin or the Depository Participant(s). The Annual Report is also available on the website of the Company **www.terasoftware.com** and on the websites of BSE **www.bseindia.com** and NSE **www.nseindia.com**.

Book Closure:
Pursuant to Section 91 of the Companies Act, 2013 and Regulation 42 of the SEBI (LODR) Regulations, 2015, the Register of Members and Share Transfer Books of the company will remain closed from Friday, 11th August, 2023 to Thursday, 17th August, 2023 (both days inclusive) for the purpose of AGM.

Remote e-Voting:
In compliance with Section 108 of the Companies Act, 2013 (the Act), read with rule 20 of the Companies (Management & Administration) Amendment Rules, 2015 and Regulation 44 of the SEBI (LODR) Regulations, 2015, the company has engaged the services of Kfin Technologies Limited ("Kfin") to provide the e-voting facility to the shareholders of the Company. The detailed instructions for remote e-voting are given in the Notice of the AGM. Members are further informed that:

i. Members holding shares either in physical form or dematerialized form as on the cut-off date 10th August, 2023; may cast their votes electronically on the businesses set out in the notice through electronic voting system of Kfin.
ii. The remote e-voting shall commence on Monday, 14th August, 2023 at 9:00 a.m. and shall end on Wednesday, 16th August, 2023 at 5:00 p.m. Votes, once casted shall not be allowed to change.
iii. The facility of Ballot voting shall be made available during the AGM and those members present in the AGM, who have not casted their votes through remote e-voting are eligible to vote. The members already voted through remote e-voting shall not be allowed to vote again.
iv. The manner of registration and evoting is provided in the notice for both physical and demat shareholders.
v. Members who have not registered their email ids with respective depository participants and members holding physical shares are requested to update their Email Ids with Company's RTA- Kfin Technologies Pvt. Ltd., email to einward.ris@kfintech.com or to the company at companysecretary@terasoftware.in.
vi. In case of any query or issues pertaining to e-voting, please refer Help & FAQ's section available at https://evoting.kfintech.com or write an email to evoting@kfintech.com contact at 040-6716 1500/1503/1509/2222. Toll Free No.: 1800-309-4001.

Yours truly,
For TERA SOFTWARE LIMITED
Sd/- T. GOPICHAND
Chairman & Managing Director
DIN: 00107886

Place: Hyderabad
Date: 24.07.2023

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HFL

201, రెండో అంతస్తు, కృష్ సఫైర్, సౌత్ బ్లాక్, సర్వే నెం.88, మాధాపూర్, హైదరాబాద్-500 081.

స్వాధీనతా ప్రకటన
(రూల్ 8(1) ప్రకారం) (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువ పేర్కొన్న సంతకందారు మరియు ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, అమీర్‌పేట్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్షన్ 13(12) ప్రకారం మరియు దీనితో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్3 ప్రకారం సంక్రమించిన అధికారాల ప్రకారం దిగువ పేర్కొన్న రుణగ్రహీతకు బకాయిలను నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లో వడ్డీ/ కాస్ట్సుతో పాటుగా కలుపుకొని తిరిగి చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసు పంపడం జరిగింది. ఎన్వలప్ బట్వాడా కాకుండా/ముట్టకుండా తిరిగి వచ్చిన నేపథ్యంలో నిబంధనలకు అనుగుణంగా దీనిలోని సమాచారాన్ని రెండు వార్తాపత్రికల్లో ప్రచురించడం జరిగింది.

క్ర.సం.1) రుణగ్రహీత పేరు: శ్రీ/శ్రీమతి అక్కెనపల్లి పీరన్న,
అకౌంట్ నెం. 710200009515 డిమాండ్ నోటీసు తేది:15-02-2023
డిమాండ్ నోటీసును వార్తాపత్రికలో ప్రచురించిన తేది: 24-07-2023
లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది: 19-07-2023
బకాయి ఉన్న రుణం మొత్తం: రూ.40,41,023.63 (రూపాయలు నలభై లక్షల నలభై ఒకటి వేల ఇరవై మూడు మరియు అరవై మూడు పైసలు మాత్రమే) తేది:16-02-2023 నాటికి 17-02-2023 తేదీ నుంచి భవిష్యవడ్డీతో పాటుగా చెల్లించాలి.
స్థిరాస్తి యొక్క వివరణ: అస్తికి సంబంధించి ప్లాట్ న ఎం.11, నైరుతి భాగం విస్తీర్ణం 70చ.గ. మరియు ప్లాట్ నెం.12 నైరుతి భాగం, విస్తీర్ణం 65చ.గ. విస్తీర్ణం 135చ.గ. లేదా 112.87చ.మీ. దీని యొక్క నిర్మిత విస్తీర్ణం 1150చ.అ. ఆర్సీసీతో కూడిన నిర్మాణం (గ్రౌండ్ ఫ్లోర్) సర్వే నెం.69ఎ, 70ఎ, 79ఎ, 79ఎఎ, 79ఇఇ, మునుగనూర్ గ్రామం, (జిపి) అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధి, రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్ఓ వద్ద రిజిస్టర్ చేయబడింది, వనస్థలీపురం. ప్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.11 ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నెం.12 (నైరుతి) భాగం, తూర్పు: ప్లాట్ నెం.11 (ఆగ్నేయం) భాగం మరియు ప్లాట్ నెం.12 తూర్పు భాగం, పడమర: 25' వెడల్పు రోడ్డు.

2) రుణగ్రహీత పేరు: శ్రీ కొప్పుల శ్రీనివాస్,
అకౌంట్ నెం. 710300010269 డిమాండ్ నోటీసు తేది:19-12-2022
డిమాండ్ నోటీసును వార్తాపత్రికలో ప్రచురించిన తేది: 09-01-2023
లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది: 19-07-2023
బకాయి ఉన్న రుణం మొత్తం: రూ.49,89,366.62 (రూపాయలు నలభై తొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల అరవై ఆరు మరియు అరవై రెండు పైసలు మాత్రమే) తేది:19-12-2022 నాటికి 20-12-2022 తేదీ నుంచి భవిష్యవడ్డీతో పాటుగా చెల్లించాలి.
స్థిరాస్తి యొక్క వివరణ: అస్తికి సంబంధించి ప్లాట్ నెం.101, సర్వే నెం.153/ఇఇ, 153/ఇఇ, 153/ఇ, 153/ఇ, 153/ఇ, 153/యు, 153/ఇసి, 153/యుఐ, 153/ఇ, 153/యు, 153/ఇ, 153/యు, 154/ఎ1, 154/ఎ2, 154/ఎ3 మరియు 154/ఎ4, విస్తీర్ణం 150చ.గ. లేదా 125.4చ.మీ. దీని యొక్క ప్లింత్ ఏరియా 1200చ.అ. పీర్జాదిగూడ గ్రామం మరియు మున్సిపాలిటీ, మేడిపల్లి మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: ఆస్తి యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.100, దక్షిణం: ప్లాట్ నెం.102, తూర్పు: 30'వెడల్పు రోడ్డు, పడమర:ప్లాట్ నెం.66.

3) రుణగ్రహీతల పేరు: 1) శ్రీ సుగాలి బలవర్ధన్ నాయక్& శ్రీమతి బానావత్ ఇంద్రజ కృష్ణా నాయక్,
అకౌంట్ నెం. 710400026710 డిమాండ్ నోటీసు తేది:22-02-2023
డిమాండ్ నోటీసును వార్తాపత్రికలో ప్రచురించిన తేది:27-03-2023
లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది: 21-07-2023
బకాయి ఉన్న రుణం మొత్తం: రూ.32,80,373.84 (రూపాయలు ముప్పై రెండు లక్షల ఎనభై వేల మూడు వందల డెబ్బై మూడు మరియు ఎనభై నాలుగు పైసలు మాత్రమే) తేది:22-02-2023 నాటికి 22-02-2023 తేదీ నుంచి వర్తింపదగిన భవిష్యవడ్డీతో పాటుగా చెల్లించాలి.
స్థిరాస్తి యొక్క వివరణ: అస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.402(నాలుగో అంతస్తు), 'మేయర్ హైట్స్', నిర్మిత విస్తీర్ణం 1075చ.అ. (కామన్ ఏరియాతో పాటుగా) మరియు కారు పార్కింగ్ ఏరియా 80చ.అ. అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 27.0చ.గ. (మొత్తం విస్తీర్ణం 679చ.గ.) ప్లాట్ నెంబర్లు 28&66, సర్వే నెంబర్లు 200,203,204,205,212,248,249,250,251,252&254, మల్లంపేట్ గ్రామం& గ్రామ పంచాయతీ, దుండిగల్-గండిమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు శ్రీ సుగాలి బలవర్ధన్ నాయక్ మరియు శ్రీమతి బానావత్ ఇంద్రజ కృష్ణా నాయక్ పేరిట సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4475/2021, తేది:30-01-2021 తేదీన రిజిస్టర్ అయి ఉన్నది. దీని యొక్క హద్దులు: స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: 10 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెంబర్లు 65&29, తూర్పు: 33 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 40' వెడల్పు రోడ్డు.
ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్.

పైన పేర్కొన్న రుణగ్రహీతలు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న సంతకందారు పైన పేర్కొన్న అస్తులను పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13(4) మరియు దీనితో పాటుగా సంబంధిత రూల్స్‌లోని సెక్షన్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని పైన పేర్కొన్న తేదీలో తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. రుణగ్రహీతలకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా పైన పేర్కొన్న అస్తులకు సంబంధించి ఎలాంటి లావాదేవీలను నిర్వహించకూడదు, సదరు అస్తులు ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వద్ద ఛార్జ్ చేయబడినవి మరియు పైన పేర్కొన్న రుణగ్రహీత/లు వద్ద నుంచి భవిష్య వడ్డీ, కాస్ట్సుతో కలుపుకొని తిరిగి చెల్లించుటకు లోబడి ఉంటుంది. రుణగ్రహీతలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం సెక్యూర్డ్ అస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

తేది:25-07-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

MOLD-TEK PACKAGING LIMITED

CIN: L21022TG1997PLC026542

Regd. Off: 8-2-293/82/A/700, Ground Floor, Road No 36, Jubilee Hills, Hyderabad-500033, Telangana, India. Ph No: 040-40300300, Fax No:040-40300328

Email: cs@moldtekpackaging.com; Website: https://www.moldtekpackaging.com/

కంపెనీ యొక్క ఈక్విటీ వాటాలను ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపీఎఫ్)కు బదలాయించడం

... లిమిటెడ్, 3, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034, ఫోన్ నెంబర్: 040-23545913/14/15, ఫ్యాక్స్: 040 23553214, ఇ-మెయిల్: xlfield@gmail.com వద్ద లేదా cs@moldtekpackaging.com వద్ద సంప్రదించాల్సిందిగా కోరడమైనది.
ఐఈపిఎఫ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ అండ్ రిఫండ్)రూల్స్, 2016లోని నిబంధనలకు అనుగుణంగా ఈ నోటీసు జారీ చేయబడింది.

For Mold-Tek Packaging Limited
సం/-
సుభోజీత్ భట్టాచార్జీ
కంపెనీ సెక్రెటరీ & కాంప్లియన్స్ అధికారి

ప్రదేశం: హైదరాబాద్
తేది:24-07-2023

MOLD-TEK TECHNOLOGIES LIMITED

CIN: L25200TG1985PLC005631

Regd Off: 8-2-293/82/A/700, Road No. 36, Jubilee Hills, Hyderabad, Telangana-500033 Ph No: + 91 40 4030 0300, Fax No : + 91 40 4030 0328,

Email: cstech@moldtekindia.com Website: https://www.moldtekengineering.com/

కంపెనీ యొక్క ఈక్విటీ వాటాలను ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపిఎఫ్)కు బదలాయించడం

... సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034, ఫోన్ నెంబర్: 040-23545913/14/15, ఫ్యాక్స్: 040 23553214, ఇ-మెయిల్: xlfield@gmail.com వద్ద లేదా cstech@moldtekindia.com వద్ద సంప్రదించాల్సిందిగా కోరడమైనది.
ఐఈపిఎఫ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ అండ్ రిఫండ్)రూల్స్, 2016లోని నిబంధనలకు అనుగుణంగా ఈ నోటీసు జారీ చేయబడింది.

For Mold-Tek Technologies Limited
సం/-
ఠాకూర్ విక్రమ్ సింగ్
కంపెనీ సెక్రెటరీ & కాంప్లియన్స్ అధికారి

ప్రదేశం: హైదరాబాద్
తేది: 24-07-2023

---

pnb Housing Finance Limited — Ghar Ki Baat

అనుబంధం-IV-A- స్థిరాస్తు/ల యొక్క ఇ-వేలం బహిరంగ అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమంతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

రిజిస్టర్డ్ ఆఫీస్: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూ ఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com

బ్రాంచ్ ఆఫీస్: ఎంసిహెచ్ నెం.15-24-173, రోడ్ నెం.1, కెపిహెచ్‌బి కాలనీ, 2వ అంతస్తు, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. బ్రాంచ్ ఆఫీస్: మెయిన్ రోడ్, గచ్చిబౌలి, హైదరాబాద్-500032 (అల్ సాహా హోటల్ ఎదురుగా) బ్రాంచ్ ఆఫీస్: 4వ అంతస్తు, హర్ష్ బెవిడిసన్ షోరూమ్‌పైన, రోడ్ నెం.12, బంజారా హిల్స్, హైదరాబాద్-500034

రుణం నెం., రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/హామీదారులు(లు)/ చట్టబద్ధమైన వారసుల పేరు (A)	డిమాండ్‌చేసిన మొత్తం & తేది (B)	స్వాధీనతా స్వభావం (C)	రిజర్వు ధర (ఆర్‌పి) (E)	ధరావత్తు (ఆర్‌పిలో 10%) (F)	బిడ్ దాఖలుచేయు చివరి తేది (G)	బిడ్ పెంపుదల రేటు	తనిఖీ తేది & సమయం (I)	వేలం తేది& సమయం (J)	తెలిసిన రుణభారాలు/ కోర్టు కేసుల ఏవైన ఉన్నచో (K)
HOU/HYDK/0918/583104 అరుణ్ కుమార్ యార్లగడ్డ (రుణగ్రహీత) వెలు శైలజ (సహ-రుణగ్రహీత) బి.ఓ: కూకట్‌పల్లి	Rs. 20,73,098.49 as on date 08-04-2021	(భౌతికంగా)	Rs. 19,13,000/-	Rs. 1,91,300/-	08.08.2023 10:00 A.M. to 05:30 P.M.	Rs. 10,000/-	02.08.2023 10:00 AM to 5.30 PM	10.08.2023 11:00 A.M. to 02:30 P.M.	నిల్/ తెలియదు
NHL/HYDL/1119/758160 & NHL/HYD/1020/828038 జె ప్రతాప్ రెడ్డి (రుణగ్రహీత) గుండా సుగుణ (సహ-రుణగ్రహీత) బి.ఓ: గచ్చిబౌలి	Rs. 1,05,76,653.28 as on date 19-08-2021	(భౌతికంగా)	Rs. 1,18,61,000/-	Rs. 11,86,100/-	23.08.2023 10:00 A.M. to 05:30 P.M.	Rs. 1,00,000/-	17.08.2023 10:00 A.M. to 05:30 P.M.	25.08.2023 11:00 A.M. to 02:30 P.M.	నిల్/ తెలియదు
HOU/HYD/0120/767249 గీతల చిన్నమ్మ (రుణగ్రహీత) చిన్నమ్మ సాయి రాంకిరణ అండ్ జనరల్ స్టోర్స్, గీతల యెల్లారెడ్డి (సహ-రుణగ్రహీత) బి.ఓ: బంజారాహిల్స్	Rs. 30,27,893.52 as on date 08-04-2021	(భౌతికంగా)	Rs. 26,85,000/-	Rs. 2,68,500/-	23.08.2023 10:00 A.M. to 05:30 P.M.	Rs. 10,000/-	17.08.2023 10:00 A.M. to 05:30 P.M.	25.08.2023 11:00 A.M. to 02:30 P.M.	నిల్/ తెలియదు
HOU/HYDL/1119/754529 టి.జగదీష్ (రుణగ్రహీత) రష్మిక మద్దాల, శ్రీ సాయిమానస ఎంటర్‌ప్రైజెస్(సహ-రుణగ్రహీత) బి.ఓ: గచ్చిబౌలి	Rs. 33,74,690.02 as on date 17-11-2021	(భౌతికంగా)	Rs. 39,42,725/-	Rs. 3,94,272.50	23.08.2023 10:00 A.M. to 05:30 P.M.	Rs. 10,000/-	17.08.2023 10:00 A.M. to 05:30 P.M.	25.08.2023 11:00 A.M. to 02:30 P.M.	నిల్/ తెలియదు

ప్రదేశం: కూకట్‌పల్లి, గచ్చిబౌలి, బంజారాహిల్స్, తేది: 24.07.2023
సం/- అధీకృత అధికారి, పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

తెలంగాణ ప్రభుత్వం
పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్
జిల్లా పంచాయత్ రాజ్ ఇంజనీర్ వారి కార్యాలయం, పిఆర్ డివిజన్, వికారాబాద్

షార్ట్ టెండర్ నోటీసు నెం.టి1/789-803/ 2023-24, తేది:22-07-2023.

వికారాబాద్ డివిజన్ పరిధిలో (15) పనుల నిర్వహణ నిమిత్తం మొత్తం అంచనా వ్యయం రూ.127.00లక్షలకు సంబంధించి షార్ట్ టెండర్ నోటీసు జారీ చేయడమైనది. దీనికి సంబంధించిన షెడ్యూల్స్ 22-07-2023 తేదీన జారీ చేయబడింది మరియు 01-08-2023 తేదీన ముగిస్తుంది. పూర్తి వివరాలను ఈ కార్యాలయం వద్ద నుంచి పొందవచ్చును. ఇ-మెయిల్: eeprvkb@yahoo.co.in సంప్రదించాల్సిన నెంబర్: 9440817345

సం/- డిస్ట్రిక్ట్ పంచాయత్ రాజ్ ఇంజనీర్,
DIPR R.O.No. 1094-DP/CL/ADVT/1/2023-24, Dt. 24-07-2023

తెలంగాణ ప్రభుత్వం
ఆర్‌సి నెం.హెచ్‌డిఎస్/ఎంజిఎంహెచ్/ 2023/703, తేది:19-07-2023

బహిరంగ వేలం

DIPR R.O.No. 1095-DP/CL/ADVT/1/2023-24, Dt. 24-07-2023

SPANDANA SPHOORTY FINANCIAL LIMITED

(CIN: L65929TG2003PLC040648)
Regd. Office: Galaxy, Wing B, 16th Floor, Plot No.1, Sy No 83/1, Hyderabad Knowledge City, TSIIC, Raidurg Panmaktha, Hyderabad-500081, Telangana, India.
Phone No.: 040-4812 6666, Website: www.spandanasphoorty.com

30,జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క సారాంశం

(రూ.మిలియన్లలో పేర్కొనకపోతే)

క్ర.సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-Jun-2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30-Jun-2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31-Mar-2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	5,116.16	2,502.76	14,007.54
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల ముందు)	1,605.44	(3,010.79)	178.28
3	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,605.44	(3,010.79)	178.28
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,194.62	(2,197.21)	123.94
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	1,215.25	(2,877.71)	(260.69)
6	ఈక్విటీ వాటా మూలధనం	709.99	709.47	709.83
7	రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వ్ మినహాయించి) (గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)			30,280.33
13	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది) (కొనసాగిస్తున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్లు) బేసిక్ (రూ.ల్లో)	16.83	(31.42)	1.74
	డైల్యూటెడ్ (రూ.ల్లో)	16.70	(31.42)	1.74

గమనికలు:
1. పై ఆర్థిక ఫలితాలు కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్ల పరిమిత సమీక్షకు లోబడి ఉండెను మరియు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 24, జులై, 2023 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. చట్టబద్ధమైన ఆడిటర్లు సవరించబడని అభిప్రాయాన్ని కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్‌కు కాలపరిమితికి సంబంధించి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.
2. కీ స్టాండ్‌అలోన్ ఆర్థిక సమాచారం.

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-Jun-23 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30-Jun-22 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31-Mar-23 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	4,868.47	2,321.31	13,286.60
పన్నుకు ముందు లాభం	1,487.26	(3,049.12)	182.47
పన్ను తరువాత నికర లాభం	1,111.27	(2,226.85)	123.37

3. సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలలో దాఖలుచేయబడిన ముగిసిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు ఇన్వెస్టర్లకు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్స్: (www.bseindia.com మరియు (www. nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.spandanaindia.com పై అందుబాటులో ఉంటాయి.
4. అవసరమైన చోట వరిగణించుటకు గత సంవత్సరపు/కాలవ్యవధుల యొక్క అంకెలు రీగ్రూప్ మరియు/ లేదా రీక్లాసిఫైడ్ చేయబడినవి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరఫున
SPANDANA SPHOORTY FINANCIAL LIMITED
సం/-
శలాబ్ సక్సేనా
మేనేజింగ్ డైరెక్టర్ & సీఈవో
డిఐఎన్: 09908237

ప్రదేశం: ముంబయి
తేది: 24, జులై,2023

హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

homefirst — We'll take you home

CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)లోని ప్రొవిజో చూడండి)
స్థిరాస్తుల విక్రయం కోసం సేల్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల యొక్క విక్రయానికి సంబంధించి ఇ-వేలం ద్వారా విక్రయ నోటీసు ఇందుమూలంగా కాలమ్ (2)లో పొందుపర్చిన రుణగ్రహీత(లు)లకు, సహ రుణగ్రహీత(లు)కు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న అనగా దిగువ పేర్కొన్న స్థిరాస్తులను అనగా కాలమ్ (3)లో పొందుపర్చిన వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి హోమ్‌ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ వారి వద్ద తాకట్టుపెట్టిన / ఛార్జ్‌చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులను దీని యొక్క అధీకృత అధికారి బకాయిలు చెల్లించని కారణంగా భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. రుణగ్రహీత బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్13(12) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని రుణగ్రహీత నుంచి అసలు మరియు వడ్డీతో పాటుగా పూర్తి బకాయిలను రాబట్టుకునే ఉద్దేశంతో సదరు సెక్యూర్డ్ ఆస్తులను " ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏది ఏలా ఉందో అలాగే" మరియు "ఏదైమేతే అది అలాగే " ప్రాతిపదికన విక్రయించనున్నారు. కాలమ్(1)లో పేర్కొన్న వివరాల ప్రకారం రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు) నుంచి పొందిన రుణాల బకాయిలను రాబట్టుకునేందుకు హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ "ఆన్‌లైన్" విధానంలో వేలం నిర్వహించనున్నట్లు ప్రకటించింది.

క్ర.సం.	రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు) పేరు	అస్తి చిరునామా	డిమాండ్ నోటీస్ తేది	డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూపాయల్లో)	స్వాధీనంలోకి తీసుకున్న తేది	మార్కెట్ విలువ (రూ.ల్లో)	ధరావత్తు (ఇఎండి) మొత్తం (రూ.ల్లో)	వేలం తేదీ మరియు సమయం	ఇఎండి మరియు డాక్యుమెంట్ల సమర్పణ కొరకు తుది గడువు	అధీకృత అధికారి సెల్ నెంబర్
1.	ఒమర్ బిన్ సాలెహ్, నవీద్ ఫాతిమా	ప్లాట్ 89/పార్ట్, సర్వే నెం.55,56,82&85, శాంక్షన్ లేఅవుట్, నెం.12, ముతాంగి గ్రామం, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా, జిపి పరిధి, ముతాంగి, హైదరాబాద్, తెలంగాణ-502300.	10-07-2022	8,63,067	19-07-2023	34,98,117	3,49,812	25-08-2023 (ఉదయం గం.11-00 నుంచి మధ్యాహ్నం గం.2 వరకు)	23-08-2023 (సాయంత్రం 5గంటల వరకు)	9030441188

ఇ-వేలం నిర్వహించు సర్వీస్ ప్రొవైడర్	ఇ-వేలం నిర్వహణ వెబ్‌సైట్/వివరాల కొరకు, షరతులు నిబంధనల కోసం సందర్శించాలి	అకౌంట్ నెంబర్ : ఇఎండి/ఇతర అకౌంట్ డిపాజిట్ కోసం	బ్రాంచ్ ఐఎఫ్ఎస్‌సి కోడ్	బెనిఫిషియరీ పేరు
కంపెనీ పేరు: ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ -ఆక్షన్ టైగర్, హెల్ప్‌లైన్: 079-35022160/149/182. సంప్రదించాల్సిన వ్యక్తి: రామ్ శర్మ, 80000 23297, ఇ-మెయిల్ :ramprasad@auctiontiger.net మరియు Support@auctiontiger.net	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net.	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్- యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరి ఈస్ట్	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపు మొత్తం- రూ.10,000/- దిగువ పేర్కొన్న అధీకృత అధికారి చేత http://homefirst.auctiontiger.com వెబ్‌పోర్టల్ ద్వారా ఇ-వేలం నిర్వహించబడును. ...

తేది:25-07-2023
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

ఖమ్మంలో అదానీ పంచాయితీ

నేషనల్ హైవే, రైల్వేమార్గాలకు భూముల కోసం రాద్ధాంతం

- రైతుల నిరాకరణ.. రోడ్డెక్కి ఆందోళనలు
- మొండిగా వ్యవహరిస్తున్న కేంద్రప్రభుత్వం
- కార్పొరేట్ల వైపే మొగ్గు చూపుతున్న వైనం
- నేడూ 'గ్రీన్‌ఫీల్డ్ హైవే' సర్వే.. ఉద్రిక్తతకు చాన్స్



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

జాతీయ ప్రాజెక్టుల భూసేకరణ విషయంలో కొన్ని నెలలుగా ఖమ్మం జిల్లాలో తీవ్ర రాద్ధాంతం నెలకొంది. కార్పొరేట్ల కోసం ఏర్పాటు చేస్తున్న రోడ్లు, రైల్వేమార్గాలతో జిల్లా రైతులు భారీ మొత్తంలో భూములు కోల్పోతున్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితుల్లో కనీసం 70% మంది అయినా ఆమోదిస్తేనే భూసేకరణ చేయాలి. ప్రజాభిప్రాయ సేకరణలో వందశాతం నిరసనలు వ్యక్తమవుతున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం మొండిగా వ్యవహరిస్తుండటంపై నిర్వాసితులు మండిపడుతున్నారు. రైల్వేలైన్, గ్రీన్‌ఫీల్డ్ హైవేలకు కలిపి జిల్లాలోని 11 మండలాల్లో రెండువేల ఎకరాలకు పైగా భూములు, విలువైన ఆస్తులను రైతులు కోల్పోతున్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం చింతకాని మండలంలో ఆదివారం నిర్వహించిన సర్వే ఉద్రిక్తతకు దారితీసింది. బాధితులు అడ్డుకున్న నేపథ్యంలో మంగళవారం మరోమారు సర్వే చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. సీపీఐ(ఎం), సీపీఐ, కాంగ్రెస్ నిర్వాసితులకు మద్దతుగా నిలిచాయి. సర్వేను ఎట్టిపరిస్థితిలో కొనసాగనివ్వమని రైతులు గట్టి పట్టుదలతో ఉండగా.. ఎట్టి పరిస్థితుల్లోనూ సర్వేను ఆపొద్దని అధికారులకు ఆదేశాలు అందినట్టు తెలిసింది.

పేరుకే ప్రజాభిప్రాయ సేకరణ..

పేరుకే ప్రజాభిప్రాయ సేకరణ అనే రీతిలో ఈ తతంగం నడుస్తోంది. అదానీ అండ్ కోకు మేలు చేసేందుకు మహారాష్ట్రలోని నాగపూర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి వరకు నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ హైవేతో పాటు డోర్నకల్ టూ మిర్యాలగూడ రైల్వేలైన్ నిర్మాణం విషయంలో జిల్లా రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. ఈ రెండు జాతీయ ప్రాజెక్టుల కోసం సేకరిస్తున్న భూములు ఖమ్మం నగరానికి అత్యంత చేరువగా ఉండటం.. ఎంతో విలువైన ఖనిజ నిక్షేపాలతో పాటు సారవంతమైనవి కావడంతో రైతులు భూములిచ్చేందుకు ససేమిరా ఒప్పుకోవడం లేదు. పోనీ పరిహారం తగినట్టుగా ఉందా.. అంటే అదీ లేదు. రూ.కోట్లలో ఈ భూముల విలువ ఉంటే రూ.లక్షల్లో పరిహారం ఇస్తామంటున్నారు. దీనిపై చింతకాని మండలంలో ఆదివారం చేపట్టిన గ్రీన్‌ఫీల్డ్ హైవే భూసేకరణ సర్వేను రైతులు అడ్డుకున్నారు. భారీ పోలీసు బలగాలతో వచ్చిన రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు రైల్వేలైన్ విషయంలోనూ ఖమ్మంరూరల్, ముదిగొండ, నేలకొండపల్లి మండలాల రైతాంగం నుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమవుతోంది. ఈ రైల్వేలైన్ విషయంలో స్థానిక ఎంపీ, బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిసి రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఎంపీ నామతో కలిసి ఢిల్లీ వరకూ వెళ్లి తమ అభ్యంతరాలు తెలిపారు. అయినా కేంద్రం ఈ పనులేవీ ఆపకుండా మొండిగా ముందుకు సాగుతోంది.

రైల్వేలైన్ విషయంలోనూ మొండిగా కేంద్రం..

డోర్నకల్- మిర్యాలగూడ రైల్వేలైన్ విషయంలోనూ కేంద్రం మొండిగా వ్యవహరిస్తోంది. అలైన్‌మెంట్ మార్చి ప్రత్యామ్నాయంగా మోటమర్రి- విష్ణుపురం మార్గాన్ని ఎంచుకోవాలని ఎంపీ నామ నాగేశ్వరరావు కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్‌ను కలిసి విన్నవించారు. డోర్నకల్- మిర్యాలగూడ రైలుమార్గంతో ఖమ్మం రూరల్ మండలం జాన్‌బాద్‌తండా, బోడవీరా తండా, దారేడు, గుండాల తండా, గూడురుపాడు, ఎం.వెంకటాయపాలెం, ఆరెకోడు, ఆరెంపుల, బారుగూడెం, పొన్నెకల్, మద్దులపల్లి, తెల్దారుపల్లి, ముదిగొండ మండలం లక్ష్మీగూడెం, మేడేపల్లి, ధనియాగూడెం, కట్టకూర్, నేలకొండపల్లి మండలం ఆరెగూడెం, ఆచార్లగూడెం, కోనాయిగూడెం, నేలకొండపల్లి, బోదులబండ, పైనంపల్లిలో కలిపి సుమారు 600 ఎకరాలకు పైగా విలువైన భూములను రైతులు కోల్పోతారు.

గ్రీన్‌ఫీల్డ్‌పై గరంగరం..

కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ నియోజకవర్గం నాగపూర్ నుంచి తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం మీదుగా ఏపీలోకి ప్రవేశించే గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం ఎక్కడ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టినా నిరసనలే వ్యక్తమయ్యాయి. ఖమ్మం జిల్లాలో మధిర మండలం సిరిపురం, రఘునాథపాలెం మండలకేంద్రంలో రెండుసార్లు, ఇప్పుడు చింతకాని మండలంలో సర్వే విషయంలోనూ ఉద్రిక్త పరిణామాలే చోటుచేసుకున్నాయి. రైతులు 'ప్రాణాలైనా తీసుకుంటాం...భూములు మాత్రం ఇవ్వం' అని తేగేసి కూర్చున్నా రెండు వంద మందికి పైగా పోలీసు భద్రత మధ్య సర్వే తంతును అధికారులు కొనసాగించడం గమనార్హం. రైతులతో కలిసి సీపీఐ(ఎం), సీపీఐ, కాంగ్రెస్ పార్టీల నేతలు కొదుమూరు- చిన్నగోపతి రహదారిపై రాస్తారోకో చేశారు. ఎకరం రూ.1.50 కోట్ల విలువున్న భూమికి రూ.25 లక్షలతో సరిపెట్టి, భూములు లాక్కోవాలని చూస్తే సహించేది లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. మూడుసార్ల ప్రజాభిప్రాయ సేకరణను నిర్వాసితులు తిరస్కరించినా కేంద్రం మొండివైఖరిపై మండిపడ్డారు.

ఉన్న భూమంతా పోతే 30 మంది ఉన్న మా కుటుంబం ఎట్లా బతకాలి..?

మేము ఐదుగురం అన్నదమ్ములం. మాకు కొదుమూరు రెవెన్యూలో సర్వే నంబర్ 125, 143లో ఐదు ఎకరాల భూమి ఉంది. ఉన్న భూమిలో ఎకరం సూర్యాపేట- దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే కింద పోతుంది. నాగపూర్- అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే కింద నాలుగు ఎకరాలు పోతున్నాయి. ఉన్న భూమి మొత్తం పోతే మేము 30 మంది ఉన్న కుటుంబ సభ్యులం ఎట్లా బతకాలి? అరకొర పరిహారంతో మా బతుకులు ఏమి కావాలి? సర్వేను అడ్డుకొని తీరుతాం. అలైన్‌మెంట్ మార్చే దాకా విశ్రమించం.



రాచబంటి రాము, కొదుమూరు, చింతకాని మండలం

దేశానికే మార్గదర్శి

- 'తెలంగాణ ప్రగతి పథం' పుస్తకావిష్కరణలో సీఎం కేసీఆర్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రం ఏర్పడిన అనతి కాలంలోనే దేశానికే మార్గదర్శిగా నిలిచిందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు అన్నారు. నీటిపారుదల, పరిశ్రమలు, వైద్యం, గిరిజన సంక్షేమం, చేనేత జౌళి, పట్టణ మౌలిక సదుపాయాలు, ఐటీ, ఆర్థిక శాఖల ప్రగతి వివరాలు పొందుపరిచిన 'తెలంగాణ ప్రగతి పథం' టేబుల్ బుక్‌ను సోమవారం నాడాయన సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తొలి నాళ్లలో స్వీయపాలనా సామర్థ్యాన్ని విమర్శించిన వారికి ఈ బుక్‌లెట్ సరియైన సమాధానాలు ఇస్తుందని అన్నారు. అభివృద్ధిలో ఉన్నత శిఖరాలకు చేరామని చెప్పారు. ఈ సందర్భంగా పుస్తకాన్ని తెలుగులోకి అనువదించిన రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ తెలుగు విభాగం కోఆర్డినేటర్ సువర్ణ వినాయక్, భాషా విభాగం సభ్యులు సంబరాజు రవి ప్రకాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఓఎస్డీ విద్యాసాగర్ తదితరులను ముఖ్యమంత్రి అభినందించారు. కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చిన విద్యుత్ రంగం

- ఐ అండ్ పీఆర్ విశ్లేషణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు దార్శనికత, పాలనా దక్షతకు నిదర్శనంగా రాష్ట్రంలో విద్యుత్‌రంగం వెలుగులు విరజిమ్ముతున్నదని సమాచార, పౌర సంబంధాల శాఖ విశ్లేషించింది. ఈ మేరకు సోమవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా వ్యవస్థ ఊతంగా నిలుస్తుందన్నారు. రూ.97,321 కోట్లతో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థలను పటిష్ట పరిచినట్టు తెలిపారు. 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 2,700 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ లోటు వుండేదన్నారు. 60 ఏండ్ల సమైక్య పాలనలో వివక్షా పూరితంగా మన బొగ్గు, నీటిని అక్రమంగా తరలించి ఇతర ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లు నిర్మించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 7,778 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్ల నిర్మాణం జరిగిందనీ, తలసరి విద్యుత్ వినియోగం 1,196 కిలోవాట్‌లుగా ఉందని వివరించారు. డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ సబ్ స్టేషన్లు, లైన్ల నిర్మాణం చేపట్టలేదనీ, అరకొర కరెంటుతో నిత్యం వ్యవసాయ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవనీ, ఎండిన పంటలతో రైతులు రోడ్డెక్కేవాళ్లని తెలిపారు. విద్యుత్ కోతలతో వ్యవసాయ రంగం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నాయని విశ్లేషించారు. పవర్ హాలిడేస్‌తో పరిశ్రమలు మూతపడ్డాయనీ, మనుగడ కోసం రైతులు, శ్రామికులు వలసబాట పట్టారని తెలిపారు. కానీ స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు దార్శనికత, పాలనా దక్షతతో తొమ్మిదేండ్ల స్వల్పకాలంలో విద్యుత్ రంగం సాధించిన ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థలను విస్తరించి, పటిష్ట పరిచేందుకు రూ.97,321 కోట్లను తొమ్మిదేండ్లలో ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 7,778 మెగావాట్ల నుంచి 18,567 మెగావాట్లకి పెంచినట్టు తెలిపారు.

మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు.. రాజకీయ అవకాశవాదానికి నిదర్శనం

- కమ్యూనిస్టులను విమర్శించడం సిగ్గుచేటు : సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

కమ్యూనిస్టులను నమ్మొద్దని, వారికి కార్యకర్తలే లేరని, అంగన్వాడీ, ఆశాలు.. కమ్యూనిస్టుల ఉచ్చులో పడొద్దని మంత్రి హరీశ్‌రావు ఆదివారం సిద్దిపేటలో చేసిన వ్యాఖ్యలు రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి విమర్శించారు. సిద్దిపేటలో సోమవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. కమ్యూనిస్టులు అవకాశవాదులే అయితే మునుగోడులో కమ్యూనిస్టుల మద్దతు ఎందుకు తీసుకున్నారో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. కమ్యూనిస్టులు లేకుండా మునుగోడులో టీఆర్ఎస్ గెలుపే లేదని గుర్తుంచుకోవాలన్నారు. హరీశ్‌రావు మాటలు చూస్తుంటే ఓడెక్కేదాకా ఓడ మల్లన్న.. ఓడెక్కినాక బోడి మల్లన్న అన్న సామెతలా ఉందని విమర్శించారు. అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, స్కీం వర్కర్ల సంఘాలు.. టీఆర్ఎస్ ఏర్పడక ముందు నుంచే ఉన్నాయని, వాళ్ల హక్కుల కోసం పోరాడుతున్నారని, వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నది కమ్యూనిస్టులు మాత్రమేనని స్పష్టంచేశారు. ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి కార్మికుల ఓట్లు వేసుకొని మోసం చేయడం అధికార పార్టీ నాయకులకు నైజంగా మారిందన్నారు. ఎర్రజెండా అంటేనే కార్మికవర్గమని, వారి హక్కుల కోసం ఎంతకైనా పోరాడుతుందన్నారు. ఇలాంటి మాటలతో కార్మికవర్గ ఐక్యతను దెబ్బతీయలేరని తెలిపారు. కమ్యూనిస్టులపై అక్కసు వెళ్లగక్కడం మానుకొని, దేశంలో, రాష్ట్రంలో మతోన్మాద రాజకీయాలు చేస్తూ, అవినీతి, అక్రమాలు, అరాచకాలకు పాల్పడుతున్న బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. కమ్యూనిస్టులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుంచి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతోందన్నారు. ప్రజల కోసం ఎర్రజెండా నీడన ఎంతో మంది త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఆ త్యాగాల స్ఫూర్తితో మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల్లేకుండానే మునుగోడులో గెలిచారా?

- మంత్రి హరీశ్‌రావుకు కూనంనేని సూటిప్రశ్న



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కమ్యూనిస్టుల్లేకుండానే మునుగోడులో ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గెలిచారా?అని మంత్రి హరీశ్‌రావును సీపీఐ రాష్ట్ర కూనంనేని సాంబశివరావు సూటిగా ప్రశ్నించారు. అంగన్‌వాడీ కార్యకర్తలనుద్దేశించి సిద్దిపేటలో కమ్యూనిస్టుల ఉచ్చులో పడొద్దంటూ హరీశ్‌రావు వ్యాఖ్యానించడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలకు మనుషుల్లేరు, కార్యకర్తల్లేరు అనే వ్యాఖ్యలను మంత్రి గుండె మీద చెయ్యేసుకుని ఆ మాట చెప్పగలుగుతారా?అని ప్రశ్నించారు. కమ్యూనిస్టు పార్టీలకు కార్యకర్తలు, మనుషుల్లేకుంటే మునుగోడులో బీఆర్ఎస్ పార్టీ గెలిచేదా?అని సోమవారం ఒక ప్రకటనలో నిలదీశారు. ఆ ఎన్నికల తర్వాత కమ్యూనిస్టుల మద్దతుతో గెలిచామంటూ బీఆర్ఎస్ అధినాయకులు కృతజ్ఞతలు చెప్పిన విషయం వాస్తవం కాదా? అని పేర్కొన్నారు. నాడు కమ్యూనిస్టుల మద్దతు లేకుంటే ఈనాడు తెలంగాణలో బీజేపీని నిలవరించడం సాధ్యమయ్యేదా?అని ప్రశ్నించారు అంగన్‌వాడీ, ఆశా వర్కర్లే కాదు, రాష్ట్రంలోని, దేశంలోని ప్రతి కార్మికుడుకీ అండాదండా ఎర్రజెండా అని కూనంనేని తెలిపారు. ఇల్లు లేని పేదవాడి దగ్గర నుంచి, భూమి లేని నిరుపేదల వరకు, విద్యార్థులు, యువజనులు, మహిళలు, రైతులు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, పాత్రికేయులు ఇలా దుర్భర జీవితం గడిపే ప్రతి మనిషి వెనుకవుండి వారి కోసం పోరాడేది కమ్యూనిస్టుపార్టీ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ గ్రామం వెళ్లినా, ఏ నియోజకవర్గం వెళ్లినా ఇప్పటికీ కమ్యూనిస్టుల్లేని ప్రాంతం ఒక్కటైనా చూపెడతారా?అని ప్రశ్నించారు. సమస్య ఎక్కడుంటే కమ్యూనిస్టులు అక్కడుంటారనీ, దాని పరిష్కారం కోసం ప్రశ్నిస్తారనీ, పోరాడతారని తెలిపారు.

ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు అన్యాయం : ఎన్‌పీఆర్‌డీ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. రోస్టర్ 10 లోపు తగ్గించేందుకు స్టేట్ సబర్డినేట్ సర్వీస్ రూల్స్ సవరించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు అమలు కోసం అసెంబ్లీలో చట్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం,తదితర డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. పబ్లిక్ సర్వీస్ డిపార్ట్‌మెంట్ ఫర్ చిల్డ్రన్ డిజేబుల్ అండ్ సీనియర్ సిటిజన్ శాఖ జారీ చేసిన జీవో నెంబర్ 10లో రోస్టర్ పాయింట్లు అంధులకు 6, మూగ చెవిటి వారికి 31, శరీరక వికలాంగులకు 56, ఆటిజం, మానసిక వికలాంగులు 82 ప్రకారం ఉద్యోగాలు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తుచేశారు. దీని ప్రకారం శారీరక వికలాంగులకు ఆటిజం, మానసిక వికలాంగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్టేట్ సబర్డినెట్ సర్వీస్ రూల్స్‌కు సవరణ చేసి శారీరక వికలాంగులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరగుజ్జు వికలాంగులకు ఆర్టీసీ రాయితీ బస్సు పాసులు ఇవ్వాలనీ, గతంలో ఆ సంస్థ అధికారులు సర్క్యులర్ విడుదల చేశారనీ, దాన్ని అమలు చేయకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన యూనిక్ డిసెబుల్డ్ గుర్తింపు కార్డును ప్రభుత్వ పథకాలకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. పర్యాటక కేంద్రాల్లో వికలాంగులకు ఉచిత ప్రవేశం సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నడుస్తున్న మెట్రో రైలులో వికలాంగులకు ఉచిత పాసులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్,ఉపాధ్యక్షులు జెర్కోనీ రాజు, టి మధు బాబు, సహాయ కార్యదర్శులు బలిశ్వర్, దశరథ్, ఉపేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు శశికళ, బి స్వామి, భుజంగ రెడ్డి, ప్రకాష్, బాలకృష్ణ, లింగన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విమల రణదీవే పోరాట పటిమ అమోఘం

- ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి : సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ.రమ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కార్మికుల హక్కుల కోసం విమల రణదీవే ప్రదర్శించిన పోరాట పటిమ అమోఘమని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ. రమ కొనియాడారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు అధ్యక్షతన కార్మికోద్యమ నేత విమల రణదీవే 24వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, చుక్క రాములు, ఎస్వీ.రమ, సీనియర్ నాయకులు పి.రాజారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమ మాట్లాడుతూ..పన్నెండేండ్ల వయస్సులో విమల ఉద్యమ ప్రస్థానం మొదలైందని చెప్పారు. 1930లో శాసనోల్లంఘన ఉద్యమంలో, విదేశీ వస్త్ర దుకాణం ముందు పికెటింగ్ చేస్తున్న ఆమె బ్రిటీష్ పోలీసులు అరెస్టు చేశారనీ, ఆమెకు ఆరు నెలల పాటు కఠిన కారాగార శిక్ష విధించిందని వివరించారు. బొంబాయి, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో ట్రేడ్ యూనియన్ విస్తరణ కోసం పనిచేశారన్నారు. 1940లో గిర్ని కమ్‌గర్ యూనియన్‌లో కార్మికుల సాధారణ సమ్మెలో ఆమె క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ఆమె ప్లాంటేషన్ రంగంలో పని చేసి, సీఐటీయూ ప్లాంటేషన్ వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పడినప్పుడు మొదట ప్రధాన కార్యదర్శిగా, తర్వాత అధ్యక్షులుగా పని చేశారని తెలిపారు. ఆమె ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ వర్కింగ్ ఉమెన్ ఆవిర్భావ సభలో కన్వీనర్‌గా, 1989లో అంగన్‌వాడీ వర్కర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షురాలుగా ఎన్నికయ్యారని చెప్పారు. దేశ వ్యాప్తంగా శ్రామిక మహిళల హక్కుల కోసం ఆమె నిరంతరం కృషి చేశారని కొనియాడారు. సీఐటీయూ పత్రిక వాయిస్ ఆఫ్ వర్కింగ్ ఉమెన్, హిందీలో కామ్‌కాజీ మహిళ పత్రికకు కూడా ఎడిటర్‌గా పని చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఎస్.వీరయ్య, జె.వెంకటేష్, భూపాల్, టి.వీరారెడ్డి, బి.మధు, జె.మల్లికార్జున్, జె.చంద్రశేఖర్, బి.మల్లేష్, ఎం.వెంకటేశ్, కె.ఈశ్వరావులతో పాటు వివిధ జిల్లాల నుండి వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేయాలి

- టీఎస్‌పీఎస్సీ చైర్మెన్‌కు పలువురు అభ్యర్థుల వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-2 రాతపరీక్షలను వాయిదా వేయాలని దాదాపు 500 మంది అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)ను శాంతియుతంగా విజ్ఞప్తి చేశారు. ప్లకార్డులను ప్రదర్శించారు. అనంతరం టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ బి జనార్దన్‌రెడ్డిని సోమవారం పలువురు అభ్యర్థులు కలిసి వినతిపత్రం సమర్పించారు. వచ్చేనెల 29,30 తేదీల్లో గ్రూప్-2 రాతపరీక్షలను నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదేనెల ఒకటి నుంచి 23 వరకు గురుకుల బోర్డు పరీక్షలున్నాయని అభ్యర్థులు తెలిపారు. సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ మూడో తేదీ వరకు జేఎల్ పరీక్షలున్నాయని వివరించారు. ఈ రెండు పరీక్షల వల్ల గ్రూప్-2 రాతపరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సమయం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షకు పరీక్షకు మధ్య కాలవ్యవధి ఉండేలా చర్యలు తీసుకుంటామనీ, అభ్యర్థులు అన్ని పరీక్షలకు సన్నద్ధమయ్యేలా వెసులుబాటు కల్పిస్తామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. దాంతోపాటు గ్రూప్-2 సిలబస్ మారిందని వివరించారు. కొత్త సిలబస్‌లో ఎకానమిలో 70 శాతం, పాలిటీ, సోషియాలజీ సబ్జెక్టుల సిలబస్ మారిందని తెలిపారు. వాటికి సంబంధించిన ప్రామాణిక పుస్తకాలు అందుబాటులో లేని కారణంగా సబ్జెక్ట్ నిపుణులకూ కొత్త సిలబస్‌కు అనుగుణంగా పుస్తకాల తయారీకి సమయం పట్టిందని పేర్కొన్నారు. ఇటీవలే ఆ పుస్తకాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా రెండు, మూడు నెలలు మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొని చదవలేకపోయామని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రూప్-2 రాతపరీక్షలకు సంబంధించి నాలుగు పేపర్లకు సిలబస్ అత్యధికంగా ఉన్నందున వాయిదా వేయాలని కోరారు. సన్నద్ధమయ్యేందుకు రెండు, మూడు నెలల సమయం ఇవ్వాలని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ పాలకమండలిలో ఈ అంశాన్ని చర్చిస్తామని జనార్దన్‌రెడ్డి హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఇతర పరీక్షలకు ఇబ్బందుల్లేకుండా అనుకూలంగా ఉంటే వాయిదా వేసే అంశాన్ని పరిశీలిస్తామన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్-2 అభ్యర్థులు క్రాంతి, నాగరాజు, సరిత, ఎంఎస్ స్వామి, మిత్రా, సరితా, వెంకట్, భాస్కర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కులవృత్తుల ఆర్థిక పథకంలో ప్రజాప్రతినిధుల జోక్యం తగదు

- జిల్లా కలెక్టర్లకు టీఆర్‌వీఎస్ వినతిపత్రాలు అందజేత



నవతెలంగాణ- విలేకరులు

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం (టీఆర్‌వీఎస్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పలు సమస్యలపై సోమవారం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేశారు. జీవో నెంబర్ 5 ప్రకారం కులవృత్తుల ఆర్థిక పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు రూ. లక్ష ఆర్థిక సహకారం వెంటనే ఇవ్వాలని, ప్రజా ప్రతినిధుల రాజకీయ జోక్యం ఆపాలని, అర్హత కలిగిన వృత్తిదారులందరికీ పారదర్శకంగా ఆర్థిక సహకారం అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. హనుమకొండ, ఖమ్మం, నాగర్ కర్నూల్, హైదరాబాద్, జనగామ, రంగారెడ్డి, మేడ్చల్- మల్కాజిగిరి, మంచిర్యాల, నల్లగొండ, మహబూబాబాద్, జోగులాంబ గద్వాల, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు అందించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జీవో నెంబర్ 5 ప్రకారం 1,10000లక్షల మంది రజక వృత్తిదారులు ఆర్థిక పథకం సహకారం కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేశారని, కొన్నిచోట్ల వెరిఫికేషన్ పూర్తయినా లబ్ధిదారులకు చెక్కులు అందలేన్నారు. మరికొన్నిచోట్ల అధికార పార్టీ కార్యకర్తలకే చెక్కులు. అందిస్తున్నారని ఆశయ్య ఆరోపించారు. అర్హత కలిగిన వృత్తిదారులకు, ఇవ్వకుండా అనర్హులను,ఎంపిక చేసే విధానం మానుకోవాలని, దరఖాస్తు చేసిన లబ్ధిదారులందరికీ వెంటనే చెక్కులు మంజూరు చేయాలని, వీటి కావాల్సిన నిధులు కూడా వెంటనే,ఆయా జిల్లాలకు విడుదల చేయాలని కోరినట్టు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్, నాగర్ కర్నూల్‌లో కోట్ర నవీన్ కుమార్, రంగారెడ్డిలోసి మల్లేష్, హనుమకొండలో కంచర్ల కుమారస్వామి, జనగామలో ఎదునూరి మదర్, భద్రాద్రి కొత్తగూడెంలో సిహెచ్ ముసలయ్య, మేడ్చల్-మల్కజ్గిరిలో జ్యోతి ఉపేందర్, మహబూబాద్‌లో పున్నం సారయ్య , నల్లగొండలో రుద్రారం పెద్దులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజీ డైరెక్టర్‌ను అరెస్టు చేయాలి - ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంఎస్ఆర్ మెడికల్ కాలేజీ అసోసియేట్ డైరెక్టర్ నారాయణ రాజును అరెస్ట్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో మహిళా మెడికోలను వేధింపులకు గురిచేసినందుకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆయన సస్పెండ్ అయ్యారని తెలిపారు. మళ్లీ పలుకుబడి ఉపయోగించుకుని ఉద్యోగంలోకి వచ్చారని పేర్కొన్నారు. ఆ తర్వాత ఫిర్యాదు చేసిన రష్మిత అనే మెడికోపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఆమెను పరీక్షల్లో ఫెయిల్ చేసి మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఫిర్యాదు వెనక్కి తీసుకోవాలంటూ ఒత్తిడి తీసుకొచ్చారని తెలిపారు. అయినా వెనక్కి తీసుకోకపోవడంతో ఈ చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. నారాయణరాజును సస్పెండ్ చేసి తక్షణమే అరెస్ట్ చేయాలనీ, రష్మితకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పోలవరం బ్యాక్‌వాటర్స్ ప్రభావంపైన అధ్యయనం చేయాలి

- పీపీఏకు ఈఎన్సీ లేఖ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పోలవరంపై బ్యాక్‌వాటర్స్ ప్రభావంపై అధ్యయనం చేయాలని రాష్ట్ర సాగునీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ సి.మురళీధర్ పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ)కు ప్రత్యేకంగా లేఖ రాశారు. సర్వే చేయడానికి గతంలో ఒప్పుకున్న ఏపీ సర్కారు, ఇప్పుడు జాప్యం చేయడం సరికాదన్నారు.2016 నుంచి లేఖలు రాస్తున్నా పట్టించుకోకపోవడం అన్యాయమని అభిప్రాయపడ్డారు. అధ్యయనం చేయడంలో ఆలస్యం మూలంగా నష్టం జరుగుతుందని గుర్తుచేశారు. బ్యాక్‌వాటర్స్ మూలంగా ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. గత ఏడాది కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాలు ఇచ్చినా దృష్టిపెట్టడం లేదని గుర్తు చేశారు. గతంలో రాష్ట్రంలోపాటు ఒడిషా, ఛత్తీస్‌గఢ్ సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాయయని చెప్పారు. ఆమేరకే కేంద్రం ఆదేశాలిచ్చిందన్నారు. సారపాక ఐటీసీ, మణుగూరు హెచ్‌డబ్ల్యూపీ, భద్రాచలం పట్టణానికి ముప్పు ఉందన్నారు. 28 వేల ఎకరాలు మునిగిపోయే ప్రమాదముందని ఎప్పటికప్పుడు చెబుతున్నామని వివరించారు. ప్రస్తుత భారీ వర్షాల నేపథ్యంలో సమస్యలు తలెత్తె అవకాశం ఉందనీ, అలాగే గోదావరిలో వరద బాగా వస్తున్నదని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి అధ్యయనం చేయాలని కోరారు. గతంలో సంయుక్త సర్వే చేయాలని కోరినట్టు లేఖలో పేర్కొన్నారు. ఇకపోతే సమాచారం అడిగినా ఇవ్వడం లేదని సీడబ్ల్యూసీకి గతంలో లేఖ రాసిన సంగతి తెలిసిందే.ముందుగా చెప్పినా సంయుక్త సర్వే చేయలేదనీ,వర్షాకాలం ప్రారంభమైతే సర్వే చేయడానికి అనేక ఆటంకాలు ఎదురవుతాయని ముందే చెప్పామని అన్నారు. ఈ మేరకు రెండు పేజీల లేఖను ఈఎన్సీ సి.మురళీధర్ సోమవారం పీపీఏకు రాశారు.

సంపాదకీయం

బియ్యమో... రామచంద్రా!

ముందుచూపు లేకుండా అకస్మాత్తుగా బియ్యం ఎగుమతులపై నిషేధం విధించిన మోడీ సర్కారు తీరుతో ఇప్పుడు ప్రపంచమంతా బియ్యమో... రామచంద్రా అంటోంది. స్వదేశంలో సైతం ప్రజల అవసరాలకు ఆహార ధాన్యాలు ఎంత అవసరమో తెలుసుకోలేంత గుడ్డితనంలో పాలకులుండటమే ఇందుకు కారణం. గోదాముల్లో నాలుగేండ్లకు సరిపడా

> ప్రభుత్వ తత్తరపాటు నిర్ణయాలు దేశ ప్రజలనే కాకుండా విదేశాల్లో ఉంటున్న భారత పౌరులను కూడా తీవ్ర అవస్థలకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగాయి. అత్యధిక బియ్యం ఉత్పత్తిదారు అయిన చైనాలో కూడా వాతావరణం అనుకూలించక దిగుబడి తీవ్రంగా పడిపోయింది. బియ్యం ఎగుమతులపై మోడీ సర్కారు ఉన్నట్టుండి నిషేధం విధించటంతో అమెరికాలోని భారతీయులు ముఖ్యంగా బియ్యం అధికంగా తినే తెలుగువారు హాహాకారాలు చేస్తున్నారు.

బియ్యం నిల్వలున్నాయని సర్కారు ఢాంబికాలు పలికి ఏడాదిన్నర తిరగకముందే దేశంలో పరిస్థితులన్నీ తిరగబడ్డాయి. మా వద్ద మస్తు నిల్వలున్నాయన్న నోటితోనే కొరత ఉన్నదని గగ్గోలు పెడుతున్నది. ధాన్యం ఉత్పత్తి పెంచి కొరత తీర్చడం చేతగాక... బియ్యం ఎగుమతులపై నిషేధం విధించింది. ఈ ఉత్తర్వులు క్షణాల్లో పాశ్చాత్య దేశాలకు పాకిపోయాయి. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో బియ్యం ధరలు శనివారం నుంచే కుతకు తలాడుతున్నాయి. ప్రజల్లో రేగిన ఆందోళన సెగలు మాల్స్‌ను తాకాయి. ఎగుమతులు ఆగిపోతే మార్కెట్లలో కొరత ఏర్పడి ధరలు మరింత పెరిగిపోతాయన్న ఆందోళన వినియోగదారులను మాల్స్‌లో ఎగబడేలా చేస్తోంది. జనం నుంచి వస్తున్న డిమాండ్లను చూసి సందట్లో సడేమియా అన్నట్టు ధరలు అమాంతం పెంచి మన కరెన్సీలో రూ.160నుంచి రూ.200కు కిలో బియ్యాన్ని అమ్ముతున్నారు. మరికొన్ని చోట్ల నో స్టాక్ బోర్డులు వేళాడేశారు. మాల్స్ ముందు బియ్యం కొనేందుకు ప్రజలు కిలోమీటర్ల దూరం క్యూ లైన్లలో నిలబడ్డారంటే అదంతా కేంద్ర సర్కారు పుణ్యమే.



ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వ విధానాలు బియ్యం ఉత్పత్తి చేస్తున్న రైతుల పాలిట శాపంగా మారాయి. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంపై రైతులు, రైతు సంఘాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. వ్యవసాయ యాంత్రీకరణకు ఉపయోగించే డీజిల్ ధరలపై రాయితీలు ఎత్తివేసి, జీఎస్‌టీని ముక్కుపిండి వసూలు చేస్తున్న కేంద్రం... వ్యవసాయరంగంలో విత్తనాలతో పాటు, పురుగు మందులు, రసాయనిక ఎరువులు అన్నింటి ధరలు ఆకాశానికి చేర్చింది. దీంతో రైతులకు వ్యవసాయం ఎంతమాత్రం గిట్టుబాటు కావడం లేదు. ధాన్యం ఉత్పత్తి తగ్గిపోయి ఆహార ధాన్యాల కొరతతో ధరలు పెరిగితే వినియోగదారులకు భారం కాకుండా రాయితీలు కల్పించి ఆహారధాన్యాలను అందుబాటులో ఉంచాల్సిన కేంద్ర ప్రభుత్వం ఏకంగా ధాన్యం పండించే రైతుల పీక నొక్కేలా బియ్యం ఎగుమతులపై నిషేధం విధించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. గత ఫిబ్రవరి, మార్చి నెలల్లో కురిసిన అకాల వర్షాల వల్ల దిగుబడులు తగ్గాయనీ, పంట నష్టం జరిగిందని ప్రభుత్వం కారణంగా చెబుతోంది. ఇది నమ్మశక్యం కాని విషయం. ఈ ఏడాది అకాల వర్షాలు పడిన మాట నిజమే. అధిక వర్షాల సమస్య వచ్చి కొద్ది రోజులే అయింది. అంతవరకూ పండిన పంట ఏమైంది? రైతుల వద్ద చౌకధరకు ధాన్యాన్ని సేకరిస్తున్న మిల్లర్లు, వ్యాపారులు సిండికేట్లుగా ఏర్పడి బియ్యం ధరను పెంచేస్తున్నారంటూ వామపక్షాలు చేసిన విమర్శలను పాలక పార్టీలు కొట్టేయవచ్చు. కానీ, అవి వాస్తవాలన్న సంగతి ఇప్పుడు అవగతం అవుతోంది.


దేశ ధాన్యాగారంగా పేరుపొందిన తెలంగాణ వరి రైతులను దెబ్బతీసేందుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును రాష్ట్ర ప్రజలింకా మర్చిపోలేదు. గతేడాది బాయిల్డ్ రైస్ కొనుగోలుకు ఎఫ్‌సిఐ నిరాకరించింది. ఇప్పటికే బియ్యం నిల్వలు కేంద్ర గోదాముల్లో మూడేండ్లకు సరిపడా మూలుగుతున్నాయని పార్లమెంట్ సాక్షిగా కేంద్రం ప్రకటించింది. బియ్యం కొనుగోలుకు తెలంగాణ ప్రభుత్వం ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికీ రాష్ట్రం నుంచి అదనంగా ఒక్క గింజ కూడా కొనుగోలు చేసేది లేదని భీష్మించింది. నూకల బియ్యం తినమని ఉచిత సలహా ఇచ్చింది. తీరా ఇప్పుడు వర్షాలు లేక, వరిసాగు విస్తీర్ణం తగ్గటంతో మోడీ ప్రభుత్వానికి దేశ ప్రజల ఆహార భద్రత గుర్తుకు వచ్చింది. తాజాగా కేంద్రం అమలులోకి తెచ్చిన బియ్యం ఎగుమతుల నిషేధంతో మన రాష్టంలోనూ రైతులపై తీవ్ర ప్రభావం పడనుంది.

ప్రభుత్వ తత్తరపాటు నిర్ణయాలు దేశ ప్రజలనే కాకుండా విదేశాల్లో ఉంటున్న భారత పౌరులను కూడా తీవ్ర అవస్థలకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే ఉక్రెయిన్-రష్యా యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగాయి. అత్యధిక బియ్యం ఉత్పత్తిదారు అయిన చైనాలో కూడా వాతావరణం అనుకూలించక దిగుబడి తీవ్రంగా పడిపోయింది. బియ్యం ఎగుమతులపై మోడీ సర్కారు ఉన్నట్టుండి నిషేధం విధించటంతో అమెరికాలోని భారతీయులు ముఖ్యంగా బియ్యం అధికంగా తినే తెలుగువారు హాహాకారాలు చేస్తున్నారు.

కేంద్రం వరి సాగు వద్దనడంతో చాలా రాష్ట్రాలు సాగు తగ్గించాయి. దీంతో దేశ వ్యాప్తంగా సాగు 50శాతానికి పడిపోయింది. ధాన్యం ఉత్పత్తి తగ్గిపోయిన ఫలితంగా నేడు బియ్యం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ధాన్యం ఉత్పత్తి పెంచి కొరత తగ్గించడంపై దృష్టి పెట్టకుండా... బియ్యం ఎగుమతులపై నిషేధం విధించడం సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

లాభాల రేటు ఎప్పుడు పడిపోతుంది?

పెట్టుబడిదారీ వ్యవస్థలో లాభాల రేటుకు పడిపోయే స్వభావం ఉందంటూ జోస్యం చెప్పే సిద్ధాంతాలను ముందుకు తెచ్చిన పెద్దపెద్ద ఆర్థికవేత్తలు చాలామంది ఉన్నారు. ఈ విధమైన సిద్ధాంతాలను ప్రతిపాదించిన ఆర్థికవేత్తలకు పెట్టుబడిదారీ విధానం ఎల్లకాలమూ కొనసాగే విధానం కాదన్న వాస్తవం తెలుసు అని మార్క్స్ అన్నాడు. ఈ సిద్ధాంతాలలో కొన్ని తర్కానికి నిలబడతాయి. మరికొన్ని నిలబడవు. ఆ విధంగా నిలబడని సిద్ధాంతాలలో ఆడమ్ స్మిత్ సిద్ధాంతం కూడా ఉంది.


ప్రభాత్ పట్నాయక్

పెట్టుబడి "అతిగా" పోగుబడితే అది లాభాల రేటు పడిపోడానికి దారి తీస్తుందని ఆడమ్ స్మిత్ భావించాడు. అతని వాదన ఈ విధంగా ఉంది... ఏదైనా ఒకానొక పరిశ్రమలో అంతకంతకూ ఎక్కువ పెట్టుబడి పోగుబడి, అంతకంతకే ఎక్కువ సరుకులు ఉత్పత్తి అయితే, అప్పుడు ఉత్పత్తికయ్యే ఖర్చుతో పోల్చి చూసుకున్నప్పుడు ఆ సరుకు ధర పడిపోతుంది. దాంతో ఒక్కో సరుకు మీదా వచ్చే లాభం పడిపోతుంది. ఆ విధంగా ఒక్కో సరుకు మీదా వచ్చే లాభం పడిపోయినప్పుడు మొత్తం పెట్టిన పెట్టుబడి మీద వచ్చే లాభం కూడా పడిపోతుంది. ఇదే వాదన మొత్తం ఆర్థిక వ్యవస్థకు కూడా వర్తిస్తుంది. ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడి అంతకంతకూ ఎక్కువ పోగుబడినప్పుడు లాభాల రేటు పడిపోతుంది.

అయితే ఈ వాదన తప్పు. ఒకానొక పరిశ్రమకో,

> లాభాల రేటు పడిపోయే ధోరణి అంటే అది ధోరణి మాత్రమే. వాస్తవంగా లాభాలరేటు పడిపోయేదాకా పెట్టుబడిదారుడు ఆగడు. ఈ లోపే దానిని అరికట్టే చర్యలు తీసుకుంటాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ లాభాల రేటు పడిపోకుండా ఉండే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుంది. కాబట్టి లాభాల రేటు పడిపోవడం మీద చర్చ అంటే జోస్యం చెప్పడం కాదు. పెట్టుబడిదారీ వ్యవస్థ తన లాభాల రేటును నిలబెట్టుకోడం కోసం ఏ విధంగా వ్యవహరిస్తుందో విశ్లేషించడానికి తోడ్పడే సాధనం అని గ్రహించాలి.

రంగానికో వర్తించేది యావత్తు ఆర్థిక వ్యవస్థకు వర్తించదు. ఒకానొక పరిశ్రమలోనో, రంగంలోనో పెట్టుబడి ఎక్కువగా పోగుబడి, మరింత ఎక్కువ మంది కార్మికులను నియమించుకుని దాని ద్వారా అదనపు ఉత్పత్తిని చేశారనుకుందాం. ఆ అదనపు ఉత్పత్తిని వినియోగించేందుకు కావలసిన అదనపు డిమాండ్ కేవలం ఆ రంగం నుండే ఉత్పన్నం కాదు. ఇతర రంగాల నుండి కూడా తోడవ్వాలి. కాని తక్కిన రంగాల్లో ఉత్పత్తి గాని, అదనపు డిమాండ్ కాని ఏమీ మారకుండా అదే రీతిగా కొనసాగుతాయన్న ప్రాతిపదికన ఆడమ్ స్మిత్ సిద్ధాంతం నిర్ధారించింది. కేవలం ఆ రంగంలోనే అదనపు డిమాండ్ వచ్చేటట్లయితే ఆ రంగంలో చేసిన అదనపు ఉత్పత్తి విలువ కన్నా ఆ రంగంలో కలిగే అదనపు డిమాండ్ అనివార్యంగా తక్కువగానే ఉంటుంది. అప్పుడు ఆ సరుకు ధరను తగ్గించడం మినహా వేరే మార్గం ఉండదు. అలా తగ్గించినందు వలన లాభం రేటు తగ్గుతుంది. ఇదే ఆడమ్ స్మిత్ చెప్పినది.

కానీ, మనం ఒక దేశ ఆర్థిక వ్యవస్థను మొత్తంగా చూస్తే ఈ వాదన నిలబడదు. అయితే ఇప్పుడిప్పుడు కొందరు అమెరికన్ వామపక్ష ఆర్థికవేత్తలు ఆడమ్ స్మిత్ వాదననే మళ్ళీ ముందుకు తెస్తున్నారు. ఇందులో వాళ్ళు అదనంగా చెపుతున్నది ఇలా ఉంది: పెట్టుబడి పోగుబడిన తర్వాత పెట్టుబడిదారుల నడుమ పోటీ పెరుగుతుంది. దాని ఫలితంగా జరిగే సాంకేతిక పురోగతి వలన శ్రామిక ఉత్పాదకత కూడా పెరుగుతుంది. దానివలన అదనంగా జరిగే ఉత్పత్తి చెల్లుబాటు కావాలంటే ఆ సరుకు ధరను తగ్గించక తప్పదు. అప్పుడు లాభాల రేటు తగ్గుతుంది.

సాంకేతిక పరిజ్ఞానం ఫలితంగా కార్మికుల సంఖ్య తగ్గుతుంది. దానివలన కార్మికులకు చెల్లించే జీతాల వాటా తగ్గుతుంది. కార్మికులకు చెల్లించే వాటాలో తగ్గుదల కన్నా ఆ సరుకు ధర ఎక్కువగా తగ్గినప్పుడే పై వాదన చెల్లుబాటు అవుతుంది. కాని సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పుడు కార్మికుల జీతాల వాటా తగ్గిన దాని కన్నా సరుకు ధర ఎక్కువ మోతాదులో తగ్గడం అనేది జరగదు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగితే దాని ఫలితంగా కార్మికుల సంఖ్య బాగా తగ్గుతుంది. దాని ఫలితంగా వారికిచ్చే వేతనాల వాటా బాగా పడిపోతుంది. దానితో పోలిస్తే సరుకు ధర తగ్గుదల కారణంగా పెట్టుబడిదారుడి లాభం తగ్గేది ఏమీ ఉండదు.

అందుచేత ఆడమ్ స్మిత్ వాదనను, దాని ప్రాతిపదికన అమెరికన్ వామపక్ష ఆర్థికవేత్తలు చేసే వాదనలను పక్కన పెడదాం. తక్కిన వారిలో రికార్డో చేసిన వాదనను చూద్దాం... అతడు మొక్కజొన్నను ఒక సరుకుగా తీసుకుని తన వాదనను చేశాడు. మొక్కజొన్నను ముడిసరుకుగా ఉపయోగించే ఉత్పత్తిదారులకు లాభాలు పెరిగిన కొద్దీ ఆ పంటను మరింత ఎక్కువగా పండించాల్సిన అవసరం ఏర్పడుతుంది. అదనంగా మొక్కజొన్న పండించాలంటే అందుకు అదనంగా భూమి అవసరం అవుతుంది. కాని మొక్కజొన్న పంటకు అనువుగా ఉండే భూమి పరిమితంగానే ఉంటుంది. అప్పుడు తక్కువ దిగుబడినిచ్చే భూముల్లో సైతం మొక్కజొన్న పంట సాగు చేయడం ప్రారంభిస్తారు. ఆ భూముల్లో మొక్కజొన్న దిగుబడి తక్కువగా ఉంటుంది. దాని ఫలితంగా పెట్టుబడిదారులకు వచ్చే లాభం రేటు కూడా తగ్గుతుంది. ఈ వాదనలో ఒక తర్కం ఉంది.

ఇక ఆ తర్వాత మార్క్స్ చెప్పినది చూద్దాం. పెట్టుబడి పోగుబడుతున్నకొద్దీ స్థిర పెట్టుబడికి, అస్థిర పెట్టుబడికి మధ్య నిష్పత్తి మారిపోతూ ఉంటుంది. స్థిర పెట్టుబడి శాతం పెరుగుతూ పోతుంది. మరోవైపు సాంకేతిక పరిజ్ఞానం కూడా మెరుగుపడుతూ ఉంటే అప్పుడు శ్రామిక ఉత్పాదకత పెరుగుతుంది. ఆ పరిస్థితుల్లో నికరంగా జరిగే ఉత్పత్తిని అమ్మినప్పుడు వచ్చే రాబడిలో వేతనాలకు, లాభానికి మధ్య నిష్పత్తి గనుక స్థిరంగా ఉంటే అప్పుడు లాభాల రేటు పడిపోతుంది (ఉదా: ఒకానొక సరుకు విలువ రూ.10 అనుకుందాం. అందులో పెట్టుబడి రూ.5 అనుకుందాం. తక్కిన రూ.5లో వేతనాలకి రూ.1, పెట్టుబడిదారుడి లాభంగా రూ.4 ఉంటే వేతనాలకు, లాభానికి మధ్య నిష్పత్తి 1:4 అవుతుంది. ఈ నిష్పత్తి స్థిరంగా కొనసాగడం అంటే పెట్టుబడిదారుడి లాభం పెరిగితే అప్పుడు కార్మికుల వేతనాలు కూడా అదే మోతాదులో పెరగడం అన్నమాట -అను).

అదే పెట్టుబడిదారుడి లాభం పెరిగినా కార్మికుల వేతనాలు పెరగకుండా పాత స్థాయిలోనే కొనసాగితే అప్పుడు లాభాల రేటు పడిపోకుండా పెరుగుతూనే ఉంటుంది. అయితే దీనికీ ఒక పరిమితి ఉంటుంది. స్థిర పెట్టుబడి పెరుగుదల అలాగే కొనసాగుతూ పోతే అప్పుడు కార్మికుల వేతనాలను ఉన్నస్థాయిలో కొనసాగించడం కుదరదు (కొనసాగిస్తే లాభాల రేటు పడిపోతుంది గనుక) వాటిని కుదించక తప్పదు, కాని కార్మికుల వేతనాలను ఒక స్థాయికన్నా తక్కువకు కుదించడం సాధ్యం కాదు. అటువంటప్పుడు లాభాల రేటు పడిపోవడం మొదలవుతుంది.

అయితే ఉత్పత్తిలో రెండు భాగాలు ఉంటాయి. ఒకటి వినిమయ సరుకులు. రెండవది ఉత్పత్తిలో ఉపయోగించే ముడి పదార్థాలు, యంత్రాలు. ఈ ముడి పదార్థాల, యంత్రాల ఉత్పత్తిలో కన్నా వినిమయ సరుకుల ఉత్పత్తిలో సాంకేతిక పరిజ్ఞానం, శ్రామిక ఉత్పాదకత ఎక్కువగా



పెరిగినప్పుడే స్థిర పెట్టుబడి నిష్పత్తి పెరుగుతుంది. ఇలా కొన్ని సందర్భాలలో జరగవచ్చు. అయితే వాస్తవ ఆచరణలో ఇలాగే అనివార్యంగా జరిగితీరాలని లేదు. మార్క్స్ చెప్పినది తార్కికంగా సరైనది. ఆడమ్ స్మిత్ చెప్పిన మాదిరిగా కాదు.

తార్కికంగా సరైన మూడో వాదనను పరిశీలిద్దాం... ఒకానొక దేశంలో స్థూల డిమాండ్ పెరుగుదల లేకుండా నిలిచిపోయిందనుకుందాం. అప్పుడు ఉత్పత్తి అయిన సరుకులు అమ్ముడు పోకుండా కొంత నిలవ ఉండిపోతాయి. అప్పుడు పూర్తి స్థాపక సామర్థ్యం మేరకు ఉత్పత్తి చేయకుండా కొంత ఆపుతారు. దాని ఫలితంగా లాభాల రేటు పడిపోతుంది. లాభాల రేటును పడిపోకుండా కొనసాగించాలంటే అప్పుడు కార్మికుల వేతనాల వాటాను తగ్గించాలి. దాని వలన స్థూల డిమాండ్ మరింత పడిపోతుంది. అంటే లాభాల రేటు పడిపోకుండా నిలబెట్టడం కోసం తీసుకున్న చర్య (కార్మికుల వేతనాల వాటాను తగ్గించడం) ఆ లాభాల రేటును నిలబెట్టకపోగా పడిపోయే

> ఉత్పత్తిలో రెండు భాగాలు ఉంటాయి. ఒకటి వినిమయ సరుకులు. రెండవది ఉత్పత్తిలో ఉపయోగించే ముడి పదార్థాలు, యంత్రాలు. ఈ ముడి పదార్థాల, యంత్రాల ఉత్పత్తిలో కన్నా వినిమయ సరుకుల ఉత్పత్తిలో సాంకేతిక పరిజ్ఞానం, శ్రామిక ఉత్పాదకత ఎక్కువగా పెరిగినప్పుడే స్థిర పెట్టుబడి నిష్పత్తి పెరుగుతుంది. ఇలా కొన్ని సందర్భాలలో జరగవచ్చు. అయితే వాస్తవ ఆచరణలో ఇలాగే అనివార్యంగా జరిగితీరాలని లేదు. మార్క్స్ చెప్పినది తార్కికంగా సరైనది. ఆడమ్ స్మిత్ చెప్పిన మాదిరిగా కాదు.

ప్రక్రియను మరింత వేగవంతం చేస్తుంది.

లాభాల రేటు పడిపోయే ధోరణి అంటే అది ధోరణి మాత్రమే. వాస్తవంగా లాభాలరేటు పడిపోయేదాకా పెట్టుబడిదారుడు ఆగడు. ఈ లోపే దానిని అరికట్టే చర్యలు తీసుకుంటాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ లాభాల రేటు పడిపోకుండా ఉండే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుంది. కాబట్టి లాభాల రేటు పడిపోవడం మీద చర్చ అంటే జోస్యం చెప్పడం కాదు. పెట్టుబడిదారీ వ్యవస్థ తన లాభాల రేటును నిలబెట్టుకోడం కోసం ఏ విధంగా వ్యవహరిస్తుందో విశ్లేషించడానికి తోడ్పడే సాధనం అని గ్రహించాలి.

నిజానికి లాభాల రేటు పడిపోకుండా నిలబెట్టుకునే క్రమంలోనుంచే సామ్రాజ్యవాదం ముందుకొచ్చింది. స్థిర పెట్టుబడి నిష్పత్తి పెరిగిపోతూ ఉంటే అది లాభాల రేటు పడిపోడానికి దారి తీస్తుంది. కనుక ఆ నిష్పత్తి పెరిగిపోకుండా ఉండేందుకు చేసే ప్రయత్నం వలస దేశాల నుండి ముడి సరుకులను కారు చౌకగా గాని, ఉత్తి పుణ్యానికి గాని కొల్లగొట్టేందుకు సామ్రాజ్యవాద దేశాలను పురికొల్పింది. అదే మాదిరిగా ఉత్పత్తి దేశీయ మార్కెట్ లోని డిమాండ్‌ను మించిపోయి జరిగితే, ఆ అదనపు ఉత్పత్తిని అమ్ముకోడానికి వలస దేశాల మార్కెట్లను వాడుకున్నారు. ఇక్కడ రికార్డో ఉదహరించిన మొక్కజొన్న ఉదంతం గుర్తు చేసుకుందాం. నిజంగానే మొక్కజొన్న పండించే భూభాగం పరిమితంగా ఉంటే అప్పుడు తమ లాభాల రేటు పడిపోకుండా ఉండటానికి సామ్రాజ్యవాదులు వలస దేశాల్లో ఆ మొక్కజొన్న వినియోగాన్ని ఏదో విధంగా తగ్గించి తమ దేశాల వైపు మళ్ళించుకుంటారే తప్ప లాభాల రేటును తగ్గనివ్వరు.

వలస విధానం ఇప్పుడు లేదు. కాని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పెత్తనం ఉంది. దాని వలన సామ్రాజ్యవాదం మూడవ ప్రపంచ దేశాల మీద నయా ఉదారవాద విధానాలను రుద్దగలుగుతోంది. అంతకు మునుపు వలస పాలనలో ఏ విధంగా కొల్లగొట్టగలిగారో, ఇప్పుడు ఈ నయా ఉదారవాద విధానాల ద్వారా కూడా అదే మాదిరిగా సామ్రాజ్యవాదులు మూడవ ప్రపంచ దేశాలను కొల్లగొట్టగలుగుతున్నారు.

- స్వేచ్ఛానుసరణ

మెయిల్ @ నవతెలంగాణ

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ!

రెండున్నరేండ్లుగా మణిపూర్ సమస్యను పరిష్కరించటంలో, కనీసం శాంతి భద్రతల పరిరక్షణలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ పూర్తిగా విఫలమైంది. దేశ ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారానికి, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ తదితర దేశాల్లో పర్యటించే సమయం ఉంటుంది గానీ, గిరిజన బాధితులను పరామర్శించే సమయం లేకపోవడం విచారకరం. ఈ సమస్యపై ఆయన మౌనం, ప్రవర్తన ఉద్దేశపూర్వకమైనది. ఈ సమస్యను పరిష్కరించకపోవడంలో మణిపూర్ ముఖ్యమంత్రి వందశాతం తన అసమర్థతను రుజువు చేసుకున్నాడు. కేంద్ర హోంమంత్రి పర్యటన తర్వాత రాష్ట్రంలో పరిస్థితులు చక్కబడటానికి బదులు మరింత హీనంగా దిగజారాయి. గృహ దహనాలు, హత్యలు, మహిళలపై లైంగికదాడులు మొత్తం పోలీసుల సమక్షంలోనే జరుగుతున్నాయి. ఈ పరిస్థితులపై చర్చించటానికి, అధికార పక్షం, ప్రతిపక్షం విడివిడిగానూ, కలిసి కూడా మూడుసార్లు ప్రయత్నం చేసినా వివిధ కారణాలు చెప్పి వారికి కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదు మోడీ. కేంద్ర ప్రభుత్వం మైనార్టీలపై కక్షపూరిత, వివక్షతా పూర్వక దృక్పథమే ఈ దుశ్చర్యలకు కారణం. పోలీసు, ఇంటెలిజెన్స్ వ్యవస్థ, పారా మిలటరీ దళాలు ఈ బీభత్సాన్ని చేష్టలుడిగి కండ్లప్పగించి చోద్యం చూస్తున్నాయి. అందుకే బాధితులు పోలీసులకు ఫిర్యాదు ఇవ్వటానికి కూడా ఇష్టపడటం లేదు. మీడియాను అనుమతించకుండా, ఇంటర్‌నెట్ బంద్ చేసి ఈ అల్లరి మూకలు చేసే నేరాలకు స్వయంగా అక్కడ రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తోంది. ఈ సంఘటనలపై జుడీషియల్ ఎంక్వైరీ జరిపిస్తే అన్ని నిజాలు బయటకొస్తాయి. మన మీడియాలో చాలా సంస్థలు తమ వ్యాపార ప్రయోజనాల కోసం బీజేపీ ప్రభుత్వ సమర్థకుల (కార్పొరేట్ శక్తులకు) అమ్ముడు పోయాయి. మరికొన్ని నిర్బంధాలకు, వేధింపులు, బెదిరింపులకు లొంగిపోయాయి. మన దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. మన మీడియా కండ్లు మూసుకున్నా విదేశీ మీడియా "గోద్రా అల్లర్లను, మానవ, మారణహోమాన్ని" బీబీసీ వెలుగులోకి తెచ్చినట్లు ఎవరో ఒకరు మోడీ పాలన తర్వాత నిజాలు వెలుగులోకి తీసుకురాకుండా ఉండదు. మణిపూర్ దురాగతాలపై భవిష్యత్తులో ఎన్ని సినిమాలు రానున్నాయో ఇప్పుడే చెప్పలేం. ఇప్పటికే చరిత్ర పుస్తకాల్లో సిలబస్ మార్చారు. కానీ భారత ప్రజల గుండెల్లో అయిన గాయాలను, చేదు జ్ఞాపకాలను మార్చలేరు.

- డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్, 9849328496

పెండింగ్ బిల్లులకు మోక్షమెప్పుడో?

రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు తప్ప మరే బిల్లులకు మోక్షం లభించడం లేదు. సప్లిమెంటరీ బిల్లులు, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, సరెండర్ లీవ్, మెడికల్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లోనే ఉంటున్నాయి. ఉపాధ్యాయులు, ఉద్యోగులు వైద్య అవసరాలు, గృహ నిర్మాణం, పిల్లల చదువులకు, వివాహాలకు, ఇతరత్రా అవసరాలకు పొదుపు చేసుకునే జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ నుండి లోన్లు, తీసుకోవాలనుకున్నా నెలల తరబడి జాప్యం జరిగి సరైన సమయంలో సొమ్మందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్ కార్డులు సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు. ఉద్యోగులు తమ చేతి నుండి లక్షల రూపాయలు నేరుగా చెల్లించి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. వారి మెడికల్ బిల్లు కూడా సంవత్సరకాలంగా చెల్లించకపోవడం పట్ల ఆందోళన చెందుతున్నారు. ప్రతి నెలా జీతాలు ఆలస్యం కావడం వల్ల ఇంటి రుణాలు, విద్యా రుణాల ఈఎంఐలు కూడా కట్టడం ఆలస్యం కావడం వల్ల పెనాల్టీలు పడుతూ ఉన్నాయి. కొన్ని ఆసుపత్రులు నగదు రహిత వైద్యం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులకు వివిధ వ్యాధులకు శస్త్ర చికిత్సలు చేయాల్సి ఉన్నప్పటికీ వారు నిరాకరిస్తున్నారు. వైద్య అనారోగ్య కారణాల చేత సెలవులో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన బిల్లులు కూడా మంజూరు కావడంలేదు. జీతాలు కూడా రోజుకు రెండు, మూడు జిల్లాల చొప్పున నెలలో పదిహేను రోజుల పాటు చెల్లిస్తున్నారు. సక్రమంగా అందక సప్లిమెంటరీ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటం మూలాన ఆర్థిక సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులు వెంటనే చెల్లించాల్సిన అవసరం ఉన్నది.

- తంగళ్ళపల్లి కుమారస్వామి, 8106133144.


రేషన్‌కార్డులెప్పుడిస్తరు?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకానికైనా అర్హత ఉండాలంటే రేషన్ కార్డు తప్పనిసరి. అలాంటి రేషన్‌కార్డు కోసం పేదలు ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఇప్పుడిస్తాం... అప్పుడిస్తాం అంటూ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం మూలానా ప్రజలు అనేక పథకాలకు దూరమవుతున్నారు. ఇబ్బందులకు కూడా గురవుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటై తొమ్మిందేళ్లు అవుతున్నా ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు. ప్రతి సంవత్సరం కుటుంబాల సంఖ్య పెరుగుతున్నప్పటికీ రేషన్ కార్డుల సంఖ్య మాత్రం పెరగటం లేదు. ప్రభుత్వం ఏర్పడిన ఈ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది నూతనంగా వివాహం చేసుకున్నారు. వారికి సంతానం కూడా కలిగింది. పెళ్లి తర్వాత ఉమ్మడి కుటుంబం నుండి విడిపడిన కుటుంబాలు కూడా అనేకం ఉన్నాయి. కాని వారికి నేటికీ రేషన్ కార్డులు లేవు. రేషన్ కార్డు కావాలని తహసీల్దార్ కార్యాలయం, మీసేవా కేంద్రాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేడు. కొత్తగా పెండ్లి చేసుకున్నవారికి పిల్లలు పుట్టి సంవత్సరాలు గడుస్తున్నా రేషన్‌కార్డులందకపోవడం శోచనీయం. ప్రభుత్వ పథకాలైన రేషన్ బియ్యం, పలు సబ్సిడీ స్కీమ్‌లు, విద్యార్థుల స్కాలర్ షిప్‌లు, ఫ్యామిలీ, ఇన్‌కమ్ సర్టిఫికెట్, బీసీ రుణాలు, దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఎస్సీ, ఎస్టీ రుణాలు ఇవి గాక అనేకం ప్రభుత్వం ద్వారా లబ్ది పొందే అవసరాలకు రేషన్‌కార్డును ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటోంది. కార్డులేక ఎంతోమంది అనేక అవస్థలకు గురవుతున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వం రేషన్‌కార్డుల ప్రాధాన్యతను అర్థం చేసుకుని అర్హులైన పేదలందరికీ కార్డులు మంజూరు చేయాలి.

- మట్టిపెల్లి సైదులు, 8106778287

ఉచిత విద్యుత్తు... వాదనలు, వాస్తవాలు

వ్యవసాయ పంపులు నడవాలంటే త్రీ ఫేస్ సరఫరా ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు రూ.35వేల కోట్ల బాకీ ఉన్నది. సబ్సిడీల డబ్బులు డిస్కంలకు చెల్లించడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు విద్యుత్ బకాయిలు గుది బండగా మారాయి. సుమారు రూ.25వేల కోట్లు ఇరిగేషన్ పథకాలు, లిఫ్టు పథకాలు, కలెక్టరేట్ల విద్యుత్ బకాయిలు, వ్యవసాయ ఉచిత విద్యుత్తు డబ్బులు డిస్కంలకు చెల్లించవలసి ఉన్నది. ప్రభుత్వరంగ సంస్థలు బాగున్నంత సేపు వాడుకోవడం కేసీఆర్, బీఆర్ఎస్ విధానంగా కనబడు తున్నది. ఇప్పుడు ఎలక్ట్రిసిటీని, సింగరేణి బాగా తన ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నది. ఆర్టీసీని గాలికొదిలేసింది. ఇక కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నట్లు ఒక గంటకు ఎకరం పారుతుందా? బోరు బావినా, ఉపరితల బావులా, వాగు నుండా, భూగర్భజలాల లెవల్స్ తదితర నీటి వనరుల లభ్యతను బట్టి, భూమి స్వభావం ఎర్ర నేలలు, నల్లరేగడి, శవుక భూములు, సౌడ్ భూములు తదితర భూ స్వభావలను బట్టి, పంట స్వభావాన్ని బట్టి నీటి పారకానికి పెట్టె సమయం ఉంటుంది. వరి పంట ఒక ఎకరా సాగుకు 5హెచ్‌పీ కెపాసిటీ మోటారు రోజుకు సగటున రెండు గంటలు అవసరం పడుతుంది.


గీట్ల ముకుందరెడ్డి
9490098857

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి త్రీఫేస్ విద్యుత్ సరఫరా డేటైంలో పూర్తిగా ఉంటుంది. సాయంత్రం 5.35 గంటల నుండి రాత్రి 11.30 గంటల వరకు సింగిల్ ఫేస్ ఇస్తున్నారు. అంటే వ్యవసాయానికి అవసరమైన త్రీ ఫేస్ పవర్ సరఫరా సుమారు 18గంటలు అవుతుంది. గృహ, కమర్షియల్ అవసరాలకు 24గంటల సరఫరా జరుగు తుంది. పీక్ లోడ్ హవర్స్ ముఖ్యంగా సాయంత్రం 5.30 గంటల నుండి రాత్రి 11.30 గంటల వరకు వ్యవసాయానికి ఉపయోగపడే త్రీ ఫేస్ ఇవ్వడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు, కాంగ్రెస్ పాలనలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఏడుగంటలు మాత్రమే ఇచ్చేవారు. రాత్రి పూట నాలుగు గంటలు, డే టైం మూడు గంటలు సరఫరా చేసేవారు. మధ్య మధ్యలో అనేకసార్లు విద్యుత్తు సరఫరాలో కోతలు విధించేవారు. అప్పుడు ఎంతోమంది రైతులు చీకట్లో బావులు, బోర్ల దగ్గరికి వెళ్తూ కరెంటు షాక్ గురై చనిపోయిన సందర్భాలు అనేకం. రాత్రుళ్లు కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక మోటర్ల వద్ద రైతులు పడిగాపులు కాసేవారు. ఈ విషయంలో కాంగ్రెస్, రేవంత్ రెడ్డి ఎంత ఋఖాయించాలని చూసినా దాస్తే దాగని నిజం. వ్యవసాయ బావులు, బోర్ల మోటర్లకు మీటర్లు బిగించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి చేస్తున్నది. ఏపీలోని జగన్ ప్రభుత్వం మీటర్లు బిగించడానికి అంగీకరించింది. ప్రస్తుతానికైతే తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించబోమని చెప్పింది. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలి. 2022 విద్యుత్ (సవరణ) బిల్లును వ్యతిరేకిస్తున్నారా సమర్థిస్తున్నారా కాంగ్రెస్ నాయకులు ప్రజలకు తెలపాలి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు కాంగ్రెస్ పార్టీ పేటెంటా! అయితే యూపీఏ అధికారంలో ఉన్న కాలంలో దేశవ్యాప్తంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఎందుకు ఇవ్వలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కర్నాటక, హర్యానా రాష్ట్రాల్లో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఎందుకివ్వడం లేదు? ఉచితాలకు, సబ్సిడీలకు వ్యతిరేకమైన నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలను ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్‌సింగ్ సారథ్యంలో 1991లో ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీ. అయినప్పటికీ ఉమ్మడి ఏపీలో వ్యవసాయానికి 9గంటల ఉచిత విద్యుత్తు తన ఎన్నికల వాగ్దానంలో భాగంగా 2004లో అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఫైల్‌పై సంతకం చేశారు.

దీనికి నేపథ్యం ప్రపంచబ్యాంకు ఏజెంట్‌గా



మారిన చంద్రబాబు విద్యుత్తు రంగంలో సంస్కరణలు తీసుకువచ్చి, విద్యుత్ బోర్డును మూడు ముక్కలు చేశాడు. ప్రజలపై విపరీతమైన విద్యుత్ చార్జీల భారం మోపాడు. సంస్కరణలు, విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో 2000లో పెద్దయెత్తున ప్రజా ఉద్యమం నడిచింది. కాల్పుల్లో ముగ్గురు చనిపోయారు 45మందికి బుల్లెట్ గాయాలయ్యాయి. వందలాది మంది గాయపడ్డారు. వేలాది మందిపై కేసులు పెట్టారు. విద్యుత్ పోరాటం నేపథ్యంలో అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వ్యవసాయానికి 9గంటల ఉచిత విద్యుత్ వాగ్దానం చేసింది. 2004 ఎన్నికలలో ప్రయోజనం పొందింది. అధికారంలోకి వచ్చింది. నూతన ఆర్థిక విధానాలను, ప్రభుత్వ రంగసంస్థల ప్రయివేటీకరణను, ఈ విధానాల ఫలితంగా ప్రజలపై పడుతున్న పెనుబారాలపై నిక్కచ్చితంగా పోరాడుతున్నది వామపక్షాలు మాత్రమే.

విద్యుత్ (సవరణ)చట్టం-2022 బిల్లును ఆగస్టు 2022లో లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత సమీక్ష కోసం స్టాండింగ్ కమిటీకి పంపారు. వస్తున్న వార్తలను బట్టి చూస్తే వర్షాకాల పార్లమెంట్ సెషన్‌లో (జులై 2023లో) బిల్లును సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ బిల్లులోని అనేక అంశాలు విద్యుత్ వినియోగ దారులకు తీవ్రంగా నష్టం చేసేవిగా ఉన్నాయి. డిస్ట్రిబ్యూషన్ లైన్లను, 33/11 కెవి సబ్ స్టేషన్‌లను పోటీ పేరుతో ప్రయివేటీకరించడం, వ్యవసాయానికి, గృహ, కమర్షియల్ వినియోగాలకు స్మార్ట్, ప్రీ-పెయిడ్ మీటర్లు బిగించడం, పీక్‌లోడ్ హవర్‌లో వాడిన విద్యుత్‌కు అధిక చార్జీలు వసూలు చేయడం వంటివి ఉన్నాయి. ఉదాహరణకు ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు విద్యుత్ విని యోగం ఎక్కువగా ఉంటుంది. ఆ సమయంలో ఉపయోగించుకున్న విద్యుత్ యూనిట్ కాస్ట్ అధికంగా వసూలు చేయలనేది కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానంగా ఉన్నది. యూనిట్ ధర సుమారు 12 రూపాయలు ఉండే అవకాశం ఉన్నది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తుంది. రాజ్యాంగం కల్పించిన ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నది. తాము

> విద్యుత్ (సవరణ)చట్టం-2022 బిల్లును ఆగస్టు 2022లో లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత సమీక్ష కోసం స్టాండింగ్ కమిటీకి పంపారు. వస్తున్న వార్తలను బట్టి చూస్తే వర్షాకాల పార్లమెంట్ సెషన్‌లో (జులై 2023లో) బిల్లును సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ బిల్లులోని అనేక అంశాలు విద్యుత్ వినియోగ దారులకు తీవ్రంగా నష్టం చేసేవిగా ఉన్నాయి. డిస్ట్రిబ్యూషన్ లైన్లను, 33/11 కెవి సబ్ స్టేషన్‌లను పోటీ పేరుతో ప్రయివేటీకరించడం, వ్యవసాయానికి, గృహ, కమర్షియల్ వినియోగాలకు స్మార్ట్, ప్రీ-పెయిడ్ మీటర్లు బిగించడం, పీక్‌లోడ్ హవర్‌లో వాడిన విద్యుత్‌కు అధిక చార్జీలు వసూలు చేయడం వంటివి ఉన్నాయి.

చెప్పినట్లుగా వినియోగదారులకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డిబిటి) ద్వారా సబ్సిడీ చెల్లింపు, ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ పంపిణీ సంస్థల ప్రయివేటీ కరణ తదితర విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తే స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జీఎస్‌డీపీ) 0.5శాతం అదనంగా అప్పులు చేసుకోవడానికి రాష్ట్రాలకు అవకాశం కల్పిస్తామని ప్రలోభ పెడుతుంది.

ఈ సంవత్సరంలోనే ఉత్తరప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రలోని ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలని, ఇతర డిమాండ్లపైన ఆయా రాష్ట్రాలలో మూడు లేదా నాలుగు రోజులపాటు సమ్మెలు చేశారు. ఆ ప్రభుత్వాలను ఒక్క అడుగు వెనక్కొట్టగలిగారు. పాలక వర్గ పార్టీలు అధికారంలో ఏవి ఉన్నా ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయి. రైల్వేలు, రోడ్లు, ఓడరేవులు, విమానాశ్రయాలు, డిఫెన్స్ ఫ్యాక్టరీలు, బొగ్గు గనులు ఒకటేమిటి సర్వం ప్రయివేటీకరణ చేస్తూ పెట్టుబడుదాలకు కారు చౌకగా ప్రజా ఆస్తులను కట్టబెడుతున్నాయి. కార్మిక, కర్షక, ప్రజా ఉద్యమాల ద్వారానే ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రజా ఆస్తులను రక్షించుకోగలం.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు వంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 60,160	▲ 280
22 క్యారెట్లు	- 55,150	▲ 250
కిలో వెండి	- 80,500	▲ 1500

కార్పొరేట్లకు రద్దు చేసిన రుణాలు రూ.10.57 లక్షల కోట్లు

న్యూఢిల్లీ: పేద, మధ్యతరగతి వారు వేలల్లో అప్పు తీసుకుని చెల్లించకుంటేనే నానా ఆందోళన చేసే బ్యాంకులు.. బడా బాబులకు చెందిన లక్షల కోట్ల రుణాలను మాత్రం చూసి చూడనట్లుగా రద్దు చేస్తున్నాయి. గడిచిన ఐదేండ్లలో ఏకంగా రూ.10.57 లక్షల కోట్ల అప్పులను రద్దు చేశాయని ఆర్బీఐ గణంకాలు చెబుతన్నాయి. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద ఇచ్చిన నివేదిక ప్రకారం ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఓ కథనం ప్రచురించింది. క్రితం ఆర్థిక సంవత్సరంలో 2022-23లో రూ.2.09 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశాయి. మొండి బాకీల కింద చేర్చిన ఈ మొత్తాల పద్దులను తొలగించాయి. దీంతో స్థూల నిరర్థక ఆస్తులను 2023 మార్చి ముగింపు నాటికి 3.9 శాతానికి తగ్గినట్లు ఆర్బీఐ, ప్రభుత్వాలు చూపిస్తున్నాయి. 2018 మార్చి ముగింపు నాటికి స్థూల నిరర్థక ఆస్తులు రూ.10.21 లక్షల కోట్లుగా ఉండగా.. 2023 మార్చి ముగింపు నాటికి రూ.5.55 లక్షల కోట్లకు తగ్గాయి. ఇందుకు ప్రధాన కారణం ఆ పద్దులను రానీ బాకీల కింద తొలగించడమే. ఆర్బీఐ డేటా ప్రకారం.. 2022-13 నుంచి రూ.15,31,453 కోట్ల మొండి బాకీలను రద్దు చేశారు. గడిచిన మూడేండ్లలో రూ.5,86,891 కోట్ల మొండి బాకీల్లోంచి కేవలం రూ.1,09,186 కోట్లు మాత్రమే వసూళ్లు అయ్యాయి. కేవలం 18.60 శాతం మాత్రమే రికవరీ చేయగలిగాయి. 2022-23లో రూ.2,09,144 కోట్లు, ఇంతక్రితం 2021-22లో రూ.1,74,966 కోట్లు, 2021 మార్చితో ముగిసిన ఏడాదిలో రూ.2,02,781 కోట్ల చొప్పున మొండి బాకీలను రద్దు చేశారు.

వంటావార్పు, చెవిలో పువ్వు.. దున్నపోతుకు వినతిపత్రం

(మొదటిపేజీ తరువాయి)

ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జీపీ కార్మికులు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు. నిజామాబాద్ జిల్లా రెంజల్‌లో భిక్షటన చేయగా.. పలు చోట్ల ర్యాలీలు చేపట్టారు. కార్మికుల సమ్మెకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. రంగారెడ్డి జిల్లా మంచాలలో చేపట్టిన సమ్మెకు సీఐటీయూ, వ్యకాస నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జీపీ కార్మికులు దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. కందుకూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నుంచి దొడ్డి కొమురయ్య విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం దొడ్డి కొమురయ్య విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు.

27 అడుగులకు చేరిన లక్నవరం నీరు

నవతెలంగాణ-గోవిందరావుపేట



ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం లక్నవరం చెరువు సోమవారం నాటికి 27 అడుగులకు చేరుకుందని నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం 33 అడుగులు కాగా ప్రస్తుతం కొన్ని రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో నీటి ఉధృతి పెరిగిందన్నారు. ఇలాగే మరో మూడు రోజులు వర్షాలు కొనసాగితే.. చెరువు పూర్తిగా నిండి మత్తడి పడుతుందని తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందారని, కాని అల్పపీడన ప్రభావంతో వారం పైగా ఏకధటిగా వర్షాలు కురవడంతో చెరువులు, కుంటల్లోకి నీరు సమృద్ధిగా చేరిందన్నారు. రైతులు కూడా వ్యవసాయ పనులను ముమ్మరం చేశారని, ఇప్పుడు రెండు పంటలకు డోకా లేదన్న అభిప్రాయంలో రైతులు ఉన్నారని తెలిపారు.

ఎల్‌డీఎఫ్ ఇండియాతో డిక్కీ జట్టు

- దళిత బంధు లబ్దిదారులకు మద్దతు



హైదరాబాద్ : దళిత బంధు పథకం లబ్దిదారుల ప్రయోజనం కోసం పశుసంపద, పాడి, మత్స్య పరిశ్రమలలో వ్యాపార అవకాశాలను అంది పుచ్చుకోవడానికి ఎల్‌డీఎఫ్ ఇండియా ఎక్స్‌పో నిర్వాహకులతో డిక్కీ జట్టు కట్టింది. ఆయా రంగాల్లో అవకాశాల గురించి అవగాహన కల్పించ డానికి, వ్యాపారాన్ని ప్రారంభించడానికి, వ్యాపారాన్ని ప్రారంభించడంలో సహాయ పడటానికి చేతులు కలిపాయి. సోమవారం నగరంలోని హైటెక్స్‌లో విలేక రుల సమావేశంలో డిక్కీ కోఆర్డినేటర్ నారాయణ దాసరి మాట్లాడుతూ.. హుజూరాబాద్‌లో తొలిసారిగా ఈ పథకం కింద ప్రభుత్వం రూ.18000 కోట్లు పంపిణీ చేసిందన్నారు. అనంతరం ఇతర ప్రాంతాలకు విస్తరించారు. మొదటి దశలో దాదాపు 32000 మంది లబ్ది పొందారు. చాలా మంది లబ్దిదారులు రవాణా రంగంలో వ్యాపారాలు స్థాపించారు. పశుపోషణలో 2000, డెయిరీలో 1800 నుంచి 2000, మేకల పెంపకంలో 1500 యూనిట్లు ఏర్పాటు చేశారన్నారు. డిక్కీ నెక్స్ట్ జెన్ కన్వీనర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. "వాటిలో కొన్ని తెలివైన పెట్టుబడులు, మరికొన్ని అంత తెలివైనవి కావు. వ్యాపారాన్ని మరింత తెలివిగా ఎంచుకోవడానికి వారిని హ్యాండ్‌హోల్డ్ చేయడానికి డిక్కీ అడుగు పెట్టింది." అని అన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలి

- నాగర్‌కర్నూల్ జడ్పీ చైర్మెన్ బాలాజీ సింగ్ ఠాగూర్



నవతెలంగాణ- హైదరాబాద్

రాబోయే ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో సమిష్టి కృషితో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని నాగర్‌కర్నూల్ జడ్పీ చైర్మెన్ బాలాజీ సింగ్ ఠాగూర్ పిలుపునిచ్చారు. సోమవారం కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిరుపేద మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నేతి బీరకాయ చందమే..

నిటి ఆయోగ్ లెక్కల్లో డొల్లతనం

- పలు రాష్ట్రాలలో తగ్గిన లింగ నిష్పత్తి



NITI Aayog

న్యూఢిల్లీ : బేటీ బచావ్...బేటీ పడావ్ అంటూ మోడీ ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తున్నప్పటికీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగానే ఉంది. అనేక రాష్ట్రాలలో బాలికల సంఖ్య బాలుర సంఖ్యతో పోలిస్తే తక్కువగా ఉంటోంది. కేంద్ర స్త్రీ, శిశు అభివృద్ధి (డబ్ల్యూసీడీ) మంత్రిత్వ శాఖ అందించిన సమాచారం ప్రకారమే కర్నాటక, ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, పశ్చిమబెంగాల్, బీహార్, హర్యానా సహా 12కు పైగా రాష్ట్రాలలో 2021-22, 2022-23 మధ్య లింగ నిష్పత్తి తగ్గిపోయింది. అయితే దీనికి భిన్నంగా బేటీ బచావ్...బేటీ పడావ్ పథకం విజయవంతమైందని నిటి ఆయోగ్ నివేదిక చెబుతోంది. వాస్తవానికి దేశంలో ఒక్క లఢక్‌లో మాత్రమే బాలుర కంటే బాలికల సంఖ్య అధికంగా ఉంది. అక్కడ లింగ నిష్పత్తి 1,023గా నమోదైంది.

రాజస్థాన్, తెలంగాణ, అసోం, కేరళ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో లింగ నిష్పత్తి మెరుగ్గా ఉందని నిటి ఆయోగ్ నివేదిక తెలిపింది. కర్నాటకలో 2020-21లో లింగ నిష్పత్తి 949 ఉండగా (వెయ్యి మంది బాలురకు 949 మంది బాలికలు) అది 2021-22లో 940కి పడిపోయింది. 2022- 23లో కొంత మెరుగుపడి 945కి చేరింది. రాజధాని ఢిల్లీలో 2020-21లో 927గా ఉన్న లింగ నిష్పత్తి 2021-22లో 924కు, 2022-23లో 916కు పడిపోయింది. పశ్చిమ బెంగాల్‌లో లింగ నిష్పత్తి 2020-21లో 949గా, 2021-22లో 943గా, 2022-23లో 932గా నమోదైంది. బీహార్‌లోనూ ఇదే పరిస్థితి. ఆయా సంవత్సరాలలో లింగ నిష్పత్తి 917, 915, 895గా నమోదైంది. ఇక చండీఘర్‌లో పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. 2020-21లో 935గా నమోదైన లింగ నిష్పత్తి ఆ తర్వాతి సంవత్సరంలో కొంత పెరిగి 941కి చేరింది. అయితే 2022-23లో 902కు పడిపోయింది.

హిమాచల్ ప్రదేశ్‌లో లింగ నిష్పత్తి 2020- 21లో 944 నుండి 2021-22లో 941కి, 2022- 23లో 932కు తగ్గింది. ఉత్తరప్రదేశ్, అసోం, కేరళ వంటి రాష్ట్రాలలో లింగ నిష్పత్తి కొంత మెరుగు పడింది. ఉత్తరప్రదేశ్‌లో ఆయా సంవత్సరాలలో లింగ నిష్పత్తి 940, 939, 944గా నమోదైంది. అంటే 2022-23లో కొంత మెరుగుపడిందన్న మాట. అసోంలో కూడా 2020-21లో 942 నుంచి 2021-22లో 944కు పెరిగింది. 2022-23లో మరింత పెరిగి 951కి చేరింది. రాజస్థాన్‌లో మూడు సంవత్సరాలలోనూ లింగ నిష్పత్తి 946గానే నమోదైంది.

నిధులు వాడని రాష్ట్రాలు

బేటీ బచావ్..బేటీ పడావ్ పథకం కింద కేటాయించిన నిధులను పలు రాష్ట్రాలు విని యోగించుకోలేదు. ఉదాహరణకు 2020-21లో హర్యానాకు రూ.249.83 లక్షలు కేటాయించగా రూ.142.26 లక్షలు మాత్రమే ఖర్చు చేసింది. 2021-22లో ఆ రాష్ట్రానికి వచ్చిన రూ.162.8 లక్షల్లో కేవలం రూ.27.09 లక్షలు మాత్రమే ఖర్చయ్యాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి 2020-21లో విడుదల చేసిన మొత్తం (రూ.577.95 లక్షలు) కంటే ఖర్చు చేసిందే (రూ.742.60 లక్షలు) ఎక్కువ. అయితే 2021-22లో కేటాయించిన రూ.1,499.45 లక్షల్లో కేవలం రూ.162.89 లక్షలు మాత్రమే ఖర్చయ్యాయి. ఈ సమాచారాన్ని విశ్లేషిస్తే పథకం కింద కేటాయించిన వనరులను సమర్థవంతంగా వినియోగించడంపై పలు ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.

కేంద్రం అప్పు 155.6 లక్షల కోట్లు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ అప్పు ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. అప్పుకు చెల్లిస్తున్న వడ్డీ కూడా ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది.

గత ఐదేండ్లలో కేంద్ర ప్రభుత్వం అప్పు

సంవత్సరం	అప్పు (లక్షల కోట్లు)	చెల్లిస్తున్న వడ్డీ (లక్షల కోట్లు)
2018-19	రూ.93.3	రూ.5.83
2019-20	రూ.105.1	రూ.6.12
2020-21	రూ.121.9	రూ.6.80
2021-22	రూ.138.7	రూ.8.05
2022-23	రూ.155.6	రూ.9.28

సైన్యంలో 3,367 వైద్య సిబ్బంది పోస్టులు ఖాళీ

త్రివిధ దళాల్లో 3,367 వైద్య సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఇండియన్ ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నావీలో 630 డాక్టర్, 73 డెంటల్, 701 నర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇతర మెడికల్ స్టాఫ్1,960 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

సెంట్రల్ యూనివర్శిటీల్లో 5,825 టీచింగ్ పోస్టులు ఖాళీ 15,390 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీ

దేశంలోని 45 సెంట్రల్ యూనివర్శిటీల్లో 5,825 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

దేశంలో 45 సెంట్రల్ యూనివర్శిటీల్లో ఎస్‌టి 516, ఎస్‌సి 861, ఒబిసి 2,185, జనరల్ కేటగిరీ 1,662 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అలాగే 2023 ఏప్రిల్ 1 నాటికి సెంట్రల్ యూనివర్శిటీల్లో 15,390 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని మరో ప్రశ్నకు కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి సుభాష్ సర్కార్ తెలిపారు.

96,261 కంపెనీలు స్వచ్ఛందంగా నిష్క్రమణ

దేశంలో గడిచిన ఐదేండ్లలో 96,261 కంపెనీలు స్వచ్ఛందంగా నిష్క్రమించాయని కేంద్ర మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2018 ఏప్రిల్ 1 నుండి, 2023 మార్చి 31 వరకు 96,261 కంపెనీలు స్వచ్ఛందంగా నిష్క్రమించాయని తెలిపారు.

అసోంలో పునర్విభజనపై స్టేకు సుప్రీం నిరాకరణ

- కేంద్రం, సీఈసీలకు నోటీసులు

న్యూఢిల్లీ : అసోం రాష్ట్రంలో కొనసాగుతున్న లోక్‌సభ, శాసనసభ స్థానాల పునర్విభజన ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. అయితే దీనిపై దాఖలైన పిటిషన్లపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. అయితే 1950వ సంవత్సరపు ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8ఏ రాజ్యాంగపరంగా చెల్లుతుందా లేదా అనే విషయాన్ని పరిశీలించేందుకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టేందుకు ఈ సెక్షన్ ఎన్నికల కమిషన్‌కు అధికారం కల్పిస్తోంది. పునర్విభజనను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మూడు వారాలలో సమాధానం ఇవ్వాలని కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్‌ను ఆదేశిస్తూ న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ సమాధానాలు అందిన తర్వాత వాటిపై స్పందించేందుకు పిటిషనర్లకు రెండు వారాల గడువు ఇచ్చింది.

అసోంలో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను నిలిపివేయాలంటూ రాష్ట్రంలోని తొమ్మిది రాజకీయ పార్టీలు...కాంగ్రెస్, రాయ్‌జోర్ దళ్, అస్సాం జతియా పరిషత్, సీపీఐ (ఎం), సీపీఐ, టీఎంసీ, ఎన్సీపీ, ఆర్జేడీ, అంచాలిక్ గణమోర్చా ఇటీవల అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. పునర్విభజనకు సంబంధించి ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న పద్ధతులు, ఈ సంవత్సరం జూన్ 20న ఎన్నికల కమిషన్ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో చేసిన ప్రతిపాదనలను పిటిషనర్లు సవాలు చేశారు. ఇదే అంశంపై దాఖలైన మరో రెండు పిటిషన్లు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి.

పాఠశాలల పనివేళల్లో మార్పు

(మొదటిపేజీ తరువాయి)

యాజమాన్యాల్లోని పాఠశాలల్లో ఈ పనివేళలు అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. పనివేళల మార్పు వెంటనే అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు.

ప్రయివేటు పాఠశాలలు పాటిస్తాయా?

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పని వేళల మార్పును రాష్ట్రంలోని ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు పాటిస్తాయా?అన్నది చర్చనీయాంశంగా మారింది. ఉదయం 8.30 నుంచే కొన్ని ప్రయివేటు స్కూళ్లు ప్రారంభమవుతాయి. అంటే ఉదయం 7.30 నుంచి ప్రయివేటు బడులకు వెళ్లేందుకు బస్సులు, ఆటోల్లో బయలుదేరి వెళ్తున్నారు. అలాంటిది ఉదయం 9.30 నుంచి అంటే ఈ ఆదేశాలు అమలవుతాయా?అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కావాలి. ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు మాత్రం ఉదయం తొమ్మిది నుంచి ప్రారంభమవుతున్నాయి. ఈ విషయం విద్యాశాఖ అధికారులకు తెలిసినా ఎలాంటి చర్యలకు పూనుకోవడం లేదు. అదే తరహాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళలనూ అవి పాటించే అవకాశం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

ఆ ఉత్తర్వులు ఉపసంహరించాలి : టీఎస్‌యూటీఎఫ్

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళలను ఉదయం 9.00కు బదులుగా 9.30 గంటలకు ప్రారంభించటం అశాస్త్రీయమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) అభిప్రాయపడింది. పని వేళలను మారుస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. పనివేళలు మార్చాలంటే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి విద్యార్థులు, తల్లిదండ్రులు తదితర భాగస్వాముల (స్టేక్ హోల్డర్స్) అభిప్రాయాలను సేకరించి నిర్ణయించాలని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) అమల్లోకి వచ్చిన సందర్భంలో ఆ విధంగా చర్చించి ప్రస్తుత పనివేళలను నిర్ణయించారని గుర్తు చేశారు. ఇందుకు భిన్నంగా ప్రభుత్వం ఏమాత్రం చర్చ లేకుండానే మార్పు చేయటం విచారకరమని విమర్శించారు. ఈ మార్పు కొద్దిమంది ఉపాధ్యాయులకు ఉపయోగపడొచ్చునేమో కానీ విద్యార్థులు, తల్లిదండ్రులకు ఏమాత్రం ఉపయోగం లేదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఇది పాఠశాలల పనివేళలల మార్పుపై విద్యాశాఖ ఏకపక్షంగా ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

మార్పు సరికాదు : టీఆర్టీఎఫ్

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళలను మార్పు చేయడం సరైంది కాదని టీఆర్టీఎఫ్ అధ్యక్షులు కావలి అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కటకం రమేష్ విమర్శించారు. శాస్త్రీయ బద్ధంగా పిల్లల మానసిక స్థితిగతులకు అనుగుణంగా రూపొందించిన పనివేళలను విద్యాశాఖ ఏకపక్షంగా మార్చుతూ ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

పాఠశాలల కొత్త పనివేళలు

పాఠశాల	సమయం
ప్రాథమిక పాఠశాలలు	ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.15 వరకు
ప్రాథమికోన్నత పాఠశాలలు	ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 వరకు
ఉన్నత పాఠశాలలు	ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 వరకు

మణిపూర్ ఘటనలపై నిరసన

- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం



నవతెలంగాణ- విలేకరులు

మణిపూర్ రాష్ట్రంలో అమానుష ఘటనలపై సోమవారం కూడా పలు జిల్లాల్లో సీపీఐ(ఎం), ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. మహిళలు, క్రైస్తవులపై దాడులను నేతలు ఖండించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఆలేరులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడారు. వలిగొండలో నల్లబ్యానర్ పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. భువనగిరి హనుమపురం, వడపర్తి గ్రామం ప్రధాన చౌరస్తాలో ధర్నా చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంజనాపురి కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన తెలిపారు.

నల్లగొండ జిల్లాలోని నాంపల్లి మండలంలో ఫాస్టర్స్ సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై దాడిని ఖండిస్తూ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో సిర్పూరు నియోజకవర్గ ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్స్‌తో నిరసన తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో గోండ్వానా గణతంత్ర్య పార్టీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్‌లో రాస్తారోకో చేశారు.

కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా టమాటాలు పంచారు..

(మొదటిపేజీ తరువాయి)

క్యూబ్స్‌తో రూపొందించిన కేటీఆర్ చిత్రం, పుట్టినరోజు శుభాకాంక్షలు ఆహ్వానితులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఇర్ఫాన్ కుట్టిని మంత్రులు సత్కరించి అభినందించారు. అదేవిధంగా గిఫ్ట్ ఏ స్మైల్ కింద వివిధ ఛానళ్లకు చెందిన వెయ్యి మంది వీడియో కెమెరామెన్‌లకు ఒకొక్కరికి రూ.10 లక్షల రిస్క్ కవరేజ్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను మంత్రుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ప్రభాకర్‌రావు, ఎగ్గె మల్లేశం, స్టీఫెన్ సన్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేషన్ చైర్మెన్‌లు గజ్జెల నగేష్, కోలేటి దామోదర్ గుప్తా, అనిల్ కుమార్ కూర్మాచలం, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి, నగర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ప్రసన్న, కార్పొరేటర్లు హేమలత, టి.మహేశ్వరి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.అలాగే, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు యాదాద్రిలో ప్రత్యేక పూజలు చేశారు. మహబూబాబాద్‌లో రక్తదాన శిబిరాన్ని మంత్రి సత్యవతి ప్రారంభించారు. గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్.. అంతర్గా మండలం గోలివాడ గ్రామంలో పేద ఒంటరి మహిళ గాదెం రాజమ్మకు ఇల్లు కట్టించి ఇచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవనలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 47వ పుట్టిన రోజు సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని చౌరస్తా సెంటర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజనాల శ్రీహరి పేద మహిళలకు టమాటాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రివర్యులు కేటీఆర్ రాష్ట్రానికి ఎనలేని కృషి చేస్తూ యువతకు ఉపాధి కల్పించడం కోసం ప్రపంచ దేశాల నుంచి పెద్దపెద్ద కంపెనీలను రాష్ట్రానికి తీసుకొస్తున్నారన్నారు. హైదరాబాద్ ముషీరాబాద్ నియోజకవర్గంలోనూ టమాటాలు పంపిణీ చేశారు.

పరిశోధనలపై దృష్టి పెట్టాలి

- ఎన్టీయూ వైస్ ప్రెసిడెంట్ టీమ్ వైట్
- ఉన్నత విద్యామండలిని సందర్శించిన సింగపూర్ బృందం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సింగపూర్‌కు చెందిన నాన్యాంగ్ టెక్నాలాజికల్ యూనివర్సిటీ (ఎన్టీయూ) ప్రతినిధి బృందం సోమవారం హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి కార్యాలయాన్ని సందర్శించింది. ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి అధ్యక్షతన తెలంగాణ వర్సిటీల వీసీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఎన్టీయూ వైస్ ప్రెసిడెంట్ టీమ్ వైట్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇండియా స్ట్రాటజీ బివిఆర్ చౌదరి, గ్లోబల్ మార్కెటింగ్ డైరెక్టర్ ప్రీతి దాబ్రా, గ్లోబల్ మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ రాహుల్ సింగ్, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్లు వి వెంకట రమణ, ఎస్‌కే మహమూద్, వీసీలు డి రవీందర్, టి రమేష్, సిహెచ్ గోపాల్‌రెడ్డి, కట్టా నర్సింహ్మారెడ్డి, కవిత దర్యాణి, విజ్జులత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీమ్ వైట్ మాట్లాడుతూ పరిశోధన రంగంపై దృష్టిపెట్టాల్సిన అవసరముందని చెప్పారు. సింగపూర్‌లోని ఎన్టీయూలో నిర్వహిస్తున్న అత్యాధు నిక పరిశోధనలను ఆయన వివరించారు. పరిశ్రమ అవసరాలకు తగిన పరిశోధన, ఆచరణాత్మక ఆవిష్కరణలపై దృష్టిసారించడం వల్ల తక్కువ కాలంలోనే ఎన్టీయూ ప్రపంచంలోనే ప్రముఖ వర్సిటీ గా ఎదిగిందన్నారు. తమతో వ్యూహాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ఉన్నత విద్యామండలి సిద్ధంగా ఉందని వివరించారు. రాబోయే కొన్నేండ్లలో విశ్వ విద్యాలయాల అధ్యాపకులు పరిశోధనల్లో నిమగ్నం కావడానికి మద్దతు ఇస్తామని చెప్పారు. ఈ ఒప్పం దం వల్ల విద్యాసంబంధ సహకారం, ఉమ్మడి పరిశో ధన, అధ్యాపకుల మార్పిడి, ఉమ్మడి సెమినార్లు, సింపోజియంలను నిర్వహించడం వంటి అవకాశాలను అన్వేషించడానికి వీలవుతుందని లింబాద్రి అన్నారు.

100 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ-హాయత్ నగర్

మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి అధ్వర్యంలో మన్సురాబాద్ చౌరస్తాలో కేక్ కట్ చేసి, వారికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గిఫ్ట్ ఏ స్మైల్ ఛాలెంజ్ లో భాగంగా మన్సూరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న100 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, బీఆర్ఎస్ మన్సురాబాద్ డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, నాయకులు, ఉద్యమకారులు, మాజీ వార్డ్ ఏరియా కమిటీ మెంబర్లు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన సురేందర్, కృష్ణాదిశేషు



నవతెలంగాణ-వనస్థలిపురం

నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన జి.హెచ్.ఎం.సి. హయత్ నగర్ త్రీ సర్కిల్ ఎల్బీనగర్ డిప్యూటి కమీషనర్ రవిందర్ కుమార్‌ను సోమవారం వారి కార్యాలయములో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ టీ సురేందర్, సంస్థ సలహా దారులు పి కష్ణాధిశేషు కలిసి పూల మొక్కలు బహుకరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కృష్ణాదిశేషు, సురేందర్ మాట్లాడుతూ తమ సంస్థ సేవలను స్వచ్ఛ్ సర్వేక్షన్, హరితహారం కార్యక్రమాలలో వినియోగించుకోవాల్సిందిగా కోరారు. రవిందర్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛంధ సంస్థలు సమాజం హితవుకోరి ముందుకు రావడం అభినందనీయం అన్నారు.

దంచికొట్టిన వర్షం

- పలు ప్రాంతాలల్లో స్తంభించిన ట్రాఫిక్
- తీవ్ర ఇబ్బందులు గురైన వాహనదారులు
- అవసరమైతేగానీ బయటకు రావద్దని జీహెచ్ఎంసీ అధికారుల సూచన



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో గత రెండు రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టినా సోమవారం సాయంత్రం పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. మధ్యలో కాస్త తగ్గినప్పటికీ ఆ తర్వాత భారీగా వర్షం కురిసింది. బోరబండ, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, ఫిల్మ్‌నగర్, మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, వెంకటగిరి తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో వర్షం పడింది. ఈ క్రమంలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. గంటల తరబడి రోడ్లపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సాయంత్రం ఆఫీలనుంచి ఇండ్లకు వెళ్లే సమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఐటీ కారిడార్ ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకుంది. రాయదుర్గం, గచ్చిబౌలి, కొండాపూర్, కేబుల్ బ్రిడ్జి మార్గాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వర్షం కారణంగా నిమ్స్, మాదా పూర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే లంగర్‌హౌజ్‌లోని ఓ మినార్‌పై పిడుగు పడినట్టు తెలిసింది. నగరంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల కోసం 040-21111111, 9000113667 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

జంట జలాశయాలకు భారీగా వరద నీరు

వర్షం కారణంగా జంట జలాశ యాలకు భారీగా వరద నీరు చేరింది. హిమాయత్‌సాగర్ నాలుగు గేట్లను రెండు అడుగుల మేర ఎత్తి 2750 క్యూసెక్కుల నీటిని మూసీలోకి విడుదల చేశారు. వరద ప్రవాహం కారణంగా హిమాయత్‌సాగర్ నుంచి రాజేంద్రనగర్ వైపు వెల్లే ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డును మూసివేశారు. రెండు వైపులా పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: సీపీ డీఎస్ చౌహాన్

తెలంగాణలో రానున్న మూడురోజులపాటు భారీ వర్షాలు కురుసే అవకాశముందని వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పోలీసులు అప్రమత్త మయ్యారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రాచకొండ సీపీ డీ.ఎస్.చౌహాన్ కోరారు. నీటి ప్రవాహంతో ఉన్న కల్వర్టులు దాటొద్దన్నారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా చెట్ల కింద, పాత గోడల పక్కన ఉండొద్దని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో మ్యాన్‌హౌల్స్ మూతలు తెరవొద్దని, మ్యాన్‌హౌల్స్ సమీపంలోకి పిల్లలు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ తెలిపారు. అత్యవసర సమయంలో డయల్ 100కు ఫోన్‌చేయాలని సూచించారు.





మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి

- సీపీఐ(ఎం) సౌత్ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు జి.విఠల్



నవతెలంగాణ-ధూల్ పేట్

మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) సౌత్ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు జి.విఠల్, జిల్లా కమిటీ సభ్యులు కళ్యాణ్ లు డిమాండ్ చేశారు. మణిపూర్ లో మహిళలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ సోమవారం సీపీఐ(ఎం) కార్వాన్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ మనసులో మానవత్వాన్ని మరిచి దారుణమైన పరిణామాలకు పాటుపడుతున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గ మన్నారు. మహిళలని కూడా చూడకుండా నగ్నంగా ఊరేగించడం, లైంగికదాడులకు పాల్పడడం, ఇండ్లలో వేసి తగలబెట్టడం వంటి ఘటనలను ఖండించారు. వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎన్ని రోజులుగా ఘటనలు జరుగుతున్నా కనీస భద్రత చర్యలు చేపట్టకుండా నిమ్మకు నేరెత్తినట్టు వివరిస్తున్న ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చు పెడుతూ, ప్రజల ప్రాణాలను తగలబెట్టేందుకే కుట్రలు పన్నుతున్నదన్నారు. తగలబడి పోతున్న దాడులు చోటు చేసుకుంటున్న దారుణాలు జరుగుతున్నా స్పందన లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ కమిటీ నాయకులు, కార్వాన్ జోన్ కమిటీ సభ్యులు బి రాములు. చుక్క నరసింహ, రజియా, పార్టీ సభ్యులు భూలక్ష్మి, భాగ్య, చిన్న అంజనమ్మ, సువర్ణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

100కు నిజాయితీగా ఫిర్యాదు చేయండి

- వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

100 నెంబర్‌కు నిజాయితీగా ఫిర్యాదు చేయాలని వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి అన్నారు. ఒకటిన్నర సంవత్సరం తన అబ్బాయిని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారని ఓ తల్లి తప్పుడు ఫిర్యాదు చేసిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జడవాత్ అఖిల ఇంజాపూర్ కట్టకింద నివాసం ఉండే ఓ మహిళ తన ఐదేండ్ల కుమారుడిని ఐదుగురు వ్యక్తులు కిడ్నాప్ చేశారని 100 నెంబర్‌కు డయల్ చేసింది. వనస్థలిపురం పోలీసులు టెక్నికల్ ఎవిడెన్స్ ఉపయోగించి బాలుడిని గుర్తించారు. అయితే కుటుంబకలహాలు కారణంగా ఆ మహిళ భర్తే బాలుడిని దిల్ సుఖ్ నగర్‌లోని శాలివాహన నగర్‌లో తన నివాసానికి తీసుకెళ్లినట్టు తేలింది. అనంతరం బాలుడిని తల్లికి అప్పగించారు. అయితే బాలుడిని అతని తండ్రే తీసుకెళ్లాడని తెలిసి కూడా మహిళా తప్పుడు ఫిర్యాదు చేసి పోలీసు వారి విలువైన సమయాన్ని వదా చేసినందుకు ఇన్‌స్పెక్టర్ ఆమెను మందలించి పంపించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా తప్పుడు సమాచారంతో డయల్ 100 కు ఫిర్యాదు చేసినచో అట్టివారిపై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. సోమవారం జల్‌పల్లి మున్సిపాల్టీ వాదీ హదీస్ కాలనీ బీజేపీకి చెందిన కాజా పాషాతో పాటు వారి అనుచరులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే కాజా బాషాతో కలిసి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాజా పాషా మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ పెద్దపేట వేస్తున్నదని, ముఖ్యంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గానికి కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కండ్లారా చూసి, అభివృద్ధి సబితా ఇంద్రారెడ్డితోనే సాధ్యమని గ్రహించి బీఆర్ఎస్ పార్టీలోకి రావడం జరిగిందని తెలిపారు. రాబోవు ఎలక్షన్లలో మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మహేశ్వరం నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిప్రజెంటేటివ్ వైస్ చైర్మన్ యూసఫ్ పటేల్, పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ బిన్ ఖలీఫా, 10వ వార్డ్ కౌన్సిలర్ శంసుద్దీన్, షేక్ అఫ్జల్, యూత్ అధ్యక్షులు హుస్సేని, పర్వేజ్,నాయకులు ఎంఏ. హుస్సేన్, నాగభూషణం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి క్లబ్‌లో ఘనంగా బోనాలు

నవతెలంగాణ -ఎల్బీనగర్



లింగోజీ గూడ డివిజన్ పరిధిలోని జ్యోతి క్లబ్‌లో బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే బీజేపీ నాయకులు సామ రంగా రెడ్డి, వీరేందర్ గౌడ్, వంగ మధుసూదన్ రెడ్డి, సీలివేరు అనిల్ కుమార్, మల్కాజిగిరి కుమార్ హాజరయ్యారు.

కమ్మగూడ రోడ్డును పరిశీలించిన మేయర్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కమ్మగూడలో రోడ్డును బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహరెడ్డి సోమవారం స్థానిక కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షా ప్రభావంతో దెబ్బతిన్న రోడ్డు మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, నాయకులు సుబాన్ యాదవ్, మల్లేష్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కాలనీకి మంచినీటి సౌకర్యం కల్పిస్తాం

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి అధ్యక్షతన వాటర్ వర్క్స్ అధికారులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అప్పటి వాటర్ వర్క్స్ ఎండీ దానకిషోర్‌ను కలిసి ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో దాదాపు 80 శాతం అన్ని ఇండ్లకు మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఇంకా 43 కిలోమీటర్ల మేర వాటర్ లైన్స్ వేస్తే పూర్తి స్థాయిలో ప్రతీ ఒక్క ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పించిన ఘనత దక్కుతుందని తెలిపామన్నారు. వెంటనే స్పందించిన వారు 43 కిలోమీటర్ల మేర నూతన వాటర్ లైన్స్ కోసం అనుమ తులు మంజూరు చేశారని... దానిలో భాగంగా అధికారులచే మాట్లాడుతూ ఇప్పటికే ఎన్ని కిలోమీటర్ల వాటర్ లైన్స్ పూర్తి చేశారో ఆడగడం జరిగిందన్నారు. 28 కిలోమీటర్ల మేర వాటర్ లైన్స్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మిగతా 15 కిలోమీటర్ల మేర పనులు కూడా అతి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు తాగునీటి కొరత రాకుండా చూసుకోవాలని, కావున త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సుదీర్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని ఇంకా కొత్త,కొత్త కాలనీలు వస్తున్న నేపథ్యంలో ముందుగా మంచినీటికీ ప్రాముఖ్యత ఇస్తామన్నారు. అన్ని కాలనీవాసులకు మంచినీటి కొరత లేకుండా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీ.జీ.ఎం.అమరేందర్ రెడ్డి,వాటర్ వర్క్స్ 10ఏ,10బి జనరల్ మేనేజర్లు బలరాంరాజు, వినోద్, అధికారులు సరిత, రవీందర్ రెడ్డి, రమ్య భారతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రగతికి ప్రతినిధి కేటీఆర్



నవతెలంగాణ- చైతన్యపురి

తెలంగాణ ప్రగతికి ప్రతినిధి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు. సోమవారం కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఆర్కేపురంలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మొక్కలు నాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ విజన్ వల్లే తెలంగాణలోని ఐటీ రంగం దూసుకెళ్తుందని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా గత రెండు సంవత్సరాలుగా అత్యధికంగా ఐటి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత హైదరాబాద్ కు చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, సాజీద్, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మెన్ జగిని రమేష్ గుప్త, కొంద్ర శ్రీనివాస్, ముప్పిడి లింగా స్వామి గౌడ్, శేఖర్, ,వెంకటేష్ గౌడ్, జగన్, పెంబర్తి శ్రీనివాస్, పొద్దుటూరి శ్రీనివాస్ గుప్త, యాదవ రెడ్డి, పబ్బా శ్రీనివాస్ గౌడ్, మారం సుజాత రెడ్డి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

నాగోల్ : మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం నాగోలు డివిజన్‌లోని సాయినగర్‌లో గల వాత్సల్య అనాధాశ్రమంలో జరిగిన కేటీఆర్ పుట్టినరోజు కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ వైశ్య సామాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి



ఉప్పల శ్రీనివాస గుప్త ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కోసి కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆశ్రమంలోని 60 మంది పిల్లలకు స్వీట్లు, బిస్కెట్లను అందించి భోజనాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలంగాణ ఉద్యమకారుడు కవి ,రచయిత అయిన నిరుపేద వికలాంగ విద్యార్థికి అంతర్జాతీయ వైశ్య సామాఖ్య ఆధ్వర్యంలో ల్యాప్‌టాప్ అందజేసి విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వైశ్య సామాఖ్య నాయకులు , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనాధాశ్రమ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీర్‌పేట్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

మీర్‌పేట్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లలిత నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ స్థానిక అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌ను కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పేదలకు పండ్లు పంపిణీ చేశారు. మేయర్ దుర్గా దిప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల



భూపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ గౌడ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణి కాలనీలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

సంతోష్‌నగర్ : మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగోణి కాలనీ రోడ్ నెంబర్ 14 వద్ద బీఆర్ఎస్ ఇన్‌చార్జి సామా సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్లేట్, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కేటీఆర్‌కు ప్రత్యేక శు



భాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి పంచారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కార్యకర్తలు, అభిమానులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా అనాథలకు అన్నదానం

బడంగ్‌పేట్ : మంత్రి పి.సబిత ఇంద్రారెడ్డి ఆదేశం మేరకు బీఆర్ఎస్ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో నాదర్ గుల్ గ్రామంలోని మాత దేవోభవ అనాధాశ్రమంలో సోమవారం అనాథలకు విశేష అన్నదాన కార్యక్రమం చేశారు. అనంతరం నాయకులు అనాథల మధ్య కేక్ కట్ చేసి మంత్రి కేటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి,పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ సూర్లగంటి అర్జున్, నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి,సంరెడ్డి వెంకట్ రెడ్డి, బిమిడీ జంగారెడ్డి, ముత్యాల కృష్ణ ,లీక్కి కృష్ణ రెడ్డి,గుర్రం వెంకట్ రెడ్డి, యెల్బల్ సుదర్శన్ రెడ్డి,శ్రీనివాస్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఏసీపీకి స్వాగతం పలికిన ఎంఎస్ఆర్ యూత్ ఫోర్స్

నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం ఏసీపీగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సంగిరెడ్డి భీమిరెడ్డిని సోమవారం వారి కార్యాలయంలో ఎంఎస్ఆర్ యూత్ ఫోర్స్ అధ్యక్షుడు మిట్ట కంటి సత్తిరెడ్డి నేతత్వంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కాలనీవాసులు తమ



సమస్యలను పోలీసులు ముందు ఉంచాలని, అప్పుడే తగిన న్యాయం జరుగుతుందని అన్నారు. సంగ్రామ్, శివ, వెంకట్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధికి మంత్రి కేటీఆర్ అహర్నిశలు కృషి'

- ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని సీఎంకు ముజీబ్ విజ్ఞప్తి
- టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో సోమవారం ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో సుమారు 1000 మంది రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. మధ్యాహ్నం 2గంటలకు స్టేట్ టీవీ సెంటర్ ఆవరణలో ఛాతి, మానసిక, ఆయుర్వేద, ఎస్‌హెచ్‌టీవో యూనిట్ సభ్యులు పాల్గొన్న ఉద్యోగుల సమస్యల పరిష్కార సభలో పాల్గొని వారిని ఉద్దేశించి మాట్లాడారు. మధ్యాహ్నం 3.30గంటలకు గాంధీ మెడికల్ కాలేజీలో, చీఫ్ రేషన్ ఆఫీస్, గాంధీ ఆస్పత్రి, ఈఎస్ఐ, ఎస్ఆర్‌వో మారేడుపల్లి, కవాడిగూడ, బోయిన్‌పల్లి యూనిట్ సభ్యులను కలిసి మాట్లాడారు. ఉద్యోగ సమస్యలన్నీ అతి త్వరలో పరిష్కరామవుతాయని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేసి.. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ప్రత్యేకంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. అనంతరం స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో గ్రంథాలయ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్ సమక్షంలో కేక్ కటింగ్‌తో పాటు మొక్కలు నాటి.. 200 మంది విద్యార్థులకు రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఐటీ రంగానికి ఆయన ఒక ఐకాన్ అని తెలిపారు. అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, ఒరాకిల్ వంటి కంపెనీలు తెలంగాణకి తెచ్చి లక్షల మంది ఉపాధి అవకాశాలు కల్పించిన తెలంగాణ భవిష్యత్తు నేత అని ముజీబ్ కొనియాడారు. విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్‌ను తీర్చిదిద్దడంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పనలో కేటీఆర్ ముందు చూపు గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. ఆయన నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, సభ్యులు జె.బాలరాజ్, సహాధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కుర్రాడి శ్రీనివాస్ ఉమర్ ఖాన్, బి. శంకర్, వైదీక్ శాస్త్ర, నాయుడు పాల్గొన్నారు.



అండర్ గ్రౌండ్ డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్థం

- శారదనగర్ కాలనీలో రెండు దశాబ్దాల క్రితం వేసిన డ్రయినేజీ వ్యవస్థ ఇప్పటికీ..
- ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు



నవతెలంగాణ-వనస్థలిపురం

శారదానగర్ కాలనీ ఎల్బీ నగర్ నియోజకవర్గంలో హయత్‌నగర్ డివిజన్‌లో గల ఒక పెద్ద కాలనీలలో ముఖ్యమైనది. సుమారుగా 8000 మంది జనాభా, 2900 ఓటర్లు, నాలుగు ఫేసుల లే అవుట్లతో 36 రోడ్లూ, 1500 నివాస గహాలలో విస్తరిల్లి వున్నది. ఇటువంటి కాలనీలో రెండు దశాబ్దాలు క్రితం ఏర్పాటు చేసిన భూగర్భ డ్రయినేజీ పైపులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కాలనీలో మొత్తం ఒక రెండు రోడ్ల శివారుగా 150 మీటర్ల మంచినీటి సరఫరా కోసం పైపులు ఎక్స్‌టెన్షన్ చేయవలసి వుంది. అదేవిధంగా రెండు సీసీ రోడ్ల ఏర్పాటు చేయవలసి ఉంది.

రెండు దశాబ్దాలు క్రితం ఏర్పాటుచేసిన భూగర్భ డ్రయినేజీ పైపులు

శారదా నగర్ కాలనీలో ముఖ్యంగా రెండు దశాబ్దాల క్రితం భూగర్భ డ్రయినేజీ పైపులు, మంచినీటి సరఫరా లైనులు వేశారు. కానీ ఆనాటి జనాభా పాతిపదికపై తక్కువగా వున్న గహ నిర్మాణాల వల్ల అప్పటి ప్రజల అవసరాలు కోసం సరిపోయింది. మంచినీటి సరఫరా లైనులు కూడ అత్యంత పొదుపుగా ఆ నాటి ఆర్థిక వనరులు ,హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు వారికి చెల్లింపు చేయవలసిన కాలనీ వాటా సొమ్ము దృష్టిలో పెట్టుకొని కొన్ని రోడ్లలో డిస్ట్రిబ్యూషన్ లైనులు కుదింపు చేశారు. అనంతరం కాలనీ మెయిన్ రోడ్ గుండా కాలనీ దిగువన గల పలు కాలనీలకు మంచి నీటి సరఫరా ఇదే మెయిన్ లైను పైపుల వ్యాసార్థం పెంచకుండా కొనసాగిస్తూ నిర్ణయం తీసుకోవడంతో కొన్ని రోడ్లలో ప్లెషర్‌తో మంచినీటి సరఫరా జరుగుతోంది. అదీగాక ఆతర్వాత కాలనీలో అత్యధికంగా గహ నిర్మాణాలు జరగడం, అనేక పురాతన గహాలను బహుళ అంతస్తులుగా మారాయి. అదీగాక అపార్ట్మెంట్లు సంస్కతి కూడ ఎగబాకింది.రెండు మూడు విద్యాసంస్థలు, హాస్టళ్లను కూడ నిర్వహణ చేయడంతో ప్రస్తుతం వున్న డ్రయినేజీ పైపులు తరచుగా నిండి పోయి పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మంచినీటి సరఫరాలో ప్రెషర్ తక్కువ వస్తుందని, ఫేస్ 3 శివారు లో గల మోహినీ ఎన్క్లేవ్ ప్రాంతం అత్యంత దిగువ ఉన్నందున మంచినీరు వదలిన వెంటనే ఆ కింద పైపులలో నీరు చేరి పైకి వచ్చే సరికి పై ప్రాంతం వారికి నీరు తగినంత లభ్యం కావడం లేదని తెలుస్తోంది. దీనిని నియంత్రణ చేసేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు, అధికారం కోరుతున్నారు.

మరో ప్రధాన సమస్య

వనస్థలిపురం రైతు బజార్ నుంచి సాహెబ్ నగర్ వెళ్ళే ప్రధాన రహదారుల ఎడమవైపుకు గల పలుకాలనీల భూగర్భ డ్రయినేజీ లైనులు ఆంధ్ర కేసరి నగర్, కమలానగర్, భూలక్ష్మి నగర్, సుభద్ర నగర్ ఇటీవల లే అవుట్లు మంజూరు అయిన మరికొన్ని నూతన కాలనీల వాడకపు నీరు కూడా అక్కడ గల గడ్డి పొలాల మీదుగ ఓపెన్ కాలువలో వచ్చి శారదానగర రోడ్ నెంబర్ 34 వద్ద వరద కాలువ, మురుగు కాలువలుగా విభజించిన చోట వేరువేరుగ ప్రవహించి హయత్‌గర్ డివిజన్‌లో గల కుమ్మరికుంటి చెరువుకు చేరుతుండడంతో ఇక్కడే ప్రధాన సమస్య చోటు చేసుకుంది. ఎక్కడెక్కడో కురిసిన వర్షపు నీరు ఓపెన్ డ్రయినేజీ పైపుల నుంచి వచ్చే మురుగునీరు కలిసి ఇక్కడ గల వరదకాలువలో కలిసి కుమ్మరికుంట చెరువుకు మురుగు నీటితో కలిసిపోతుందని, ఇలా కాకుండా పైన గల కాలనీల నుండి వచ్చే భూగర్భ డ్రయినేజీ నీటిని కూడ ప్రత్యేకంగా పైపులు వేసి పంపితే ఈ సమస్య పరిష్కారం అవుతుందని శారద నగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ చెబుతున్నారు. కావున జీహెచ్ఎంసీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ దోబీఘాట్‌లో ఉన్న శ్రీ దుర్గ ఈదమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సోమవారం హాజరయ్యారు. ఆయన వెంట ఆలయ కమిటీ సభ్యులు చల్లా వెంకటేష్, ప్రభాకర్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి, చర్లపల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దప్పు గిరిబాబు, ప్రధాన కార్యదర్శి సారా అనిల్‌ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా హెచ్. శ్రీనివాస్



నవతెలంగాణ-బోడుప్పల్

ఉప్పల్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా హెచ్. శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకముందు ఉప్పల్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా విధులు నిర్వర్తించిన ఎం. మురళీధర్‌రెడ్డి హెచ్‌సీయూ డిపోకు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో గద్వాల డిపో మేనేజర్‌గా పనిచేసిన హెచ్. శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ సంస్థ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తూ ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సంస్థకు అధిక ఆదాయాన్ని తీసుకువచ్చేలా సిబ్బందిని ప్రోత్సహిస్తానని తెలిపారు.

అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన.. కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్,మల్కాజ్‌గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా వచ్చిన విజయేందర్‌రెడ్డిని సోమవారం తుంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్‌రెడ్డి పార్టీ శ్రేణులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు సూర్య ప్రకాష్ రెడ్డి, సంతోష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

జీవన్‌దాన్‌కు 16 ఏండ్ల బాలిక అవయవాలు దానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీవన్‌దాన్‌కు 16 ఏండ్ల బాలిక అవయవాలను దానం చేశారు. వరంగల్ జిల్లా, సంగెం, తీగురాజ్‌పల్లి గ్రా మానికి చెందిన రాయపురి జమీలన్, స్వరూప కూతురు పూజ ఇంటర్మీడియట్ చదువు తోంది. ఈ నెల 18వ తేదీన పూజ తన నివాసంలో ఉరేసుకున్నది. కుటుంబ సభ్యులు స్థానిక ప్రయివేటు హాస్పిటల్‌కు తీసుకెళ్లగా.. మెరుగైన వైద్యం కోసం నిమ్స్‌కు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్‌లో పూజకు అత్యవసర చికిత్స చేశారు. ఐదు రోజుల ఇంటెన్సివ్ ట్రీటమెంట్ తర్వాత మెరుగుపడగా.. 23వ తేదీన రాత్రి 11 గంటలకు బ్రెయిన్‌డెడ్‌గా ప్రకటించారు. వెంటనే జీవన్‌ధార్ కో-ఆర్డినేటర్ పూజ తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. దీంతో అవయవాలను డొనేట్ చేయ డానికి తల్లిదండ్రులు ఒప్పుకున్నారు. జీవన్‌ధాన్ మార్గద ర్శకాల ప్రకారం కిడ్నీలు, కాలేయం, ఊపిరితిత్తు లు, కార్నియా దానం చేసినట్టు జీవన్‌ధాన్ సంస్థ తెలిపింది.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో గుర్రం జాషువ వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి నవయుగ వైతాళికుడు గుర్రం జాషువ వర్ధంతిని కమలానగర్ ఆఫీసులో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత పి.బి చారి, స్ఫూర్తి గ్రూపు బాధ్యులు శ్రీమన్నారాయణ జాషువ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పీ.బీ.చారి మాట్లాడుతూ.. గుర్రం జాషువ పద్య రచనలో ఎవరికీ తీసిపోని విధంగా నూతన వరవడిని సృష్టించారని తెలిపారు. జాషువ దళిత కుటుంబంలో పుట్టి అనేక విధాలుగా కుల వివక్షకు గురయ్యారని పేర్కొన్నారు. అన్నింటిని ఎదుర్కొని గొప్ప కవిగా వెలుగొందారని చెప్పారు. గుర్రం జాషువా రచనల్లో గబ్బిలం, పిరదౌసి పుస్తకాలు ఎంతో పేరుపొందాయని అన్నారు. తిరుపతి వెంకట కవుల చేత గండపెండేరం తొడిగించుకొని ఏనుగుపై ఊరేగారని గుర్తు చేశారు. ఆనాడు ఆయనకిచ్చిన గౌరవ మర్యాదలు చాలా గొప్పగా కీర్తించబడ్డాయని చెప్పారు. సత్యహరిచంద్ర నాటకంలో కాటిసీను పద్యాలు వినిపించారని చెప్పారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. అద్దెపల్లి రామ్మోహన్‌రావు రచించిన వ్యాసాన్ని ఓటంకించారు. అనంతరం సభికులందరూ జాషువ చిత్రపటానికి పూలను వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, సంతోష్, సునీల్, రుక్కయ్య, జి శివరామకృష్ణ, ఆర్ ఎస్ ఆర్ ప్రసాద్, గౌసియా, శోభ, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డి సహకారంతో సమగ్ర అభివృద్ధి

- కార్పొరేటర్ శారదామనోధర్‌రెడ్డి



నవతెలంగాణ-జవహర్‌నగర్

మంత్రి మల్లారెడ్డి సహకారంతోనే డివిజన్ సమగ్రాభివృద్ధి చెందుతుందని, ప్రతి కాలనీలో మురుగు సమస్య లేకుండా చేస్తానని కార్పొరేటర్ శారదామనోధర్ రెడ్డి అన్నారు. సోమవారం కార్పొరేషన్‌లోని 9వ డివిజన్ లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.5లక్షలతో భూగర్భ డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రగతి పనులతో 9వ డివిజన్‌ను కార్పొరేషన్‌లోనే మాడల్ డివిజన్‌గా నిలుస్తుందని అన్నారు. పేద మధ్య తరగతి ప్రజలు అధికంగా నివసించే 9వ డివిజన్‌లో అధికంగా నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరిస్తునందుకు మంత్రి మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తా : భద్రారెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

ఎదులాబాద్ తెలంగాణ అర్బన్ డెవలప్‌మెంట్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని మల్లారెడ్డి హెల్త్ సిటీ డైరెక్టర్ చామకూర భద్రారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని ఎదులాబాద్ తెలంగాణ అర్బన్ డెవలప్‌మెంట్ పాఠశాలలోని అనాథ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ మాధవిని పాఠశాలలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి మల్లారెడ్డి సొంతనిధులతో పాఠశాలకు ప్రహరీ గోడతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు భద్రారెడ్డి హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పు లింగే శ్వర్రావు, వార్డు సభ్యులుఎర్రోళ్ళ శ్రీనివాస్, గుండ్ల ఆంజనే యులు, భర్తకు గణేష్, సింగిల్విండో డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ కార్యదర్శి పన్నాల కొండల్రెడ్డి, నాయకులు సత్తయ్య, చీమ్ల అశోక్రెడ్డి, శంకర్, చిరంజీవి, సాయిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ- కాప్రా

ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తన క్యాంపు కాప్రా మండలానికి 29 మందికి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాప్రా తహశీల్దార్ అనీత ఎస్తేర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆనంద్, రెవెన్యూ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్‌రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, కాటిపల్లి రవీందర్‌రెడ్డి, చింతల నరసింహారెడ్డి, వంశీ, సర్పరాజ్, నాగిరెడ్డి, లోకేష్, గౌతమ్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు తుంగలో తొక్కిన కేసీఆర్

- వెంటనే డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధి శ్రీనివాస్



నవతెలంగాణ-శామీర్‌పేట

మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్ ఎన్నికల హామీలు తుంగలో తొక్కారని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధి శ్రీనివాస్ అన్నారు. సోమవారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి శామీర్‌పేట మండల నాయకులు మూడు చింతలపల్లి మండలంలోని సీఎం దత్తత తీసుకున్న కేశవరం గ్రామంలో పూర్తికాని డబుల్ బెడ్రూం ఇండ్లను సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధి శ్రీనివాస్ మాట్లాడుతూ.. డబుల్ బెడ్రూం ఇండ్లు వెంటనే నిర్మించి అర్హులైన పేద ప్రజలకు పంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండలా ధ్యక్షులు నందాల శ్రీనివాస్, శామీర్‌పేట అధ్యక్షులు కైరా యాదగిరి, తుంకుంట మున్సిపల్ అధ్యక్షుడు పట్నం నర్సింహారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి నూనె ముంతల రవీందర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి హైమారెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు సుధాకర్ నాయక్, సునీత నాయక్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి బోయిని శివ, రెండు మండలాల ప్రధాన కార్యదర్శులు జంగారెడ్డి, నర్సింగ్ ఉన్నారు.





ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- మొక్కలను నాటిన ప్రజాప్రతినిధులు
- ప్రభుత్వాస్పత్రుల్లో పండ్లు పంపిణీ

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చర్లపల్లి డివిజన్ చక్రిపురం సిరి గార్డెన్స్‌లో నిర్వహించిన మంత్రి కేటీ రామారావు జన్మదిన వేడుకల్లో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పాల్గొని మొక్కను నాటారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధిలో తన మార్క్ చూపిస్తూ దేశం హర్షించే నేతగా జననీరాజనలు అందుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ , బీఆర్ఎస్ నాయకులు గొల్లూరి అంజయ్య ఉన్నారు.

కేటీఆర్ జన్మదినం సందర్భంగా మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ వార్డు కార్యాలయ ఆవరణ, ముస్లిం శ్మశాన వాటికలో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి మొక్కను నాటారు. అనంతరం రాజీవ్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్రామూర్తి, మల్లేష్‌గౌడ్, సుఖేందర్‌రెడ్డి, అలీముద్దీన్, మల్లారెడ్డి, బాలరాజు, సాయికుమార్, చారి, బాలయ్య గౌడ్, డీసీఎం రాజు, కొయ్యడ జయపాల్, రామకృష్ణ, అహ్మద్ ఘోరి, కిరణ్, నవీన్‌గౌడ్, దండెం నరేందర్, శేఖర్ గౌడ్ తదితరులున్నారు.

వికలాంగుడికి బైక్ అందజేత

కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి సుభాష్ నగర్‌కు చెందిన వికలాంగుడు వేముల రమేశ్‌కు బైక్ అందజేశారు. ఇలాంటి వారికోసం 10 బైకులను బుక్ చేశామని అందులో మొదటి బైక్‌ను కేటీఆర్ జన్మదినం సందర్భంగా అందజేయడం ఆనందంగా ఉందని లక్ష్మారెడ్డి తెలిపారు. రూ.1.లక్షా 30వేల విలువచేసే బైక్ అందజేసినందుకు రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ మల్లేష్ యాదవ్, సాయి జేన్‌శేఖర్, మల్లాపూర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ కటార్ల భాస్కర్, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఉన్నారు.







బోడుప్పల్‌లో..

కేటీఆర్ భవిష్యత్ నాయకుడని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా 47 మంది వి ద్యార్థులను చదివించనున్నట్లు జక్కా వెంకట్‌రెడ్డి ప్రకటించారు. అనంతరం మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు నుపుర స్మరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని చెర్రీష్ ఫౌండేషన్, ఐవీవై ఫౌండేషన్, ఏజీఈఎం ఫౌండేషన్‌కు చెందిన 47 మంది అనాథ, నిరుపేద విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేశారు. మంత్రి కేటీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకొని 47 మంది విద్యార్థల చదవులతో పాటు పోటీ పరీక్షల కోసం రెండు సంవత్స రాల పాటు చేయూత అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో చెర్రీష్ ఫౌండేషన్ నిర్వాహకులు డేవిడ్ సుబ్రహ్మణ్య ం, కుమార్ రెడ్డి, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఉన్నారు.

బోడుప్పల్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు బోడుప్పల్ నగర పాలక బీర్ఆఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రాన్ని దేశవ్యాప్తంగా అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కేటీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నాడని అన్నారు. కార్యక్రమంలో బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు ఉన్నారు.

ఘట్కేసర్‌లో..

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనీజంగయ్య యాదవ్, వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్స్ కుమ్మగోని రమాదేవి, కొమ్మిడి అనురాధ, కడుపొల్ల మల్లేష్, బండారి ఆంజనేయులు గౌడ్, బేతాళుడు నర్సింగరావు, నాయకులు లక్ష్మారెడ్డి, సారా శ్రీనివాస్ గౌడ్, కందకట్ల మాధవరెడ్డి, పల్లె మధు గౌడ్, కృపాకర్ అండాలు సుధాకర్ నరేష్ హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో..

జవహర్ నగర్ కార్పొరేషన్‌లో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను కార్పొరేషన్ కార్యాయలంలో మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు శారదామనోధర్ రెడ్డి, జిల్లా శ్రీవాణి, సంగీతారాజశేఖర్, ప్రేమల శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కూమార్, వేణు, సాయికుమార్ పాల్గొన్నారు.









శామీర్‌పేటలో..

రాష్ట్ర ఐటీ మినిస్టర్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం శామీర్‌పేట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విలసాగరం సుదర్శన్ ఆధ్వర్యంలో మండలంలోని అలియాబాద్ చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అనీత లాలి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు కంఠం కృష్ణారెడ్డి, శామీర్‌పేట మండల యూత్ అధ్యక్షుడు బి. నర్సింహారెడ్డి, సర్పంచ్ గురకకుమార్ యాదవ్, సీనియర్ నాయకులు తాళ్ల జగదీష్ గౌడ్, రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కీసరలో..

నాగారం మున్సిపాల్టీలో మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలోనాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి,వైస్ చైర్మెన్ మల్లేష్ యదవ్ ,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, యువ నాయకుడు కౌకుంట్ల రాహుల్ రెడ్డి ,వామన్, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

మేడ్చల్ నియోజకర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా..

- మంత్రి చామకూర మల్లారెడ్డి
- మున్సిపాల్టీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. సోమవారం మేడ్చల్ మండల పరిధిలోని నూతన్ కల్, కోనాయిపల్లి, మైసిరెడ్డిపల్లి, లింగాపూర్, బర్మజీగూడ, డబీల్‌పూర్ గ్రామాల్లో మంత్రి పాదయాత్ర చేశారు. అసంపూర్తిగా ఉన్న దేవాలయాలు, సీసీరోడ్లు, కుల సంఘాల భవనాలను సొంత నిధులతో కట్టిస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం నుంచి పనులను ప్రారంభిస్తున్నట్లుగా మంత్రి వెల్లడించారు. అనంతరం మేడ్చల్ మున్సిపాల్టీ పరిధిలోని పలు వార్డులల్లో రూ.3కోట్ల 30లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మున్సిపల్ పరిధిలోని తుమ్మ చెరువుపై సొంత నిధులతో సీసీ రోడ్డు వేయిస్తానని చెప్పారు.రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఎన్ఎస్ఆర్ కళాశాల విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలు దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తన సొంత నిధులు అందజేశారు. మొహర్రం పండుగ సందర్భంగా అషురఖానాలో పీర్లను దర్శించుకున్నారు. ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, జెడ్పీటీసీ శైలజ విజయానందా రెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, సర్పంచ్‌లు గీత భాగ్యరెడ్డి, కవిత జీవన్, గుంటి శేఖర్, కర్ణకర్, బెర్రి లక్ష్మీ సంజీవ, మున్సిపాల్టీ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహా రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా మార్కెట్ చైర్మెన్ భాస్కర్ యాదవ్, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు నందారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు హరత్ రెడ్డి, తదితరులున్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

మంత్రి మల్లారెడ్డి తన సొంత నిధులతో మండలంలోని లల్గాడిమలకపేట, పొన్నాల గ్రామాల్లో మంత్రి మల్లారెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను సోమవారం మంత్రి తనయుడు మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ మెంబర్ జహీర్, మాజీ సర్పంచ్ చీదు శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి ప్రభాకర్, సత్యనారా యణ గౌడ్, శివవిరప్రసాద్, వార్డు సభ్యులు శివశంకర్, రాజు, ప్రభాకర్, కో ఆప్షన్ మెంబర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పండ్లతోటలపై అవగాహన



నవతెలంగాణ-ఘట్కేసర్

రైతులు వరిపంటపైనే కాకుండా పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి చూపాలని మండల వ్యవసాయ అధికారి ఎం.ఏ బాసిత్ రైతులను కోరారు. మండల పరిధిలోని ఎదులాబాద్ రైతు వేదికలో సోమవారం పండ్ల తోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండ్లతోటల వల్ల అధికలాభాలు వస్తాయని తెలిపారు. పండ్లతోటలు పెంచే రైతులకు ప్రభుత్వం నుంచి డ్రిప్, 5000మొక్కలు, విత్తనాలు సబ్సిడీపై వస్తాయని తెలిపారు. ఆసక్తి గల రైతులు పండ్ల తోటలను పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కాంతం అంజిరెడ్డి, ఎంపీవో నందకిషోర్ ఏఈవో సురేష్ రెడ్డి, డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, ఉపయే కుమార్‌రెడ్డి, పోచిరెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్మిడి సత్యనారాయణరెడ్డి, ఆర్ల నర్సింహ్మారెడ్డి, బుచ్చిరెడ్డి తోటకూర మల్లేష్, గోపాల్‌రెడ్డి, కార్యదర్శులు శ్రీనివాస్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాటల సిడీ ఆవిష్కరణలో అప్జల్‌ఖాన్

నవతెలంగాణ-శామీర్‌పేట

కేటీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని తెలంగాణ భవన్‌లో జరిగిన పాటల సీడీ ఆవిష్కరణ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అప్జల్‌ఖాన్ పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కూకట్‌పల్లి



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాంపు కార్యా లయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 14 మంది లబ్ధి దారులకు, మొత్తం రూ.7లక్షల35 వేల చెక్కులను అందించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూకట్‌పల్లి ని యోజకవర్గంలో ఇప్పటికీ దాదాపు 5000 మందికి పైగా సీ ఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధిత లబ్ధిదారులకు చెక్కులు అందిం చామన్నారు. ఒకప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు కోసం ఎన్నో పాట్లు పడేవారని కానీ నేడు ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలో ఆ పరిస్థితి లేదని గుర్తు చేశారు. ఇందుకు నిదర్శనమే సంక్షేమ పథకాల అభివృద్ధి అని అన్నారు.

ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజల కష్టాలు తీరుతాయి

- నందికంటి శ్రీధర్

నవతెలంగాణ-మల్కాజిగిరి



ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజల కష్టాలు తిరుతాయని మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్‌లోని జ్యోతి నగర్ చౌరస్తా నుండి కాలనీ నేస్తం-కాంగ్రెస్ హస్తం అనే నినాదంతో సోమవారం ఆయన పర్యటిం చారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కాలనీలో ఉన్న సమస్యలను ఇంటింటికి వెళ్లి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, జీవన్ రెడ్డి, షేక్, హరి శంకర్, జానయ్య, సతీష్, మోహన్ యాదవ్ యాదగిరి, ఫరీద్, రెబ్బ వాసు, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.

దిగ్గజ కంపెనీల పెట్టుబడులకు కారణం కేటీఆర్

- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్
- నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు
- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు 1000 నోటు పుస్తకాలు పంపిణీ
- దివ్యాంగులకు 100 చేతి కర్రలు, 500 దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పురపాలక శాఖ, ఐటి శాఖ మంత్రివర్యులు కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోమ వారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఆధ్వర్యంలో చింతల్‌లోని ఎమ్మె ల్యే కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకుల, మహి ళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ కేటీఆర్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. కేటీఆర్ నాయక త్వంలో హైదరాబాద్ నగరం ఐటీ రంగంలో దేశంలోనే అగ్ర గామి గా నిలిచిందన్నారు. పలు అంతర్జాతీయ, దిగ్గజ కంపెనీలు హైదరా బాద్ నగరంలో పెట్టుబడులు పెట్టడానికి ముఖ్య కారణం కేటీఆర్ అని గుర్తు చేశారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఐటీ రంగంలోనే కాకుండా హైదరాబాద్ నగరంలో ఎన్నో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్లు, నిర్మించి ప్రజలకు మరింత సుపరి పాలనా అందిం చారు. కేటీఆర్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరేన్నో జరుపు కోవాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.

కుత్బుల్లాపూర్: టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని సుభాష్ నగర్ 130 డివి జన్ గంప బస్తీ అధ్యక్షులు ఇస్మాయిల్ ఏర్పాటు చేసిన కార్యక్ర



మంలో ముఖ్యఅతిథిగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ పాల్గొన్నారు. అనంతరం చిన్నపిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, మంత్రి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడపా శేషి, నదీమ్,యూత్ నాయకులు రఫిక్, రషీద్, బాబుభాయ్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ పురపాలక శాఖా మంత్రి కేటీఆర్‌కు, తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ (టీఎస్‌టీఎస్) చైర్మెన్ పాటిమీది జగన్ మోహన్ రావు వినూత్న పద్ధ తిలో, జన్మదిన శభాకాంక్షలు తెలియజేశారు. కూకట్‌పల్లిలోని టీఎస్ టీఎస్ చైర్మెన్ జగన్ మోహన్ రావు కార్యాలయ ప్రాంగణంలో, మంత్రి జన్మదినోత్సవం పురస్కరించుకుని, 18,000 నోట్ పుస్త కాలతో, జగన్ వారి బృందం మొసాయిక్ ఆర్ట్ ద్వారా మంత్రి కేటీఆ ర్ ముఖచిత్రాన్ని చిత్రీకరించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్



రావు మాట్లాడుతు రామన్న జన్మదినాన్ని పురస్కరించుకుని, రామ న్న మదిలో మెదిలిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా,పేద విద్యార్థులకు సాయమందించాలనే ఉద్దేశ్యంతో,18 వేల రాత పుస్త కాలతో, రెండు రోజులు శ్రమించి, జగన్ మోహన్ బృందం, సరికొత్త పద్ధతిలో మంత్రి కేటీఆర్ చిత్ర పటాన్ని, మోసాయిక్ ఆర్ట్ ద్వారా చిత్రాన్ని పూర్తి చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇదే అతి పెద్ద మోసాయిక్ చిత్రమని, దీన్ని కేవలం డ్రోన్ షాట్ ద్వారానే చూడ టానికి కుదురుతుందని చైర్మెన్ పాటిమీది జగన్ మోహన్ తెలిపా రు. అనంతరం ఈ 18 వేల నోట్ పుస్తకాలను పేద విద్యార్థులకు పంపిణీ చేస్తామని వివరించారు. కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, యువజన నాయకులు ఈ కార్యక్ర మంలో తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: తెలంగాణ రాజకీయాల్లో మంత్రి కేటీఆర్‌ది ఓ ప్రత్యేక స్థానమని, మలిదశ ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిన అసలు సిసలైన తెలంగాణవాది ఐటీ పురపాలక మంత్రి కేటీఆర్ అని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం కేటీఆర్ జన్మది



నోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యా లయం ఆవరణలో కేక్ కట్ చేసి, హరిత హారం కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనేందుకు అమెరికాలో ఉద్యోగాన్ని సైతం వదిలి 2004 నుంచి పరోక్ష రాజకీ యాల్లోకి వచ్చారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో సీఎం కేసీఆర్ అడు గుజాడల్లో నడుస్తూ మడమ తిప్పని పోరాటం చేశారని తెలిపారు. 2018లో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి పార్టీని ప్రజలకు చేరువ చేయడంతో పాటు నాయకులు, కార్యకర్త లను సమన్వయం చేసుకుంటూ ముందుకుసాగుతున్నారని తెలిపా రు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, జనరల్ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, శంకర్ గౌడ్, సురేష్ నాయుడు, సాయినాథ్ గౌడ్, సాగర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మ దినోత్సవం సందర్భంగా కేకులు కట్ చేసి స్వీట్లు పంచి వినూత్న ంగా ఓ అడుగు ముందుకేసి అన్నదానాలు.. సేవా కార్యక్రమాలు, రక్తదానాలు చేస్తారు. సోమవారం బాలానగర్ డివిజన్ కార్పొరేటర్



ఆవుల రవీందర్ రెడ్డి మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను భిన్నంగా చేయాలని డివిజన్ పరిధిలోని పేద ప్రజలకు టమాటాలు పంచి తమ అభిమాన నేత జన్మదినాన్ని పార్టీ కార్యాలయంలో వినూత్న ంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం లో పెరుగుతున్న టమాటా రేట్లు ప్రజలను హడలెత్తిస్తున్న ట్రేండిం గ్ అంశాన్ని తీసుకుని రొటీన్‌కు భిన్నంగా మంత్రి కేటీఆర్ జన్మది నోత్సవ వేడుకలలో కార్పొరేటర్ సుమారు 300 మందికి అరకేజీ చొప్పున టమోటాలను పంపిణీ చేసి తన అభిమానాన్ని చాటుకుం టున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎండి.ఖా జ, మండడి సుధాకర్ రెడ్డి, ఎర్ర దేవేందర్ రెడ్డి, ఎలిజాల యాదగి రి, పాల రమేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా దాదాపు 2000 మంది మహిళలకు కార్పొరేటర్ ము ద్దం నరసింహ యాదవ్ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి మహి ళలకు చీరల పంపిణీ చేశారు. వికలాంగుడైన చిన్నారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ రూ.65 వేల రూపాయల వీల్ చైర్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ కేటీఆర్ జన్మదిన రోజున ప్రతి సంవత్సరము ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ పేదలకు దుప్పట్లు, చీరల పంపిణీ ప్రతి సంవత్సరము ఘనంగా నిర్వహిస్తారు. కూకట్‌పల్లి క్యాన్సెన్సీ లోని ఏ డివిజన్‌లో చేయని విధంగా బోయిన్‌పల్లి కార్పొరేటర్ నిర్వహిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్, బల్వంత్ రెడ్డి, కర్రే జంగయ్య, కర్రే లావణ్య, మాక్కళ నర్సింగ్ రావు, మన్నే ఉదయ్ సీనియర్ కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మల్కాజిగిరి: ఆనంద్ బాగ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐటీ శాఖా మంత్రి కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని సోమ వారం మల్కాజ్ గిరి సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు విచ్చేసి కేక్ కటింగ్ చేయడం చేశారు. ఈ కార్యక్ర మంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, సునీత రామూయాదవ్, మీ నా ఉపేందర్ రెడ్డి, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా కిషోర్, మాజీ కా ర్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకులు బద్దం పరశురాం, భాగ్యవతి, లీలా, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



మల్కాజ్ గిరి డివిజన్ పరిధిలోని శివా పూరి కాలని శివాలయంలో మంత్రి కేటీ ఆర్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే మై నంపల్లి హన్మంత రావు ప్రత్యేక పూజలు చేసి, అనంతరం అభిషేకం చేయించడం జరిగింది.

జగద్గిరిగుట్ట: ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని సోమవారం జగద్గిరిగుట్ట డివిజన్ భగత్ సింగ్ మార్గ్‌లో గల ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల, మధ్య కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు సహకారంతో కొలుకుల జగన్ నేతృత్వంలో డివిజన్‌లోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలలో బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, బస్తీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ రాష్ట ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో గండి మైసమ్మలోని తెలంగాణ భవన్ కార్యాలయం లో చింతల్ డివిజన్ కార్పొరేటర్ రషీదా రఫీ, డివిజన్ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు బాల్ రెడ్డి పాల్గొని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు చేత కేక్ కట్ చేయించారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అక్రమంగా మద్యం బాటిళ్ల తరలింపు

- రూ.3 లక్షల విలువగల 95 డిఫెన్స్ మద్యం బాటిళ్లు స్వాధీనం



నవతెలంగాణ-బాలానగర్

అధికారుల కండ్లు గప్పి గత కొంతకాలంగా కర్ణాటక రా ష్ట్రం నుండి నగరానికి అక్రమంగా మద్యం బాటిళ్లను తరలి స్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. సోమవా రం రంగారెడ్డి జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపరిండెంట్ జీవన్ కిరణ్ ఆదేశాల మేరకు ఎక్సైజ్, ప్రొహిబిషన్ అసిస్టెంట్ కమిషనర్ కె. చంద్రయ్య ఆధ్వర్యంలో బాలానగర్ ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నింది తుల వివరాలను వెల్లడించారు. నగరంలోని రసూల్ పుర ప్రాంతానికి చెందిన అన్నపురెడ్డి వెంకట కృష్ణారెడ్డి , అ న్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇద్దరు కలిసి గత కొంత కాల ంగా కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా మద్యం తరలించి నగరంలో విక్రయించేవారు. విశ్వసనీయ సమాచారం మేర కు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు బేగంపేట రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా ట్రైన్ దిగి వస్తున్న ఇరువురిని తనిఖీలు నిర్వహించగా వారి వద్ద నుండి 63 డిఫెన్స్‌కు చెందిన మద్యం బాటిళ్లను స్వాధీన చేసుకుని అదుపులోకి తీసుకుని, విచారించగా వారి ఇంటి వద్ద మరో 32 డిఫెన్స్‌కు చెందిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకు న్నారు. అట్టి అక్రమ మద్యం బాటిళ్లను కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాం ప్రాంతంలో నివాసం ఉంటున్న డిఫెన్స్ ఉద్యోగి సచి న్ నుండి కొనుగోలు చేసి నగరంలోని వ్యసన పరులకు విక్ర యిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ మేరకు నిం దితులను రిమాండ్‌కు తరలించి కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో రంగారెడ్డి జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపరిండెంట్ జీవన్ కిరణ్, సీఐ శ్రీధర్, ఎస్సైలు కూర్మా నాయక్ లు, సిబ్బంది విష్ణు గౌడ్, రవికుమార్, కిషన్ రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. దాడుల్లో పాల్గొన్న సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

కులవృత్తుల పథకం వెంటనే విడుదల చేయాలి

- తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ
- కలెక్టర్ కార్యాలయంలో వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీవో 5 ప్రకారం కుల వృత్తులకు రూ.లక్ష ఆర్థిక సహ కార పథకాన్ని రాజకీయ, ప్రజాప్రతినిధుల జోక్యం లేకుండా అర్హత గల పేదలైన వృత్తిదారులకు ఆర్థిక సహకారం అం దించాలని తెలంగాణ రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర కమి టీ పిలుపులో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యో తి ఉపేందర్, జిల్లా సహాయ కార్యదర్శి పెద్దాపురం భాస్కర్ మాట్లాడుతూ ఈ పథకానికి కావాల్సిన బడ్జెట్‌ను విడుదల చేయాలని, మున్సిపాల్టీలకు కేటాయించిన మోడ్రన్ దోబి ఘాట్‌కు స్థలాన్ని కేటాయించి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. జీవో 102 ప్రకారం ప్రభుత్వాస్పత్రులు, పోలీస్, గెస్ట్ హౌస్, హాస్టల్స్‌లో గురుకులం వత్తి కాంట్రాక్ట్‌కు విధి విధా నాలు విడుదల చేయాలనీ, రజకులపై జరుగుతున్న దాడు లు, దౌర్జన్యాలను అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పా టు చేయాలని, 50 ఏండ్లు నిండిన వత్తిదారులకు పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సట్టు రవి, జిల్లా సహాయ కార్యదర్శి పెద్దా పురం భాస్కర్, జిల్లా నాయకులు కోలిపాక శివశంకర్, ఎ.స్వామి, తదితరులు పాల్గొన్నారు.

టోర్నమెంట్‌ను నిర్వహించిన రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 131 డివిజన్ పరిధి లోని పద్మనగర్ ఫేస్ -2 రింగ్ రోడ్ సమీపంలో కేకేఆర్ బ్యాట్మెంట్స్ అరీనా స్టేడియంలో రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేకేఆర్ ఫ్యామిలీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను మేనేజర్ కళ్యాణ్, రవి, కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా 131 డివిజన్ అధ్యక్షులు దేవర కొండ శ్రీనివాస్, నాగబాబు పాల్గొన్నారు. మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న కళ్యాణ్, సతీష్, రెండో స్థానాన్ని కైవసం చేసుకున్న సిద్ధులు, భూపతి, మూడో స్థానాన్ని కైవసం చేసుకున్న శ్రీను, సలీం విజేతలకు నగదు బహుమతి, ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఈ టోర్నమెంట్ ద్వారా ఎంతో మంది ప్రతిభ కలిగిన క్రీ డాకారులు వెలుగులోకి వస్తారని, వారు భవిష్యత్తులో మం చి క్రీడాకారుల అవుతారని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి టోర్నమెంట్‌లను చాలా జరిపిస్తామన్నారు. ఈ కా ర్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకేఆర్ ఫ్యామిలీ బ్యాట్మెంటన్స్ సభ్యులందరూ పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన 'పల్లవి' స్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, వై ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో స్టేట్ లెవెల్ ఓపెన్, ఆల్ స్టైల్ కరాటే , కుంగ్ ఫూ ఛాంపియన్షిప్ పోటీలను ఓ.ఎం.ఏ ఓకినవా మార్షల్ ఆర్ట్స్ అండ్ వెవ్వార్స్ అకాడమీ సీహెచ్ వినోద్ కుమార్ నిర్వహి ంచారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థు లకు బహుమతులను అందజేశారు. కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా ఛాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్స్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా బీజేపీ సీనియర్ నాయకుడు కూ న శ్రీశైలం గౌడ్ హాజరై విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే మహిళలకు వారి ఆత్మ రక్షణ కొరకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోచ్ వర్షిని, వినీత్, మేనేజర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్ పాఠశాలకు నూతన భవనం నిర్మించండి

- జిల్లా అదనపు కలెక్టర్, డీఈఓకు ఎస్ఎఫ్ఐ వినతి

నవతెలంగాణ-సిటిబ్యూరో



కూకట్‌పల్లి మండలంలోని హైదర్‌నగర్ ప్రభుత్వ ప్రా థమిక పాఠశాల కూలిపోయే స్థితిలో ఉందనీ, నూతన భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మేడ్చల్-మ ల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేంద్రారెడ్డి (రెవెన్యూ), డీఈవో విజయకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్, రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ హైదర్‌నగర్ ప్రభుత్వ పాఠ శాలలో పేద, బడుగు, బలహీన విద్యార్థులు చదువుకుం టారని తెలిపారు. పాఠశాల బిల్డింగ్ నిర్మించి దాదాపు 55 ఏండ్లు గడుస్తుందనీ, వర్షం వస్తే బిల్డింగ్ కురుస్తుందనీ, ఎ ప్పుడు కూలిపోతుందో అని భయాందోళనతో విద్యార్థులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని గడుపుతున్నారని తెలిపా రు. పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని మంత్రి సబి తా ఇంద్రారెడ్డికి వినతి పత్రం ఇచ్చినా ఫలితం లేకపోయిం దన్నారు. పాఠశాల బిల్డింగ్ కూలిపోయిన తర్వాత స్పంది స్తారా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నూతన బిల్డింగ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. అదనపు కలెక్టర్ వెంటనే ఈ విషయాన్ని డీఈఓకు వివరించారు. డీఈవో ఎస్ఎఫ్ఐ నాయకులను పిలిచి తాము వెళ్లి విజిట్ చేసి ఏదో రకంగా సమస్యను పరిష్కారి స్తామని హామీనిచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు దాదాపు 400 గజాలకు పైగా భూమి ఉంటుందని, ఈ భూమిని ప్రభుత్వ అధికారుల కనుసన్న ల్లోనే రాజకీయ నాయకులు కబ్జా చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు వివరించారు. పాఠశాల భూమిని పాఠశాలకే కేటాయించాలని, నూతన భవనం నిర్మించి.. పాఠశాలను మరింత అభివృద్ధి చేయాలని కోరారు. మన ఊరు-మన బడి స్కీం కింద ఈ పాఠశాలను చేర్చాలని, ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకముందే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. నూతన భవనం నిర్మించకపోతే రాబోయే రోజుల్లో భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సుమంత్, తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ పరిచయ వేదిక కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ నూతన ఇన్‌చార్జిగా నియమితులైన మన్సూర్ అలీని పరిచయ వేదిక కార్యక్రమంలో భాగంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, చేవెళ్ల, మహేశ్వరం నియోజకవర్గల ఇన్చార్జి జ్యోత్స్నాశివారెడ్డి మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-బాలానగర్

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



మహిళా నాయకురాళ్లతో వెంగల్ రావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రియాంక గాంధీ పర్యటన నేపథ్యంలో కూకట్‌పల్లి డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టి ముక్కల వెంగల్ రావు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో, మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి రజోనొల అధ్యక్షతన, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ పీపీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగళరావు ఆధ్వర్యంలో, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ ప్రియాంకా గాంధీ పర్యటన గురించి, చర్చించి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు పుష్పా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి, ఏ బ్లాక్ అధ్యక్షురాలు రమా దేవి, 114 డివిజన్ ప్రెసిడెంట్ రజిత, 115 డివిజన్ ప్రెసిడెంట్ మారుతి, 116 డివిజన్ ప్రెసిడెంట్ భారతమ్మ 117 డివిజన్ ప్రెసిడెంట్ జోజామ్మ, పొయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

వైద్యం కోసం ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మల్కాజిగిరి



ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ బీ జేఆర్ నగర్ చెందిన రాజలింగంకు సోమవారం ఎమ్మెల్యే మైనంపల్లి హ న్మంత రావు నిమ్స్ హాస్పిటల్‌లో వె న్నముక చికిత్స నిమిత్తం రూ.2 లక్షల 50 ఎల్‌ఓసీ వారి కుటుంబ సభ్యు లకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, నవీన్ యాదవ్, బ్రమ్మయ్య జంగా రాజు, పిట్ల తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామూయాదవ్ కొత్తగా వచ్చిన జోనల్ కమిషనర్ రవికిరన్‌ను సోమవారం కలవడం జరిగింది. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి సంహరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీని యర్ నాయకులు రాముా యాద వ్, పి. ఏ శ్రీనివాస్, సాదు పరమేష్, లీలా పాల్గొన్నారు.

నవతెలంగాణ-మల్కాజిగిరి

మానవత్వం చాటుకున్న బీఆర్ఎస్ నాయకుడు

నవతెలంగాణ-మల్కాజిగిరి



గౌతమ్ నగర్ 141 డివిజన్ పరిధిలోని ఐఎన్ నగర్‌కు చెందిన కృష్ణ సోమవారం అనారోగ్యంతో మ రణించరు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్ మానవత్వంతో కృష్ణ అంత్యక్రియ లకు రూ.10.000 ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. ఆర్థిక సహాయం అందించిన రాము యాద వ్‌కు బస్తీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-సంతోష్‌నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం చంపాపేట్ డివిజన్ అంబేద్కర్ వాడ బస్తీవాసులు, నాయకులు నల్ల రఘుమా రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి బస్తిలో నూతన కమ్యూనిటీ హాల్, నూతన డ్రయినేజీ లైన్ కావాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ప్రభాకర్, బస్తీవాసులు, సంజీవ, నర్సింహ, సురేష్ , మహేష్,రాజు, తదితరులు పాల్గొన్నారు

నాగోల్‌లో కుండపోత వర్షం



నవతెలంగాణ -నాగోల్

నాగోల్ లో సోమవారం సాయంత్రం ఒక్కసారిగా కుండపోతున్న వర్షం కురిసింది.ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవడంతో నాగోల్ డివిజన్‌లో పలు రోడ్లు జలమయమయ్యాయి. సాయంకాల సమయంలో భారీ వర్షం కురవడంతో ఉద్యోగు లు, ఇతర పనుల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్లిన వారు తమ ఇండ్లకు చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వచ్చింది. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ నీరు నిలిచి ప్రవహించడంతో ఎక్కడ ఏ మ్యానుహెూల్ తెరిచి ఉందోనని భయాందోళన చెందుతూ తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఇండ్లకు చేరుకున్నట్టు పలువురు తెలిపారు. ఇలాంటి సమయంలో సంబంధిత అధికారులు, సిబ్బంది అప్రమత్తమై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాగోల్ డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

జలమండలి కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



- ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు పాలాభిషేకం

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ప్రధాన కార్యాలయంలో కేటీఆర్ పుట్టిన రోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. సోమవారం వాటర్ వర్క్స్ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అవుట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు జీవో 14, 60 ద్వారా పెంచాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడంతోపాటు ఫైల్ సంతకం చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పులిమామిడి నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, నాయకులు జయరాజు, రాజిరెడ్డి, జాగీరు, లక్ష్మి నారాయణ, అక్తర్ అలీ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు విజయ్ కుమార్, నాయకులు సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, బాలరాజ్, రాజారత్నం, సురేష్ కుమార్, కమలాకర్, నరేందర్, హరీష్, బాబు, అంజనేయులు, కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కనీస వేతనాల సలమండలి చైర్మన్ పి.నారాయణ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న 4000 మంది అవుట్‌సోర్సింగ్ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా వేతనాలు పెంచుతూ, ఉద్యోగ భద్రత కల్పిస్తూ, పిఆర్సీలో భాగస్వామ్యం చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉద్యోగులంతా రుణపడి ఉంటారని తెలిపారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్‌కు మంచి పేరు వచ్చే విధంగా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా కార్మికులంతా మరింత కష్టపడి పనిచేస్తారని తెలిపారు. వేతనాల పెరుగుదలకు సహకరించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి, బోయిన్పల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ కవితతోపాటు ఎం.డీ దాన కిషోర్, రాంబాబు యాదవ్‌కు బోర్డు అధికారులకు గుర్తింపు యూనియన్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దాదాపు 600 మంది అవుట్‌సోర్సింగ్ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి బ్యాండ్ బాజాలతో, బాణా సంచాలతో, కోలాటాల డ్యాన్సులతో ఊరేగింపు చేస్తూ బోర్డు కార్యాలయానికి చేరుకొని పాలాభిషేకం చేశారు.

సూపరింటెండింగ్ ఇంజినీర్లు, చీఫ్ జనరల్ మేనేజర్లతో సీఎండీ ఆడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సిటీబ్యూరో



గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కురిసిన భారీ వర్షం నేపథ్యంలో సూపరిం టెండింగ్ ఇంజినీర్లు, చీఫ్ జనరల్ మేనేజర్లతో ఆడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యుత్ సరఫరా పరిస్థితిని టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ జి.రఘుమా రెడ్డి సమీక్షించారు. విద్యుత్ సమస్యలకు స్కేడాలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామనీ, 1912 / 100, 7382071574, 7382072106, 7382072104 లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాలకు, ఇతర విద్యుత్ పరికరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యుత్ అంతరా యం ఫిర్యాదుల నమోదు కోసం కంట్రోల్ రూమ్‌కు సంప్రదించే వినియో గదారులు తమ బిల్లుపై ముద్రితమైన యూఎస్‌సీ నెంబర్‌ను సిద్ధంగా ఉంచు కోవాలని తెలిపారు. ఎక్కడైనా రోడ్డు మీద, నీటిలో కానీ విద్యుత్ తీగ పడి ఉంటే ఆ తీగను తొక్కడం గానీ, వాటి మీద నుంచి వాహనాలను నడపడం చేయరా దని తెలిపారు. ఒక వేళ ఎక్కడైనా తెగిపడ్డట్టు ఉంటే వెంటనే సమీప విద్యుత్ సిబ్బందికి గానీ, పైన వచ్చిన నెంబర్ల ద్వారా సంస్థ దృష్టికి తీసుకురావాలన్నారు.



మద్యం, డ్రగ్స్ అలవాటుతో లక్ష్యాలకు దూరంలో యువత

- మద్యం మత్తులో యువకుడిపై తోటి స్నేహితులు దాడి
- మరో చోట బీర్ కోసం గిరిజన యువకుడిని కత్తులతో పొడిచిన చంపిన యువకులు

నవతెలంగాణ-హయత్ నగర్

దేశానికి యువత వెన్నెముక అన్నారు శ్రీ శ్రీ కానీ ఇదే యువత తన బలమైన శక్తిని నిరుపయోగంగా వృధా చేసుకుంటూ చెడు అలవాట్లకు బానిసై జైలు పాలవుతున్నారు. ఒకప్పుడు కొడుకు పుడితే తన తల్లిదండ్రులకు కడదాకా ఆసరాగా ఉంటారని భావించేవారు.కానీ నేటి పరిస్థితుల్లో దేశం సంగతి అలా ఉంచితే కన్న తల్లిదండ్రుల ఆశలపై నీళ్లు చల్లుతున్నారు. ఇందుకు ముఖ్యంగా నగర యువత మద్యం,డ్రగ్స్ కు బానిసై కొన్ని సందర్భాల్లో మత్తులో ఉన్న పుడు తోటి వారితో గొడవలకు దిగడంతో అక్కడ ఉన్న వారి మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడి చావుల దాకా వెళ్తుందని చెప్పవచ్చు. అందుకు ఉదాహరణ గత రెండు నెలల్లో పలు పోలీస్ స్టేషన్ ల పరిధిలలో మద్యం మత్తులో మీర్‌పేటలో బీర్ కోసం ఓ యువకుడిని కత్తులతో దాడి చేసి అతి దారుణంగా హత్య చేశారు. అదేవిధంగా ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మన్సూరాబాద్‌లో సంజయ్ యాదవ్‌ను సైతం మద్యం మత్తులో అతి దారుణంగా చితక బాదారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణించాడు. పాత బస్తీలో, ఇలా నగరంలో వారానికి ఎక్కడో ఒక చోట యువకులు హత్యకు గురవుతున్నారు. దీంతో వారి తల్లిదండ్రుల ఆశలపై కొందరు యువకులు నీళ్లు చల్లడమే కాకుండా, వారికి కడుపు కోత ను మిగులుస్తున్నారు.

చెదురుతున్న యువత లక్ష్యం

ప్రపంచ దేశాలు భారత దేశం చూసి గర్వ పడుతుంది. అందుకు కారణం మన దేశంలో 30శాతం యువత ఉందని కానీ అదే యువత వారి లక్ష్యాలను,వారి తల్లిదండ్రుల ఆశలను మద్యం,డ్రగ్స్ మత్తులో నీరుగారుస్తున్నారు.ఇంట్లో తల్లిదండ్రులతో, బయట తోటి వారితో ఇలా ఎక్కడ పడితే అక్కడ గొడవలకు దిగుతున్నారు. యువత చదువుల్లో పోటీ పడాలి కానీ కొట్లాటల్లో పోటీ పడుతున్నారు.అందుకు గల కారణాలు మద్యం,డ్రగ్స్ మత్తులో ఉండడం అని తెలుస్తుంది. కావున తల్లిదండ్రులు వారి పిల్లలపై దృష్టి పెట్టాల్సి ఉంది.

ఘనంగా బీఎంఎస్ జెండా పండుగ



నవతెలంగాణ- చైతన్యపురి

ఎలక్ట్రిసిటీ బీఎంఎస్ జెండా పండుగను హైదరాబాద్ సౌత్ లోని బేగం బజార్ డివిజన్ చార్మినార్ ఈవెన్, ఆస్మాన్గడ్ డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా ఎలక్ట్రిసిటీ బీఎంఎస్ ఇన్‌చార్జి శంకర్ ,హైదరాబాద్ సిటీ ఇన్‌చార్జ్ చారిలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ బీఎంఎస్ ఏర్పడి 68 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రవీందర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్క కార్యకర్త విభేదాలు లేకుండా అంతా కలిసిమెలిసి పనిచేయలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రరావు, టీఎస్ఎస్‌సీడీపీఎల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చందు, రాష్ట్ర కోశాధికారి సురేష్, చార్మినార్ డివిజనల్ ప్రెసిడెంట్ నరేష్ యాదవ్, చార్మినార్ డివిజన్ సెక్రెటరీ బాల నారాయణ పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర టాక్సీ, డ్రైవర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ కో చైర్మెన్‌గా జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న షాహిన్ నగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి అబ్దుల్ రాహుఫ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయనను కమిటీ సభ్యులు పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టాక్సీ, డ్రైవర్స్ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఎన్నుకున్న సభ్య లకు ధన్యవాదాలు తెలిపారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలి

- సీపీఐ(ఎం) ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ డిమాండ్

నవతెలంగాణ-వనస్థలిపురం



మణిపూర్‌లో జరుగుతున్న ఘటనల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ కార్యదర్శి ఎల్లయ్య డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో వనస్థలిపురం లేబర్ అడ్డాలో నిరసన కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి కాశ్మీరు అందాల పైన కన్ను పడ్డట్టు మణిపూర్ అందాల మీద పెట్టుబడిదారులకి పట్టు కల్పించే దానికి మేటి తెగను ఉసిగొల్పి గిరిజనులుగా ఎస్టీ మార్చాలని ఉద్యమాన్ని రగిలించారని ఆరోపించారు. హింసకాండను ప్రేరేపించిన బీజేపీ వల్ల నేటికీ 169 గ్రామాలను తగలబెట్టారని, అనేక మంది మహిళలు లైంగిక దాడులకు గురయ్యారని, ప్రభుత్వ లెక్కల ప్రకారం 196 మంది చనిపోయారని, అనధికారికంగా పెద్ద మొత్తంలో ప్రాణనష్టం జరిగిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతమంది పేద ప్రజల చావులకి కారణమైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన పదవికి రాజీనామా చేయాల డిమాండ్ చేశారు. సర్కిల్ కమిటీ సభ్యులు పొట్టిపాక రామస్వామి, నాయకులు లక్ష్మణ్, రాము, చుక్క రాముడు, అంజయ్య గౌడ్, ఆంజనేయులు, బందయ్య తదితరులు పాల్గొన్నారు

ఉచిత మోటార్ సైకిళ్లు వెంటనే ఇవ్వాలి

నవతెలంగాణ - ధూల్‌పేట్

భవన నిర్మాణ కార్మికులకు మంత్రి మల్లారెడ్డి 2 ఏండ్ల క్రితం అసెంబ్లీ లో ప్రకటించిన విధంగా ఉచిత మోటార్ సైకిళ్లు వెంటనే ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుపాకీ ఆంజనేయులు, కె. జంగయ్యలు డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక యునియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో డీఆర్‌ఓకు వారు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హు లైన భవన నిర్మాణ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, అడ్డాల వద్ద మూత్ర శాలలు , షెడ్స్ నిర్మించాలని, అడ్డాల వద్ద 5 రూపాయల భోజన క్యాంటీన్స్ ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులకు ప్రతీ ఏడాది దసరా, దీపావళి పండుగ సందర్భంగా బోనస్ సౌకర్యం కల్పించాలన్నారు. పట్టణం ప్రాంతంలో జాతీయ పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలులోకి తెచ్చి కార్మికులకు పనులు కల్పించాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యునాయన్ జిల్లా కోశాధికారి నెమ్మది కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు బి. గంగపురి, వేముల అంజయ్య, ఏ.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతోనే వేగవంతంగా అభివృద్ధి పనులు



- బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్జున్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సహకారంతోనే కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వేగవంతంగా జరుగు తున్నాయని బీఆర్ఎస్ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్, 28వ డివిజన్ కార్పొరేటర్ సూర్లగంటి అర్జున్ అన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 28వ డివిజన్ పరిధిలో గత నెలలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి హెచ్‌ఎండీఏ రూ.1 కోటి 20 లక్షల ప్రత్యేక నిధులతో చేపట్టే సీసీ, డ్రయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆ పనులను సోమవారం మున్సిపల్ కార్పొ రేషన్ ఫ్లోర్ లీడర్,28వ డివిజన్ కార్పొరేటర్ అర్జున్ సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేసినట్టు తెలిపారు. మంత్రి సబితా సహకారంతో ఇప్పటికే బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా కాలనీల్లో ప్రజలకు మౌలిక సదుపా యాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి శ్రీనిలయ,ఎంఆర్ ఎం కాలనీ,జనప్రియ విల్లాస్, మాత శ్రీ, శ్రీ కృష్ణ కాలనీల్లో సీసీ,బీటీ రోడ్లు, డ్రయినేజీలు, వరుద కాల్వల నిర్మాణ పనులు,వీధి దీపాల, వైకుంఠ దామాలు తదితర అనేక అభివద్ధి సంక్షేమ పనులు వేగవంతంగా జరుగుతున్నా యన్నారన్నారు. అదేవిధంగా డివిజన్ పరిధిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను వేగవంతంగా జరిపిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డికి కాలనీ ప్రజలు ఎల్లవేళలా అండగా ఉండటంతో పాటు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని తెలి పారు. ఈ కార్యక్రమంలో బొట్టు వెంకటేష్, సూర్యతేజ, యాదయ్య, విక్రంరెడ్డి,శ్రీనివాస్ గౌడ్, శివానిరెడ్డి, శర్మ,మురళి,శివ,కిట్టు తదితరులు పాల్గొన్నారు.



ఫోన్ లు పోతే దొరుకుతాయి..

నవతెలంగాణ-హయత్ నగర్

గతంలో కాకుండా తెలంగాణ లో ఇప్పుడు ఫోన్ లు పోగొట్టుకున్న వారు ఎలాంటి చింత చెందకుండా ఉండాలని హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోన్‌లు పోగొట్టు కున్న 12 మంది బాధితులను పిలిచి వారికి అందజేశారు. ఆయన వెంట క్రైమ్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ కూడా ఉన్నారు.

'ఐఆర్‌తో కూడిన పీఆర్సీని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి'

నవతెలంగాణ-సిటీబ్యూరో



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఐఆర్‌తో కూడిన పీఆర్సీని ప్రకటించాలని పీఆర్టీయూ టీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు బి.మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ వారోత్సవాలలో భాగంగా సోమవారం షేక్‌పేట్ మండలంలోని జీహెచ్ఎస్ ఫిలింనగర్ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షేక్ పేట్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్, జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు మాధురి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్ఎస్ఎం శ్రీనివాస్ రావు పాల్గొనగా.. 19 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకున్నారు. అనంతరం పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేసుకునే విధంగా నూతన ఈహెచ్ఎస్ స్కీమ్‌ను రూపొందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్, జీఎల్ఐ, సప్లమెంటరీ బిల్లులన్నింటిని మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నాణ్యమైన వైద్య సేవలు డాక్టర్ బాలరాజు నాయుడుతోనే సాధ్యం

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-సంతోష్ నగర్



నాణ్యమైన వైద్య సేవలు అందించడం డాక్టర్ బాలరాజు నాయుడు తోనే సాధ్యమని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఐ.ఎస్.సదన్ డివిజన్ పరిధిలో మంత్రిని మంత్రికి డాక్టర్ బాలరాజు నాయుడు సోమవారం కలిసి శా లువతో సన్మానిస్తూ మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఓనస్ రోబోటిక్ హాస్పిటల్‌లో రోబోటిక్స్‌తో ఆర్థోపెడిక్స్‌లో విప్లవాత్మక మార్పులు డాక్టర్ బాలరాజు నాయుడు చేశారని, వైద్య సాంకేతికతలో అగ్రగామిగా ఉండాలనే ఆయన నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఓనస్ రోబోటిక్ హాస్పిటల్‌లోని అత్యాధునిక సర్జికల్ రోబోట్ వైద్య సాంకేతిక పరిజ్ఞానంలో సరికొత్త పురోగతులను కలిగి ఉందని చెప్పారు. ఓనస్ రోబోటిక్ హాస్పిటల్, వైద్య పరిశ్రమలో కొత్త ప్రమాణాలను నిర్దేశించే కారుణ్య సంరక్షణను అందించడాన్ని విశ్వసిస్తుందని చెప్పారు. ఆర్థోపెడిక్స్‌లో రోబోటిక్స్‌ని ప్రవేశపెట్టడానికి డాక్టర్ బాలరాజు నాయుడు చేసిన మార్గదర్శక ప్రయత్నాలు ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అందించే లక్ష్యంతో సంపూర్ణంగా సరిపోతాయని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్ర పోయిన శ్రీనివాస్ , తోటి సిబ్బంది ప్రజాప్రతినిధులు అభిమానులు వైద్యాధికారులు పాల్గొన్నారు

కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్‌పై నుంచి దూకి గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-కూకట్ పల్లి



మెట్రో స్టేషన్ పై నుంచి దూకి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది, కూకట్ పల్లి ఇన్‌స్పెక్టర్ సురేందర్ తెలిపిన వివరాల ప్రకారం, కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్ కంట్రోలర్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ఈ నెల 22న రాత్రి 8:15 గంటల సమయంలో సుమారు 45 నుంచి 50 ఏండ్ల వయసు గల ఓ గుర్తు తెలియని వ్యక్తి, కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్‌లోని ఆర్మ్ బి నడక ప్రాంతంలోని మొదటి అంతస్తు నుంచి దూకాడు. స్థానికులు అంబులెన్స్‌కు కాల్ చేయగా ,అంబులెన్స్ డ్యూటీ డాక్టర్ అతన్ని పరిశీలించి,తలకు తగిలిన బలమైన గాయంతో మృతి చెందాడని నిర్ధారించడంతో, అతడిని పోస్ట్ మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు ఎరుపు రంగు టీ షర్ట్ ధరించి ఉన్నాడని కూకట్ పల్లి పోలీసులు తెలిపారు.

తిరమలగిరి చెరువు సుందరీకరణకు రూ.2.90 కోట్లు మంజూరు

తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మెన్ మన్నే క్రిశాంక్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని తిరమలగిరి చెరువు సుంద రీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 2.90 నిధులు మంజూరు చేసిందని తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మెన్ మన్నే క్రిశాంక్ తెలిపారు. తన అభ్యర్థన మేరకు ప్రభుత్వం సంబంధిత జీవోను జారీ చేసిందని, సోమవారం ఆ జీవోను అధికారులకు అందజేసినట్టు తెలిపారు. అనంతరం నిధులు విడుదల చేసిన మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

కాచిగూడ ఏసీపీ కస్తూరి శ్రీనివాస్



నవతెలంగాణ-అంబర్ పేట

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కాచిగూడ ఏసీపీ కస్తూరి శ్రీనివాస్ కోరారు. భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఆర్.లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో ప్రతినిధులు సోమవారం కాచిగూడ ఏసీపీ కస్తూరి శ్రీనివాస్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, మనోజ్, అభినయ్ తివారి, ప్రవీణ్ యాదవ్, వినీత్ యాదవ్, పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రజల యువ నాయకుడు దేశం హర్షించే నేత కేటీఆర్ అని బీఆర్ఎస్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు డా.తోట చంద్రశేఖర్ అన్నారు. కేటీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం ఆంధ్రప్రదేశ్ బీఆర్ఎస్ అధ్యక్షులు పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని కార్యాలయంలో ఆయన మాట్లా డుతూ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రజలకు అండగా ఉంటూ వారి మనసులను దోచుకుంటున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో కదం తొక్కి, రాష్ట్ర అభివృద్ధిలో ఐటీ, పురపాలక, పరిశ్రమల శాఖలో అనేక మార్పులు తీసుకువచ్చి, దేశం హర్షించే నేతగా, రాష్ట్రం మెచ్చిన నాయకుడిగా జన నీరాజనాలు అందుకుంటున్నారన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ రానున్న కాలంలో బలమైన శక్తిగా ఆవిర్భవించనుందని, ఏపీలో బీఆర్ఎస్ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా రానున్న ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గిద్ద శ్రీనివాస్, తోట శ్రీనివాస్, పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ముషీరాబాద్ నియోజకవర్గంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు ముఠా జైసింహా ఆధ్వర్యంలో హాల్లో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై ప్రారంభించారు. అనంతరం ముషీరాబాద్ చేపల మార్కెట్లో ఉచితంగా మహిళలకు గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు టి.సోమ సుందరం ఆధ్వర్యంలో పార్సిగుట్ట చౌరస్తాలో కేటీఆర్ జన్మదిన సందర్భంగా పేదలకు ఉచితంగా టమాటాలు పంపిణీ చేశారు. రాంనగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజస్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా చీరల పంపిణీ చేశారు. ముషీరాబాద్‌చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన సందర్భంగా వర్షంలో ఇబ్బంది పడుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా రెయిన్ కోట్ల పంపిణీ చేశారు.

చీరలు పంపిణీ చేసిన నరసింహయాదవ్



నవతెలంగాణ కంటోన్మెంట్

రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను సోమవారం ఓల్డ్ బోయిన పల్లి డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసిం హ యాదవ్‌లు కేక్‌కట్ చేసి మహిళలకు చీరల పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగుడు చిన్న బాలుకి ఎమ్మెల్యే చేతుల మీదుగా కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్ రూ.65వేల వీల్ చైర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్, బల్వంత్ రెడ్డి కర్రే జంగయ్య కర్రే లావణ్య మాక్కళ నర్సింగ్ రావు మన్నే ఉదయ్ యాదవ్ ఇర్ఫాన్‌బాయ్ హరినాథ్ పిట్ల రాజు లలిత అనురాధ బుర్రి యాదగిరి, శ్రీనివాస్, సీనియర్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ఓయూలో మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ అండ్ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకొని ఓయూలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపా ధ్యక్షులు జిల్లా నాగయ్య ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికిఉస్మానియా ఉద్యమ కెరటం, తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ హాజరొయ్యారు. అనంతరం బీఆర్‌యస్వీ, బీఆర్ ఎస్వై నాయకులు విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేసి, ఓయూ అవరణలో మొక్కలనునాటారు. విద్యార్థులకు గొడుగులను పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యాక్రమంలో రాష్ట్ర నాయకులు పల్లా ప్రవీణ్‌రెడ్డి, వల్లమల్ల కృష్ణ, పడాల సతీష్, మంద సురేష్, జంగం అవినాష్,సంగెం ఉపేందర్,శోభన్ బాబు,హరిబాబు, శిగా వెంకట్ పాల్గొన్నారు.

పోటీ పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-ఓయూ

మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఓయూలో ప్రాంగణం



లో బీఆర్ ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు ఆధ్వ ర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ. అనంతరం పలువురికి పోటీ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ మెంబెర్ బోయిల విద్యా సాగర్, బి ఆర్ ఎస్వీ రాష్ట్ర నాయ కులు శిగ వెంకటేష్, రమేష్ ముదిరాజ్,కృష్ణ, కట్టా శ్రీను, కొంపల్లి నరేష్, మేకల రవి కొమ్మనబోయిన సైదులు, పాల్గొన్నారు.



నవతెలంగాణ-ఓయూ:

రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించినట్లు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి అన్నారు. మంత్రి కేటీఆర్ ఓ ప్రత్యేక స్థానమని, మలిదశ ఉద్యమం నుంచి పుట్టుకొచ్చిన అసలుసిసలు తెలంగాణవాది ఐటీ పురపాలక మంత్రి కేటీఆర్ అన్ని డిప్యూటీ మేయర్ తెలిపారు. తార్నాక డివిజన్ లాలాపేట్‌లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతెశోభన్‌రెడ్డితో కలిసి జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు కేక్‌కట్ చేసి, పేద మహిళలకు చీరల పంపిణీ చేసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అంబల రమేష్, నాను నాయక్, శివశంకర్, శ్రీనివాస్ మెట్టుపల్లి, వెంకట్, ప్రసాద్, బెంజిల్, కృష్ణ, రాములు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని ఒక మోడల్ గా అందించిన గొప్ప నాయకుడు కేటీఆర్ : నల్లా మిథున్ ప్రసాద్



భారతదేశానికి కాదు ప్రపంచ మొత్తానికే తెలంగాణ రాష్ట్రాన్ని ఒక మోడల్‌గా అందించడం గొప్ప దార్శనికుడు ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అని బీఆర్ఎస్వీ ఓయూ ప్రధాన కార్యదర్శి నల్లా మిథున్ ప్రసాద్ అన్నారు. సోమవారం కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని ఓయూ ఎల్లమ్మ టెంపుల్‌లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చేపట్టిన మిథున్ ప్రసాద్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మంద సురేష్ బండారు వీరబాబు, ,బిఆర్ఎస్వి అధ్యక్షులు మరియు ఈసీ మెంబర్ శ్యామ్, కర్ణాకర్ రెడ్డి పాల్ మార్కిబిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకట్ , జిల్లా నాగయ్య , కర్ణాకర్ రెడ్డి , శ్యామ్ రెడ్డి, గోవిక్, అనిల్, అమ్రేష్,రాజ్ కుమార్, వెంకట్, రమేష్ పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా కేటీఆర్ మార్క్ : యాదగిరి శేఖర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

విద్యతో ఏదైనా సాధించవచ్చు అని దేశానికి మార్గదర్శకంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్ర యువశక్తికి స్ఫూర్తి, ఐటీ టెక్నాలజీ రంగాలలో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపి స్తుందని నందిని వాల్మీకి విద్యాసంస్థల అధినేత తెలంగాణ రాష్ట్ర ట్రెస్మ అధ్యక్షులు యాదగిరి శేఖర్, అన్నారు. సోమవారం యువ నాయకులు తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామా రావు జన్మదిన సందర్భంగా 60 మందికిపైగా మహిళలకు శాతవాహన లయన్స్ క్లబ్ తరఫున చీరల పంపిణీ చేసినట్లు, అలాగే జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం పురస్కరించుకొని దాదాపు 100 మందికి పైగా తల్లిదండ్రులకు పాదపూజోత్సవం నిర్వహించి కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. శాతవాహన లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షులైన శేకర్ రావు, కార్యదర్శి గుర్రం మధుసూదన్ రెడ్డి, కోశాధికారి కోటా సత్యంతో కలిసి మాట్లాడారు. ఏరుకుల సంఘం జిల్లా అధ్యక్షులు కేంసారం తిరుపతి , గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రవి నాయక్ ,సుమన్ నాయక్ , భాస్కర్ నాయక్ , పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ-అంబర్ పేట

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు అంబర్‌పేట డివిజన్ పటేల్‌నగర్‌లో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అంబర్‌పేట ఎమ్మెల్యే విచ్చేసి కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవా కార్యక్రమాలు చేసిన గజ్జెల నగేష్

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఐటీశాఖ, పురపాలకమంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ చైర్మెన్ నగేష్ కంటోన్మెంట్ నియో జకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో ఘనంగా సేవా కార్య



క్రమాలను నిర్వహించారు. ఉదయం కార్ఖానా, రెజిమెంటల్‌బజార్ ప్రాంతాలలో పారిశుధ్య సిబ్బందికి పాదరక్షలను అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు వృద్ధాశ్రమాలలో వృద్ధులకు పండ్ల పంపిణీ, మధ్యాహ్నం లాల్‌బజార్ భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి, మథర్ థెరిస్సా అనాథాశ్రమంలో దుప్పట్లు, నైటీలు, మందుల పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, రావుల సతీష్, నగేష్ యాదవ్ శ్రీను, పాల్గొన్నారు..

నవతెలంగాణ-అడిక్ మెట్



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు అడిక్‌మెట్ డివిజన్ ఈ సేవ సెంటర్ వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకులు ఎం.ఎస్ శ్రీనివాసరావు హాజరై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలలో నాయకులు అస్లం రాంపాల్, జహంగీర్, గురుదీప్ సింగ్, శివానందగౌడ్ , నేత శ్రీను, సంగీవార్, మాణిక్ ప్రభు, బషీర్, ప్రేమలత పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్సుపాస్‌లు పంపిణీ



నవతెలంగాణ-కంటోన్మెంట్

కేటీఆర్ జన్మదిన పరిష్కరించుకొని కంటోన్మెంట్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీ గణేష్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీగణేష్ సోమవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 500 మంది విద్యార్థులకు సంవత్సరం పాటు బస్సులో ఉచితంగా ప్రయాణం చేసేందుకు గాను పాసులను ఇప్పించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం శ్రీగణేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో హెడ్‌మాస్టర్ మనోహరచారీ, స్కూల్ ఇంచార్జి అనురాధ, యూసఫ్, డిపో మేనేజర్ రామ్మోహన్‌తో పాటు ఇతర ఆర్టీసీ అధికారులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు అలాగే కార్ఖానాలో మహిళలు స్వయం ఉపాధితో ఎదిగేందుకు కుట్టుమిషన్ మిషన్లను పంపిణీ చేసి మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు.



నవతెలంగాణ-బేగంపేట

నియోజకవర్గంలోని పలు బస్తీలులో కేటీఆర్ పుట్టినరోజు వేడు కలను జరుపుకున్నారు. గోషామహల్ నియోజకవర్గం ఇంచార్జ్ నందకిషోర్ వ్యాస్ బిలాల్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, అనాధా శ్రమంలో పండ్లను పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక మంలో నందకిషోర్ వ్యాస్ పూజలు పాల్గొన్నారు

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేసిన క్రిశాంక్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను డివిజన్ పరిధిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే క్రిశాంక్ ఆధ్వర్యంలో లాల్‌బజార్‌లో ఎయిడెడ్ పాఠశాలలో 1500 మంది విద్యార్థులకు ఎగ్జామ్‌ప్యాడ్‌లు, జామెట్రీ బాక్స్‌లను పంపిణీ చేశారు. అనంతరం క్రిశాంక్ సతీమణి సుహాసిని మారేడ్‌పల్లిలోని చెవిటి మూగపాఠశాల పేద పిల్లల పాఠశాలలో కేక్ కట్ చేసి, పుస్తకాలు, స్టేషనరీ కిట్‌లు పంపిణీ చేసి పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యుడు పి శ్యామ్ కుమార్‌తో పాటు ,విశ్వనాథ్, రాజిరెడ్డి, పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి : ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-అడిక్ మెట్

మహిళలు అన్ని రంగాల్లో ముందుండి సమా జా న్ని నడిపిం చాలని ముషీరా బాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సోమ వారం ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రసన్న మాధవ్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల హాజరై అప్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహా, నేత శ్రీను, గుర్దీప్ సింగ్, తదితరు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





హైదరాబాద్‌లో జోరువాన

నీటి మునిగిన లోతట్టు ప్రాంతాలు

- ఇబ్బందులు పడ్డ వాహనచోదకులు
- ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు
- రోడ్లు, రహదారులన్నీ జలమయం

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పరిధిలో వాన దంచికొట్టింది. దీంతో డివిజన్‌లో ఉన్న లోతట్టు ప్రాంతాలన్నీ జలమయ మయ్యాయి. రోడ్లు, రహదారులన్నీ వర్షపు నీటితో నిండిపోయింది. దీంతో వాహన చోదకులు కొద్దిసేపు ఇబ్బందులకు గురయ్యారు. జూబ్లీహిల్స్‌చెక్ పోస్ట్, కేబీఆర్‌పార్క్, జూబ్లీహిల్స్‌రోడ్ నంబర్ 45,10, పెద్దమ్మ తల్లి రోడ్డు, అపోలో హాస్పిటల్‌రోడ్‌లలో ట్రాఫిక్ గంటల తరబడి స్తంభించింది. పలు చోట్ల వెహికల్సును దారి మళ్లించారు. బీహెచ్ఈఎల్ చౌరస్తాలో సై తం ఫ్లైఓవర్ నిర్మా ణం కారణంగా భారీగా రద్దీ నెలకొంది. ఖైరతాబాద్ ఏరియాల్లో కూడా భారీగా ట్రాఫిక్ స్తం భించింది. విద్యుత్సౌధ, కేసీపీ, సీఈవో, నిమ్స్, పంజాగుట్ట వైపు ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొన్నాయి. పంజాగుట్ట స్మశాన వాటిక వెనకాల వద్ద వర్షానికి ఇండ్లలోకి నీళ్లు వచ్చాయి

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం, యూసుఫ్ గూడా డివిజన్‌లోని శ్రీకృష్ణ నగర్‌పూర్ణ టిఫిన్ సెంటర్ రోడ్డు పూర్తిగా వర్షం నీరు చేరి ఇళ్లలోనికి వచ్చింది. అర్ధగంటసేపు కురిసిన భారీ వర్షానికి ఇండ్లలోనికి నీరు వచ్చి స్థానికులు ఇబ్బంది పడ్డారు. విషయం తెలుసుకున్న టీహెూప్ స్వచ్ఛ ంద సంస్థ చైర్మన్ కె.ఉపేందర్‌రెడ్డి సీనియర్ రాజకీయ నాయకుడు, వెంటనే కృష్ణా నగర్ సి.బ్లాక్‌ను సందర్శించారు.

నవతెలంగాణ-బేగంపేట

రాంగోపాల్‌పేట డివిజన్‌లోని రాత్రి కురిసిన వనలకు కొన్ని ప్రాంతాలు నీట మునిగాయి. రామ్ గోపాల్పేట్ డివిజన్‌లోని నల్లగొండ ప్రాంతంలో మోకాలు వరకు వరద నీటితో నిండిపోయింది. రామ్‌గోపాల్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ చీరసుచిత్ర శ్రీకాంత్ మునిగిన ప్రాంతాలను ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలతో కలిసి వర్షం పడ్డ ప్రాంతాలను సందర్శించారు. ఎప్పటికప్పుడు అధికారులు అలర్ట్‌గా ఉండాలని ఆమె సూచించారు.

ప్రభుత్వం నుంచి మంచి ప్రోత్సాహం ఉంటుంది

బిల్డర్స్ అసోసియేషన్ వార్షికోత్సవంలో ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

పేద,మధ్యతరగతి కుటుంబాల సొంతిటి కలను నెరవేరుస్తున్న బిల్డర్లకు ప్రభుత్వం నుంచి మంచి ప్రోత్సాహం అందిస్తున్నామని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద గౌడ్, అరెకపుడి గాంధీ అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని ఓ హెూటల్‌లో గ్రేటర్‌వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ మూడో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలోకి రోజురోజుకు జనాభా పెరుగుతుందని, సాధారణ,మధ్య తరగతి ప్రజలకు కూడా సొంతిల్లు అందించే విధంగా కృషి చేయాలని సూచించారు. గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజారెడ్డి మాట్లాడుతూ హెచ్ఎండీఏ పరిధిలో నిర్మించే భవనాల్లో ధరణిలో పోర్టల్‌లో ఉన్న సాంకేతిక సమస్య వల్ల చాలా మంది బిల్డర్లు మార్టిగేజ్ సమస్యను ఎదుర్కొం టున్నారని, మంత్రి కేటీఆర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్ళడంతో ప్రత్యేక జీవోతో ఆయన పరి ష్కారం చూపార న్నారు. అసోసియేషన్ బిల్డర్లు, వినియోగదారులకు వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిర్జాదిగూడ మేయర్ జక్కావెంక ట్‌రెడ్డి, గ్రేటర్ వెస్ట్‌సిటీ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మెన్ మి ర్యాల రాఘవరావు, ప్రధాన కార్యదర్శి స్వప్న శ్రీనివాస్, కోశాధికారి రాంమోహన్‌రావు, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

డీజీపీ కార్యాలయాన్ని ముట్టడించిన కానిస్టేబుల్ అభ్యర్థులు

నవతెలంగాణ-మెహదీపట్నం

కానిస్టేబుల్ అభ్యర్థుల నోటిఫికేషన్‌లో 2022లో తీసుకువచ్చిన జీవో నెంబర్ 46ను రద్దు చేయాలని కోరుతూ కానిస్టేబుల్ అభ్యర్థులు లక్డీకాపూల్‌లోని సోమవారం డీజీపీ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం డీజీపీ ఆఫీసు ఎదుట రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులకు, కానిస్టేబుల్ అభ్యర్థులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. 2016, 2018లలో పోలీసు నియామకాలు రాష్ట్రస్థాయిలో చేపట్టారని, 2022 నోటిఫికేషన్‌లో మాత్రం ఆ పోస్టులను జిల్లాస్థాయికి కుదించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ పోస్టులను రాష్ట్రస్థాయి పోస్టులుగానే భర్తీ చేయాలన్నారు. జీవో 46 కారణంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోకే 53 శాతం పోస్టులు వెళ్తున్నాయని, దీనివల్ల మిగిలిన జిల్లాల అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నియామకాలు పాత పద్ధతిలోనే జరపాలని వారు డిమాండ్ చేస్తూ పోలీస్ అభ్యర్థులు రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగినట్లు అభ్యర్థులు తెలిపారు.

రోగి సమర్ధవంతమైన సమాచారమంతా హాస్పియోల్‌లోనే

- అందుబాటులో పేషెంట్ లాగ్-ఇన్ సదుపాయం
- వైద్యుడి వివరాలు రోగి తెలుసుకోవచ్చు
- హాస్పియోల్ లోగో ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఐటీ స్టాఫింగ్ కంపెనీ మారోలిక్స్ టెకాశీలజీస్ సొల్యూషన్స్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లకు పూర్తి పరిష్కారమైన హాస్పియోల్ (మారోలిక్స్ ఉత్పత్తి)ని ప్రారంభించింది. సోమవారం హైదరాబాద్‌లోని మరోలిక్స్ కార్పొరేట్ కారాలయంలో వైస్ ప్రెసిడెంట్ విష్ణువర్దన్ రెడ్డి, జనరల్ మేనేజర్ స్వీటీ కౌశల్, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ అభిలాష్, హెచ్ఆర్ సౌజన్య హెచ్ఆర్ ప్రియాంక హాస్పియోల్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అభిలాష్ మాట్లాడుతూ రోగి హాస్పిటల్‌లో చేరినప్పటి నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకు హాస్పిటల్ పూర్తి ఆరోగ్య సంరక్షణ పరిష్కారాన్ని అందిస్తుందని తెలిపారు. తమ హెల్త్‌చార్ సొల్యూషన్ ప్రత్యేక లక్షణం.. తాము రోగికి లాగ్ ఇన్ కూడా ఇచ్చామనీ, ఈ ఫీచర్‌తో, రోగి లాగిన్‌అయి అతను/ఆమె మెడికల్ రికార్డ్‌ను ట్రాక్ చేయవచ్చు అమె తెలిపారు. రోగి స్టేషన్ వెలుపల ఉండి, చికిత్స అవస రమైతే, అతను/ఆమె ఏదైనా వైద్యుడిని సందర్శించి వారి వైద్య చరిత్రను నిర్దిష్ట వైద్యుడికి సమర్పించి తదుపరి చికిత్సను పొందవచ్చు అని తెలిపారు.అలాగే, స్టేషన్ వెలుపల ఉన్న రోగి, అతను/ఆమె ఇప్పటికే సంప్రదింపులు జరుపుతున్న వైద్యుడ్ని సంప్రదించాలనుకుంటే, హాస్పిటల్‌లో లాగిన్ చేయడం ద్వారా వారి చరిత్రను డాక్టర్‌తో పంచుకోవచ్చు అని తెలి పారు. ఇది సాఫ్ట్‌వేర్ వినియోగదారు-స్నేహపూర్వక ఇంట ర్‌ఫేస్‌ను కలిగి ఉందని వివరించారు. సిబ్బంది శిక్షణ, స్వీక రణను సులభతరం చేస్తుందనీ, ఆధునిక హాస్పిటల్ నిర్వ హణ పద్ధతులకు సున్నితమైన పరివర్తనను అనుమతిస్తు ందని పేర్కొన్నారు. వైస్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ మాట్లాడు తూ మా హాస్పిటల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సాంప్రదాయ సాఫ్ట్‌వేర్‌ను మించి, రోగుల సంరక్షణ, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి బలమైన ప్లాట్‌ఫారమ్‌తో ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు సాధికారత కల్పిస్తుంది. రోగుల సమా చారం, వైద్య రికార్డులు, అపాయింట్‌మెంట్ షెడ్యూల్‌ను అతుకుల్లేకుండా ఏకీకృతం చేయడంతో, వైద్య నిపుణులు అత్యున్నతమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంపై దృష్టి పెట్టవచ్చు అని తెలిపారు.

పార్లమెంట్‌లో మహిళా బిల్లు పెట్టి బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

పార్లమెంట్‌లో మహిళ బిల్లు పెట్టి బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని బీసీ మహిళలకు రాజ్యాధికారం దక్కుతుందని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. జాతీయ బీసీ మహిళా సంఘం జాతీయ అధ్యక్షురాలు డా.పద్మలత అధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్-తెలంగాణ, కర్నాటక నుంచి వచ్చిన వేలాది మందితో పార్లమెంట్ వద్ద భారీ ధర్నా జరిపారు. ఈ ధర్నాకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్‌చార్జి కర్రి వేణు మాధవ్ అధ్యక్షత వహించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళ బిల్లులో బీసీ మహిళలకు జనాభా ప్రకారం సబ్-కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళ బిల్లులో బీసీ మహిళలకు ప్రాతినిధ్యం కల్పించకపోతే మహిళ బిల్లుకు సార్థకత లేదన్నారు. ఇప్పటికే మహిళ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. లోక్ సభలో కూడా పెట్టి పూర్తి చేయాలని కోరారు. ఈ ధర్నా మహిళా నాయకురాలు కే సుభాషిని , ఏలూరు విజయలక్ష్మి బీసీ యువసేన శరత్ కుమార్ బీసీ సంఘం పితాని ప్రసాదు ఎన్ఆర్ఐ తాత కృష్ణారావు శ్రీమతి భార్గవి మట్ట వీరబాబు గురుదేవ్ బి తదితరులు పాల్గొన్నారు



ఇలా చేస్తే ఆడవారికి సమస్యలే...

మారుతున్న కాలానుగుణంగా మహిళలు పురుషులతో సమానంగా ఉద్యోగాలు చేస్తున్నారు. కొందరు రాత్రిపూట కూడా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇది సాధికారతపరంగా సంతోషించదగిన విషయమే అయినప్పటికీ ఆరోగ్యపరంగా మాత్రం ప్రమాదకరం అంటున్నారు వైద్య నిపుణులు. ఆడవాళ్ల నైట్ డ్యూటీలు చేయక పోవడమే మంచిదని సూచిస్తున్నారు. పగలు ఉద్యోగాలు చేసే వారి కంటే రాత్రిళ్లు ఉద్యోగాలు చేసే మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ ఎక్కువగా వస్తున్నట్లు ఓ పరిశోధనలో వెల్లడవ్వడమే ఇందుకు కారణం...

మామూలు వెలుతురులో కాకుండా లైట్ల కాంతిలో పని చేస్తే మెదడులో విడుదలయ్యే మెలటోనిన్ విడుదల కాకపోవడం వల్ల సమస్య మొదలవుతుందట. రొమ్ము, అండాశయ క్యాన్సర్లను ప్రేరేపించే ఈస్ట్రోజన్ మోతాదు పెరగకుండా చూసుకునే ఈ హార్మోన్... మధ్యరాత్రిలో బాగా ఉత్పత్తి అవుతుందట. అది కూడా చీకటిగా ఉన్నప్పుడు. అలాంటి సమయంలో కృత్రిమ వెలుగులో పని చేయడం వల్ల ఉత్పత్తి ఆగిపోతుందట. తద్వారా క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అంతేకాదు, నైట్ డ్యూటీలు చేసే మహిళలకు పుట్టే పిల్లలు కూడా అంత ఆరోగ్యంగా ఉండటం లేదని కొన్ని పరిశోధనల్లో వెల్లడైంది. దానితో పాటు పేగుల సమస్యలు, జీర్ణక్రియ దెబ్బ తినడం వంటి మరికొన్ని సమస్యలు కూడా వచ్చినట్టు నివేదికలు చెబుతున్నాయి. ఈ విషయం మీద ఇంకా పరిశోధనలు జరుగుతున్నప్పటికీ... ఇంతవరకూ జరిపిన పరిశోధనల ఫలితాల దృష్ట్యా మహిళలు రాత్రి పూట ఉద్యోగాలు చేయకపోవడమే మంచిదటున్నారు నిపుణులు.

ఇవి పాటిస్తే...



- కాచి చల్లార్చిన నీటినే తాగాలి.
- జంక్ ఫుడ్, బయటి తిళ్ళు తినడం మానేస్తేనే ఆరోగ్యం
- ఇంటి చుట్టూ నీరు నిలువ లేకుండా చూసుకోవాలి. నీరు నిలువ ఉంటే దోమలు పెరిగి జ్వరాలు ప్రబలే అవకాశం ఎక్కువ.
- బయట నుంచి తెచ్చిన కూరగాయలు, పండ్లు తప్పనిసరిగా కడిగిన తర్వాతే తినాలి.
- క్రమంతప్పకుండా వ్యాయామాలు చేయండి.
- సాధ్యమైనంత వరకు వర్షంలో తడవకుండా ఉండండి

మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం అవసరం

విశాల గుమ్మలూరు... మొదటి నుండి తన కాళ్ళ మీద తాను నిలబడాలి అనేది ఆమె తపన. అలాగే సొంత ఊరి కోసం ఏదైనా చేయాలనే కోరిక. ఆ కోరికతోనే 'నా ఊరు విజయనగరం' పేరుతో ఓ స్వచ్ఛంధ సంస్థ స్థాపించారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించారు. అంతే కాకుండా కొన్ని స్వచ్ఛంధ సంస్థలతో కూడా కలిసి పనిచేస్తున్నారు. ఆ కార్యక్రమాలలో భాగంగా ప్లాస్టిక్ వాడవద్దు అని ప్రచారం చేసేవారు. 'ప్లాస్టిక్ వాడొద్దు అంటున్నారు, మరి ఏం వాడాలి?' అని ప్రజలు ఎదురు ప్రశ్నించేవారు. ఆ సమస్యకు పరిష్కారంగా పుట్టిందే నిసర్గ. ఆ వివరాలేంటో మనమూ తెలుసుకుందాం...



విశాలది విజయనగరం. అమ్మ సన్యాసమ్మ, గృహిణి. తండ్రి యు.ఏ నరసింహం, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల టీచర్స్ అసోసియేషన్‌కి ప్రెసిడెంట్‌గా పని చేసేవారు. ఈమెకు ఇద్దరు అన్నయ్యలు, ఒక అక్క. తండ్రిలో నాయకత్వ లక్షణాలు ఎక్కువ. వారి ప్రభావం ఆమెపై ఉండేది. మహిళలు ఎప్పుడూ తమ కాళ్ళపై తాము నిలబడాలి, ఆర్థిక స్వలంభన కలిగి ఉండాలి అంటుండే వారు. అందుకే ఆమె 'నా ఊరు విజయనగరం' పేరుతో ఓ సంస్థ ఏర్పాటు చేసి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. పెండ్లి తర్వాత హైదరాబాద్ వచ్చారు.

ప్లాస్టిక్ లేకుండా...

విశాల తమ సంస్థ నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించే వాళ్ళు. అలాగే ప్లాస్టిక్ వాడొద్దని చెప్పేవాళ్ళు. కానీ వాటి స్థానంలో ఏం వాడాలి అని ప్రజలు అడిగేవారు. అయితే అప్పట్లో నానో విన్ బాగ్స్ వుండేవి. వీటి గురించి చెబుదామా అంటే ఇవి పూర్తిగా ఎకో ఫ్రెండ్లీ కాదు. తర్వాత గుడ్డ సంచులు, పేపర్ బాగ్స్ కూడా ఉన్నాయి. కానీ ప్రజలు అప్పటికే ప్లాస్టిక్‌కి బాగా అలవాటు పడి పోయారు. ఇంకో ప్రొడక్ట్ ఏదైనా వస్తే అది ప్లాస్టిక్‌కి పూర్తి ప్రత్యామ్నాయంగా ఉండాలి. అంటే బరువు ఆపాలి, పట్టుకోవడానికి తేలికగా ఉండాలి, తడిని ఆపగలగాలి... ఇలా ఎన్నో సౌకర్యాలు ఆ వస్తువులో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్లాస్టిక్ లేకుండా ఇన్ని సౌకర్యాలున్న ప్రొడెక్ట్ కోసం ఆమె పరిశోధన మొదలు పెట్టారు. విశ్వ ప్రయత్నాలు చేసినా తర్వాత చెరుకు గడ గుజ్జు, మొక్కజొన్న గుజ్జు ద్వారా చేయబడిన గ్రాన్యూల్స్ ద్వారా బయో డి గ్రేడబుల్ బాగ్స్ చేయవచ్చు అనే విషయం గుర్తించారు.

పూర్తి స్థాయిలో అవగాహన

ప్రొడెక్ట్ అయితే దొరికింది... మరి వీటిని ఎవరు డీల్ చేస్తున్నారు, ఎక్కడ దొరుకుతాయో తెలుసు కోవాలి. అందుకే ఆ ప్రొడక్ట్స్ తయారు చేస్తున్న వారితో కొన్నాళ్ళు పనిచేసి అవగాహన తెచ్చుకున్నారు. అలాగే వీటికి మార్కెటింగ్ ఎలా ఉంది, దానిలోని మంచి, చెడులేంటి, వాటి వల్ల ఉపయోగాలు ఏంటి అనే అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకుని బ్యాంక్ లోన్ తీసుకుని 'నిసర్గ' పేరుతో వ్యాపారం ప్రారంభించారు. కుటుంబ సహకారం ఉన్నప్పటికి ఎవరిపై ఆధారపడకుండా సొంతంగా వ్యాపారం ప్రారంభించాలనుకున్నారు. అలాగే చేశారు. అయితే ఈ గ్రాన్యూల్స్ విదేశాలలో మాత్రమే దొరుకుతాయి. ఈమె బొంబాయిలోని ఒక డీలర్ ద్వారా తెప్పించుకున్నారు.





కుటుంబ సహకారంతో...

నిసర్గ అంటే ప్రకృతి అని అర్థం. ఇది సంస్కృత పదం. నిసర్గ బ్రాండ్‌ని ఇంకా విస్తరించేందుకు విశాల ప్రయత్నిస్తూ ఉన్నారు. తన సంస్థను 'నిసర్గ గ్రూప్ ఆఫ్ కంపనీస్'గా చేయలనేదే ఆమె సంకల్పం. తన భర్త ప్రసాద్ రావు కూడా ఎంతో తోడ్పాటు అందిస్తుంటారు. ఒక్కొక్క సారి వ్యాపార రీత్యా ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు వాళ్ళ అమ్మాయి హాశిత కూడా ఆమెకు ధైర్యం చెబుతుంది. తన గురించి ఆలోచించ వద్దని, వ్యాపార పనులు అన్ని ప్రశాంతంగా పూర్తి చేసుకుని రమ్మని అంటుంది. భర్త వ్యాపారంలో పూర్తి సహకారం అందిచడం కాక, కుటుంబ బాధ్యతలు కూడా చూస్తుంటారు. తన భార్య వ్యాపారంలో రాణించేందుకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నారు.

ఒకరిపై ఆధారపడొద్దు

ప్రస్తుతం వీరి దగ్గర మిషనరీ నడపటానికి మహిళలు ఎవరూ లేరు. పురుషులే వున్నారు. దీనిపై మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నారు. 'మేము తయారు చేస్తున్న ప్రొడక్ట్ నూటికి నూరు శాతం బయో డీ గ్రేడబుల్. దీని మీద చాలా పరిశోధనలు జరిగాయి. నీటిలో కానీ, మట్టిలో కానీ ఆరు నెలల్లో పూర్తిగా కలిసిపోతాయి. మేము కూడా మా ప్రొడక్ట్‌ని టెస్ట్ చేసిన తర్వాత సిపెట్ అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ ద్వారా లైసెన్సు, సర్టిఫికేట్ పొందాము. మహిళలు ఒకరిపై ఆధారపడి బతక కూడదు. ప్రతి మహిళకు ఆర్థిక స్వాతంత్ర్యం తప్పక ఉండాలి. మహిళలు సాధించలేనిదంటూ ఏది లేదు. వాస్తవానికి పురుషుల కంటే ఎక్కువ కష్ట పడగలరు. తమ సత్తా ఏమిటో చాటగలరు. అందుకే మహిళలు ఎప్పుడూ తమని తాము ఎప్పుడు తక్కువగా అంచనా వేసుకోకూడదు' అంటూ విశాల తన మాటలు ముగించారు.

\- పాలపర్తి సంధ్యారాణి

గర్వంగా ఫీల్ అవుతున్నా

మొదటిసారి నేను ఫ్యాక్టరీ పెడతాను అని ఇంట్లో చెప్తే ఏదో సరదాకి అనుకున్నారు. ఎప్పుడైతే బ్యాంక్ నుండి లోన్ కన్ఫామ్ అయిందో అప్పుడు అందరికి అర్థమయింది. నేను ఫ్యాక్టరీ గురించి చెప్పింది సరదాకి కాదని. చాలా సీరియస్‌గానే ప్రయత్నాలు చేశానని. నా గురించి నేను చాలా గర్వంగా ఫీల్ అవుతాను. ఎందుకంటే ఓ సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి, వివాహానంతరం హైదారాబాద్ వచ్చాను. అలాంటి నేను అనుకోకుండా వ్యాపార రంగంలోకి వచ్చాను. కొందరికైనా ఉపాధి కల్పిస్తూ, విజయవంతమైన వ్యాపారవేత్తగా పేరు తెచ్చుకున్నాను. ఇది నాకే ఆశ్చర్యకరమైన విషయం. ఒక విధంగా చెప్పాలంటే నన్ను నేను తీర్చిదిద్దుకున్నాను. ఆర్డర్లు ఎక్కువగా ఉన్నప్పుడు నిద్ర మానుకుని పనిచేసిన రోజులు ఎన్నో ఉన్నాయి. క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదు. కస్టమర్‌ని సంతృప్తి పరచడమే మాకు ముఖ్యం.



వీఆర్ఏల క్రమబద్ధీకరణ జీవో జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సూపర్ న్యూమరీ పోస్టుల్లో వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తూ సీఎం కేసీఆర్ ఆదేశాలకు మేరకు జీవో నెంబర్ 81ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమార్ సోమవారం జారీ చేశారు. జీవో కాపీని సీఎం కేసీఆర్ తన చేతుల మీదుగా వీఆర్ఏ జేఏసీ నేతలకు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ..ఫ్యూడల్ వ్యవస్థకు అవశేషంగా, ప్రజాకంటకంగా వీఆర్ఏ వ్యవస్థ కొనసాగిందన్నారు. గ్రామాల్లో తరతరాలుగా, అతి తక్కువ జీతంతో రైతుల కల్లాల దగ్గర దానం అడుక్కునే పద్ధతిలో ఎన్నో తరాలుగా వీరంతా పనిచేస్తూ వచ్చారని వివరించారు. తమ రాష్ట్రంలో కూడా వీఆర్ఏలు చాలా తక్కువ జీతంతోని పనిచేస్తున్నారని మహారాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు తెలిపారన్నారు. వీఆర్ఏల క్రమబద్ధీకరణను వారంతా అభినందిస్తున్నారన్నారు. కొత్త ఉద్యోగాలు చేపట్టనున్న వీఆర్ఏలందరికీ సీఎం శుభాభినందనలు తెలిపారు. పదో తరగతి వరకు అర్హత కలిగిన వారు 10,317 మంది నీటిపారుదల, మిషన్ భగీరథ విభాగాల్లో పనిచేస్తారనీ, ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన 2,761 మంది రికార్డు అసిస్టెంట్ హెూదాతో, డిగ్రీ ఆపై విద్యార్హత కలిగిన 3,680 మంది జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తారని స్పష్టం చేశారు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఈ పోస్టులకు అప్రూవల్ ఇచ్చిందని తెలిపారు. 61 ఏండ్లు దాటిన 3,797 మంది వీఆర్ఏలకు వారు ఇంత కాలం సమాజానికి చేసిన సేవకు గాను, మానవీయ కోణంలో ఆలోచించి, వారు కొనసాగుతున్న క్వాలిఫికేషన్ తోనే మరో కేటగిరీలో వారి పిల్లలకు ఉద్యోగాలిస్తామని సీఎం స్పష్టం చేశారు. వీఆర్ఎల జేఏసీ ఎంత తొందరగా లిస్ట్ ఇస్తే అంత తొందరగా వారికి ఆర్డర్ ఇస్తామనీ, ఈ ఆర్డర్‌లోనే ఆ విషయాలను పొందుపరిచామని తెలిపారు. "వారు వారి పిల్లలను తీసుకొని వస్తే వారి విద్యార్హతలను బట్టి ప్రభుత్వం తదుపరి చర్యలు చేపడుతుంది. వీఆర్ఏ లు ఇక నుంచి పే స్కేల్ ఉద్యోగులు" అని సీఎం ప్రకటించారు. ఆయా శాఖల్లో మంచి పేరు తెచ్చుకోవాలని, ఇంకా చదివి ప్రమోషన్లు కూడా తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఉత్తర్వులిస్తే బాగుంటుందని భావించి సీఎస్ శాంతి కుమారి, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ రోజే ఉత్తర్వులు వచ్చే విధంగా కృషి చేశారన్నారు. ఈ ప్రక్రియలో ఎలాంటి లీగల్ సమస్యలు తలెత్తకుండా జీవోను రూపొందించినందుకు వారికి సీఎం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీఎస్ శాంతి కుమారితోపాటు మంత్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్, నిరంజన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, సీసీఎల్ఏ నవీన్‌మిట్టల్, ఉన్నతాధికారులు, వీఆర్ఏ జేఏసీ చైర్మెన్ రాజయ్య, కో చైర్మన్ రమేశ్ బహదూర్, సెక్రటరీ జనరల్ దాదేమియా, కో కన్వీనర్లు షేక్ రఫీ, వంగూరు రాములు, మాధవ నాయుడు, వెంకటేశ్ యాదవ్, గోవింద్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

30న కొల్లాపూర్‌లో భారీ బహిరంగసభ

(మొదటిపేజీ తరువాయి)

కేటాయించాలని ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌లో నిర్ణయం తీసుకోవడాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్ స్వాగతించారు. రాష్ట్రంలో 40 స్థానాలను వెంటనే గుర్తించి ప్రకటిస్తే సర్దుకుని ఐక్యంగా ముందుకెళ్తామని తెలిపారు. ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.

మణిపూర్ వెనుక కుట్ర కోణంపై29న సమావేశం...

మణిపూర్ ఘటనల వెనుక కుట్ర కోణంపై సమావేశం నిర్వహించనున్నట్టు ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లయ్య నాయక్ తెలిపారు. ఈ నెల 29న మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు హైదరాబాద్ ప్రకాశం హాలులో జరిగే ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క హాజరవుతారని వెల్లడించారు.

మైనార్టీ బంధు కాంగ్రెస్ ప్రభుత్వమే....

మైనార్టీలకు నిజమైన బంధువు కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ కన్వీనర్ షబ్బీర్ అలీ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీఆర్ఎస్ ప్రకటించిన మైనార్టీల బంధు అబద్దమని విమర్శించారు. 2015-16లో 1.53 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకుంటే వాటిని మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ బుట్టదాఖలు చేసిందనీ, ఏడేండ్ల తర్వాత 2.20 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే మళ్లీ అదే పరిస్థితి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీలకు కేవలం రూ.50 కోట్లు కేటాయిస్తే కాంగ్రెస్ నిరసన తెలిపిందనీ, దీంతో మరో రూ.70 కోట్లు అదనంగా చేర్చారనీ, అందులోనూ ఒక్క రూపాయి లబ్ది చేయలేదని తెలిపారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే మైనార్టీ బంధు వంద శాతం సబ్సిడీ పథకాన్ని ముందుకు తెచ్చారని చెప్పారు. ఈ పథకం కేవలం బీఆర్ఎస్, ఎంఐఎం మైనార్టీల ఓట్లు దండుకునేందుకేనని విమర్శించారు.

మోడీ.. మౌనమేల!

(మొదటిపేజీ తరువాయి)

మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. మణిపూర్‌పై ప్రధాని సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే ఆప్ రాజ్యసభ పక్షనేత సంజయ్ సింగ్‌ను సస్పెండ్ చేస్తూ సభా నాయకుడు, కేంద్ర మంత్రి పియూశ్ గోయల్ తీర్మానం ప్రవేశపెట్టారు. చైర్మన్ ధన్కర్ తీర్మానాన్ని మూజువాణి ఓటుతో ఆమోదించారు. సమావేశాలు జరిగే అన్ని రోజులూ సంజయ్ సింగ్ ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించి, సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నారాయణ్ సింగ్, సంజయ్ సింగ్ సస్పెన్షన్ ప్రస్తావించి, 27 సెకెన్లలో సభను సాయంత్రం 3 గంటల వరకు వాయిదా వేశారు. తరువాత ప్రారంభమైన సభలో సంజయ్ సింగ్‌ను సభ నుంచి వెళ్లిపోవాలని డిప్యూటీ చైర్మెన్ నారాయణ్ సింగ్ కోరారు. ఆయన వెళ్లకపోయే సరికి సభను మంగళవారానికి వాయిదా వేశారు.

పార్లమెంట్‌లో ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

భారత్, సేవ్ మణిపూర్, సేవ్ మణిపూర్ ఉమెన్స్, మణిపూర్‌పై ప్రధాని ప్రకటన చేయాలని ఇండియా డిమాండ్ చేస్తుంది' అని రాసి ఉన్న ప్లకార్డులు, బ్యానర్‌లు పట్టుకుని నినాదాలు చేశారు. ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ 'పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు ప్రధానమంత్రి సభ వెలుపల మాట్లాడటం సిగ్గుచేటు.

మణిపూర్ హింసపై పార్లమెంట్ లోపల సమగ్ర ప్రకటన చేయడం ఆయన బాధ్యత' అని అన్నారు. మణిపూర్‌లో పరిస్థితిపై ప్రధాని ప్రకటన చేయాలని రాజ్యసభ చైర్మెన్, లోక్‌సభ స్పీకర్‌ను అభ్యర్థిస్తున్నామ న్నారు. ఇదే సమయంలో 'రూల్ 267 కింద చర్చ జరగాలని మేము కోరుకుంటున్నాం. కానీ మోడీ ప్రభుత్వం రూల్ 167 కింద అరగంట పాటు స్వల్పకాలిక చర్చను కోరుతోంది. మేము రూల్ 267 ప్రకారం ఓటింగ్ కూడా ఉండాలనుకుంటున్నాం' అని పేర్కొన్నారు. మణిపూర్‌పై రాజ్యాంగ బాధ్యత, జవాబుదారీ తనం నుండి మోడీ ప్రభుత్వం, బీజేపీ పారిపోలేవని ఖర్గే అన్నారు.

"మేం చర్చకు సిద్ధంగా ఉన్నాం. 140 కోట్ల మంది ప్రజల నాయకుడు ప్రజా ప్రతినిధులు కూర్చునే పార్లమెంటులో ప్రకటన చేయాలి" అని డిమాండ్ చేశారు. ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే మాట్లాడుతూ "ఇది మహిళలకు సంబంధించినది. రాష్ట్రాల మధ్య పోటీ కాదు. ఏ రాష్ట్రంలోనైనా ఇలాంటివి జరగడం తప్పు" అని అన్నారు. మణిపూర్ గురించి అంతర్జాతీయంగా చర్చ జరుగుతున్నా మన దేశంలో చర్చ లేదని, ఇంతకంటే ఏం చెప్పను.. ఇది సిగ్గుచేటని ఎస్పీ ఎంపీ జయా బచ్చన్ అన్నారు.

ఇండియా ఫర్ మణిపూర్

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టారు. అనంతరం కొద్దిసేపటికే సభ 12 గంటలకు వాయిదా పడింది. అనంతర ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే డిఎన్ఏ టెక్నాలజీ రెగ్యులేషన్ బిల్లును కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఉపసంహరించుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి మనసుఖ్ మాండవీయా నేషనల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ కమిషన్ బిల్లు, నేషనల్ డెంటల్ కమిషన్ బిల్లు, కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ రాజ్యాంగం (షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్ (సవరణ) బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం ప్యానెల్ స్పీకర్ రాజేంద్ర అగర్వాల్ సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభ నిమిషంలోనే మధ్యాహ్నం 230 గంటలకు వాయిదా పడింది. అనంతరం ప్రారంభమైన సభలో స్పీకర్ ఓం బిర్లా కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు. మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చర్చ సజావుగా జరిగేలా సహకరించాలని ప్రతిపక్షాలకు అమిత్ షా విజ్ఞప్తి చేశారు. "మణిపూర్ అంశంపై చర్చించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. ప్రతిపక్షాలు చర్చకు ఎందుకు సుముఖంగా లేరో అర్థం కావడం లేదు. ముందు సభలో చర్చను జరగనీయండి. అత్యంత సున్నితమైన ఈ అంశంలో వాస్తవం ఏమిటనేది దేశ ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది" అని అమిత్‌షా అన్నారు. మణిపూర్‌లో హింసాకాండపై పార్లమెంటులో ప్రతిష్టంభనపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలుసుకున్న అనంతరం అమిత్ షా ఈ ప్రకటన చేశారు.

సమాఖ్యపై దాడి

- పార్లమెంటులో చర్చకు ఇష్టపడడం లేదు
- బీజేపీ ఓడితేనే రాష్ట్రాల హక్కులకు రక్షణ

మదురై : మణిపూర్‌లో చెలరేగిన హింస సమాఖ్య పైన, దేశ భిన్నత్వం పైన జరిగిన దాడిగా సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అభివర్ణించారు. దేశ లౌకిక ప్రజాస్వామ్య రిపబ్లిక్‌ను ఫాసిస్టు హిందూత్వ రాష్ట్రంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ ఈ హింసాకాండకు ఆజ్యం పోసిందని ఆయన విమర్శించారు. రాష్ట్రాల హక్కుల పరిరక్షణపై ఆదివారం మదురైలో జరిగిన బహిరంగసభలో ఏచూరి ప్రసంగిస్తూ భాషలు, సంస్కృతులు, మతాలు వంటి వైవిధ్యాలను పరిరక్షించేందుకే స్వాతంత్ర్య పోరాటం జరిగిందని గుర్తు చేశారు. అయితే బీజేపీ మాత్రం ప్రజలు అనుసరిస్తున్న మతాలను బట్టి దేశాన్ని నిర్వచించాలని చూస్తోందని మండిపడ్డారు. భారతదేశాన్ని వైవిధ్యాలను ప్రతిబింబించే రాష్ట్రాల సమూహంగా రాజ్యాంగం నిర్వచించిందని చెప్పారు. లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సమానత్వం, సామాజిక న్యాయం, సమాఖ్య స్ఫూర్తి వంటి ప్రాథమిక రాజ్యాంగ మూలస్తంభాలపై అన్ని వైపుల నుండీ దాడి జరుగుతోందని ఏచూరి ఆందోళన వ్యక్తం చేశారు. దళితులు, గిరిజనులు, మహిళలపై దాడులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. మణిపూర్ హింసపై పార్లమెంటులో చర్చించేందుకు ప్రధాని మోడీ నిరాకరిస్తున్నారని విమర్శించారు. పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీతో ప్రధాని మోడీకి ఉన్న సంబంధాలపై ప్రభుత్వం చర్చకు అనుమతించకపోవడంతో గత పార్లమెంట్ సమావేశాలకు ఆటంకం కలిగిందని తెలిపారు. పార్లమెంటు సరిగా పనిచేయకూడదని, తాను జవాబుదారీగా ఉండాల్సిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు.

సంబంధిత రాష్ట్రాలతో చర్చించకుండా నూతన విద్యా విధానం, నూతన వ్యవసాయ చట్టాలను పార్లమెంటులో ప్రవేశపెట్టడం ద్వారా రాజ్యాంగంలోని రాష్ట్రాల హక్కులపై కేంద్రం దాడి చేస్తోందని ఏచూరి అన్నారు. కేంద్ర ఆదాయంలో 42% రాష్ట్రాలకు పంపిణీ చేయాలని రాజ్యాంగం నిర్దేశించినప్పటికీ గత సంవత్సరం పన్నులలో కేవలం 30.4% మాత్రమే ఇచ్చిందని చెప్పారు. ఇరవై రెండు ఇతర భాషలను గుర్తించకుండా ప్రజలపై హిందీని రుద్దాలని కేంద్రం ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. ఇది హిందుత్వ సంస్కృతిని రుద్దడానికి జరుగుతున్న ప్రయత్నమేనని చెప్పారు.

దేశానికి పునాదులైన రాష్ట్రాల హక్కులను పరిరక్షించేందుకే నేడు పోరాటం సాగిస్తున్నామని ఏచూరి అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీని ఓడించడం ద్వారా మాత్రమే అది సాధ్యపడుతుందని ఆయన చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కింద ప్రతిపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయలేకపోతున్నాయని డీఎంకే ఎంపీ తిరుచి ఎస్ శివ తెలిపారు. కేంద్రంలో ఏకీకృత ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలలో బీజేపీ ఓటమి తర్వాత విద్యను తిరిగి రాష్ట్రాల జాబితాలో చేరుస్తామని, నీట్, నెక్స్ట్ వంటి పరీక్షల నుండి విద్యార్థులను కాపాడతామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి కె.బాలకృష్ణన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఆర్.ముతరసన్, కాంగ్రెస్ నేత సుదర్శన్ నాచియప్పన్, వీసీకే నాయకుడు తోల్ తిరుమవలవన్, ఎండీఎంకే మాజీ ఎంపీ ఎ.రవిచంద్రన్ తదితరులు ప్రసంగించారు.


బీజేపీ ప్రోద్బలంతోనే మణిపూర్ మంటలు

(మొదటిపేజీ తరువాయి)

కేవీపీఎస్ రాష్ట్ర కార్యాలయంలో సామాజిక విప్లవ కవి గుర్రం జాషువా 53వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల మూలంగా ప్రపంచ దేశాల ముందు భారత్ తలదించుకోవాల్సి వస్తున్నదనీ, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత అని చెప్పారు. మనువాద సిద్ధాంతాన్ని తలకెక్కించుకున్న సంఘపరివార్ శక్తులు దేశంలో విద్వేషాలు రెచ్చగొడుతున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల మధ్య అనైక్యతను సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని బీజేపీ చూస్తున్నదని తెలిపారు. అది అనుసరిస్తున్న విధానాల వల్ల మానవ మారణ హోమం జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే మణిపూర్ సీఎం రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జాషువా మనువాదంపై గొప్ప సాహిత్య ఉద్యమం నడిపారని గుర్తు చేశారు. కులం వివక్ష , అణిచివేత, సామాజిక రుగ్మతలపై తన కవిత్వంతో ప్రతిఘటించాడని తెలిపారు. ఆయన స్ఫూర్తితో మనువాదంపై మహోద్యమాలు నిర్మించాల్సిన ఆవశ్యకత పెరిగిందని చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ గుళ్లోకి దళితులను ఎందుకు రానివ్వరని జాషువా ప్రశ్నించారని గుర్తు చేశారు. దాన్నుండి పుట్టుకొచ్చిందే 'గబ్బిలం' అని తెలిపారు. జాషువా సాహిత్య ప్రపంచంలో ఎప్పటికీ మెరిసే ఒక వేగుచుక్క అని కొనియాడారు. కులం మతం దేశం అభివద్ధికి ఆటంకాలని ఆనాడే ఆయన గ్రహించి సాహిత్య ఉద్యమన్ని నడిపారని తెలిపారు. కుల వివక్ష రూపం మారిందని గుర్తుచేశారు. దానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించటమే జాషువాకు నిజమైన నివాళని తెలిపారు. ఎస్ఎఫ్ఐ, ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శిలు టీ నాగరాజు, ఎం అడివయ్య మాట్లాడుతూ జాషువా సాహిత్యాన్ని నేటి విద్యార్థి, యువత చదవాలని సూచించారు. ఆయన స్ఫూర్తితో కుల, మతోన్మాదాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని కోరారు.కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్, ఐద్వా మేడ్చల్ జిల్లా కార్యదర్శి మద్దెల వినోద, శశికళ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

రెడ్ అలర్ట్..

(మొదటిపేజీ తరువాయి)



7.6 సెంటీమీటర్ల వర్షపాతం, సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం ముకుందాపురంలో 7.15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సూర్యాపేట, రంగారెడ్డి, మంచిర్యాల, హైదరాబాద్, ఖమ్మం, పెద్దపల్లి, మహబూబాబాద్, పెద్దపల్లి, ఖమ్మం జిల్లాలోల పలు చోట్ల భారీ వర్షం పడింది.

25.7.2023

రెడ్ అలర్ట్ : మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ (భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం)

ఆరెంజ్ అలర్ట్ : నల్లగొండ, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట(భారీ నుంచి అతి భారీ వర్షాలు)

26.7.2023

రెడ్ అలర్ట్ : ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్ (భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం)

ఆరెంజ్ అలర్ట్ : భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జనగాం, కామారెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి, ఆదిలాబాద్, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి (భారీ నుంచి అతి భారీ వర్షాలు)

27.7.2023

రెడ్ అలర్ట్ : రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి (భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు)

ఆరెంజ్ అలర్ట్ : నల్లగొండ, సూర్యాపేట, మంచిర్యాల, నిర్మల్, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్‌నగర్ (భారీ నుంచి అతి భారీ వర్షాలు)



కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా.. ఉత్సాహపూరితంగా ట్రై క్రీడా వేడుకలు



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రాష్ట్ర మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం హైదరాబాద్‌లో అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ(సాట్స్) ఆధ్వర్యంలో 'తెలంగాణ ట్రై క్రీడా వేడుకల'ను ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. నెక్లెస్ రోడ్ నీరాకేఫ్ వద్ద సైక్లింగ్ పోటీలను శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు సాట్స్ చైర్మెన్ ఆంజనేయగౌడ్ జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ పోటీల్లో వయసుతో సంబంధం లేకుండా సైక్లిస్టులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీనివాస్‌గౌడ్, పలువురు కార్పొరేషన్ల చైర్మెన్లు సరదాగా సైకిల్ పై సవారీ చేసి ఆకట్టుకున్నారు. వీటితో పాటు ఇందిరాపార్క్‌లోని వెలోడ్రమ్‌లో స్కేటింగ్ పోటీలను ప్రారంభించారు. పోటీల్లో పాల్గొనేందుకు వందల సంఖ్యలో యువ స్కేటర్లతో పాటు వారి తల్లిదండ్రులు రావడంతో ఆయా పరిసరాల్లో సందడి నెలకొన్నది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 'సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న మంత్రి కేటీఆర్ పుట్టిన రోజున క్రీడా పోటీలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. దశాబ్ద కాలం నుంచి రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు తగిన ప్రాధాన్యం కల్పిస్తూ వస్తున్నదని పేర్కొన్నారు. నియోజకవర్గాల్లో స్టేడియాల నిర్మాణం, జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పతకాలు సాధించిన వారికి విలువైన ఇండ్ల స్థలాలు, నగదు ప్రోత్సాహకాలు అందిస్తోందని వివరించారు. క్రీడాభివృద్ధిలో మంత్రి కేటీఆర్ సహకారం, ప్రోత్సాహం ఎంతో ఉందని తెలిపారు. మరోవైపు యూసుఫ్‌గూడ ఇండోర్ స్టేడియంలో రెజ్లింగ్ పోటీలను సాట్స్ చైర్మెన్ ఆంజనేయగౌడ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'సాట్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న సైక్లింగ్, స్కేటింగ్, రెజ్లింగ్ పోటీలకు ఆటగాళ్ల నుంచి భారీ స్పందన వస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలు సంస్థల చైర్మెన్లు, క్రీడా సంఘాల ప్రతినిధులు, సాట్స్ అధికారులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆసియాకప్‌లో ఆ కల నెరవేరేనా!

15రోజుల వ్యవధిలో పాక్‌తో మూడుసార్లు?

ముంబయి: క్రికెట్ అభిమానులను ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మ్యాచుల్లో భారత్–పాకిస్తన్ జట్ల మధ్య జరిగే సంగ్రామం ఒకటి. ఇది ఉత్కంఠ ఏ క్రీడాంశంలో ఉన్నా.. క్రికెట్‌కు ఉండే మజానే వేరు. ఈ రెండు టీమ్స్ మధ్య జరిగే మ్యాచులకు వచ్చే వ్యూయర్‌షిప్, ప్రేక్షకుల సంఖ్య చూస్తేనే ఈ విషయం స్పష్టం అవుతుంది. ఈ మ్యాచులకు వ్యూయర్‌షిప్ రికార్డులన్నీ బద్దలైపోతూ ఉంటాయి. అయితే రెండు దేశాల మధ్య సత్సంబంధాలు లేకపోవడంతో ఈ రెండు టీమ్స్ తలపడటం చాలా అరుదుగానే జరుగుతోంది. అయితే ఇలా రేర్‌గా ఈ మ్యాచులు జరగడం వల్ల వీటిపై హైప్ కూడా అదే రేంజ్‌లో పెరుగుతోంది. ఎప్పుడో ఒకసారి మాత్రమే జరిగే ఈ మ్యాచులను మిస్ అవడానికి ఫ్యాన్స్ ఏమాత్రం ఇష్టపడటం లేదు. అలాంటి ఫ్యాన్స్ అందరికీ ఈ ఏడాది మంచి బంపరాఫర్ తగిలినట్లే. ఎందుకంటే ఈ ఏడాది కేవలం పదిహేను రోజుల వ్యవధిలోనే ఈ రెండు జట్లు మూడు సార్లు తలపడే అవకాశం ఉంది. ఈ మ్యాచులు కూడా ప్రపంచ కప్‌కు ముందే జరగడం గమనార్హం. ఆగస్టు 30నుంచి ఆసియా కప్ మొదలుకానుంది. ఈ టోర్నీలో భారత్, పాకిస్తాన్ రెండు టీమ్స్ కూడా ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 2న శ్రీలంకలోని క్యాండీ మైదానంలో భారత్–పాకిస్తాన్ జట్ల మధ్య తొలి లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఇక ఈ గ్రూప్‌లో ఉన్న మరో జట్టు నేపాల్. కాబట్టి భారత్, పాకిస్తాన్ టాప్–2లో నిలవడం ఖాయం. అందువల్ల ఈ రెండు జట్లు మరోసారి సూపర్–4 దశలో ఢీకొట్టడం కూడా గ్యారంటీనే. అంతేకాదు, ప్రస్తుతం అన్ని టీమ్స్ ఫామ్ చూసుకుంటే సూపర్–4 దశలో కూడా భారత్, పాకిస్తాన్ టాప్‌లో నిలిచే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఎందుకంటే బంగ్లాదేశ్, శ్రీలంక జట్లు ప్రస్తుతం ఫామ్‌లో లేవు. గ్రూప్–బిలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్ వచ్చినా ఈ రెండు జట్లకు ఢోకా లేదు. అంటే సూపర్–4లో కూడా భారత్, పాకిస్తాన్ టాప్ టీమ్స్‌గా నిలవొచ్చు. అప్పుడు ఈ రెండు టీమ్స్ ఫైనల్‌లో ట్రోఫీ కోసం మరోసారి తలపడతాయి.

సౌత్ గెలుపుపై నీళ్లు

నార్త్‌జోన్‌తో దేవధర్ ట్రోఫీ

పాండిచేరి: 48వ దేవధర్ ట్రోఫీ లిస్ట్–ఏ వన్డే టోర్నమెంట్‌లో సౌత్–నార్త్‌జోన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ రద్దు కాగా.. ఇతర మ్యాచుల్లో నార్త్, ఈస్ట్‌జోన్ జట్లు విజయం సాధించాయి. క్యాప్ సేహం గ్రౌండ్‌లో సోమవారం జరిగిన మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సౌత్‌జోన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 303పరుగులు చేసింది. ఓపెనర్లు రోహన్(70), కెప్టెన్ మయాంక్ అగర్వాల్(64)కి తోడు నారయణ్ జగదీశన్(72) అర్ధసెంచరీలతో రాణించారు. రికీ బుయ్(31), అరుణ్ కార్తీక్(21) ఫర్వాలేదనిపించారు. నార్త్‌జోన్ బౌలర్లు మార్కండే, రిషీ ధావన్‌కు రెండేసి, సందీప్, యాదవ్, నితీశ్ రాణా, ధగర్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నార్త్‌జోన్ జట్టు 19ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 55పరుగులు చేసిన అనంతరం భారీ వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోయింది.

దీంతో మ్యాచ్‌ను అర్ధాంతరంగా నిలిపివేసి ఇరుజట్లకు చెరోపాయింట్ కేటాయించారు. క్యాప్ గ్రౌండ్–2లో జరిగిన రెండో మ్యాచ్‌లో వెస్ట్‌జోన్ జట్టు 9వికెట్ల తేడాతో నార్త్–ఈస్ట్–జోన్ జట్టుపై విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన నార్త్–ఈస్ట్–జోన్ జట్టు 47ఓవర్లలో 207పరుగులకు కుప్పకూలింది. ఇమిపతి(38), కిషాంగ్బామ్(30) టాప్‌స్కోరర్స్. నగ్వాస్వల్లాకు మూడు, శివమ్ దూబే, ములానీకి రెండేసి వికెట్లు దక్కాయి. ఆ లక్ష్యాన్ని వెస్ట్‌జోన్ జట్టు 25.1ఓవర్లలో హర్విక్ దేశాయ్(85)వికెట్ కోల్పోయి ఛేదించింది. ప్రియాంక్ పంచల్(99నాటౌట్) సెంచరీకి చేరువలో ఉండగా మ్యాచ్ ముగిసింది.క్యాప్–3లో జరిగిన మరో మ్యాచ్‌లో ఈస్ట్‌జోన్ జట్టు 6వికెట్ల తేడాతో సెంట్రల్‌జోన్‌పై గెలిచింది. సెంట్రల్ జోన్ జట్టు 50ఓవర్లలో 207పరుగులకు ఆలౌట్ కాగా.. ఈస్ట్‌జోన్ జట్టు 46.1ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 208పరుగులు చేసి గెలిచింది. బుధవారం జరిగే రెండో లీగ్ మ్యాచ్‌లలో నార్త్ జోన్ జట్టు సెంట్రల్‌జోన్‌తో, వెస్ట్‌జోన్ జట్టు సౌత్‌జోన్‌తో, ఈస్ట్‌జోన్ జట్టు నార్త్–ఈస్ట్–జోన్ జట్లతో తలపడనున్నాయి.



ఆకలి కేకలు

మణిపూర్ శిబిరాలలో అరకొరగానే ఆహారం

- సరఫరాలను దోచుకుంటున్న మైతీలు
- కొండెక్కి కూర్చున్న నిత్యావసరాల ధరలు

ఇంఫాల్ : అది కుకీల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న చురాచాంద్‌పూర్‌లోని ఓ సహాయ శిబిరం. ఏడు నెలల గర్భిణి తెతియమ్ చిందరవందరగా పడి ఉన్న పాత బట్టల మధ్య ఓ హాలులో కూర్చొని ఉంది. ఆమె స్వగ్రామమైన సుగ్నూ మే 27న హింసాకాండలో అగ్నికి ఆహుతైంది. అప్పటి నుండీ తెతియమ్ ఈ శిబిరంలోనే కాలం గడుపుతోంది. అత్యవసర మందుల కోసం రోజూ యంగ్ వైపై అసోసియేషన్ నడుపుతున్న సహాయ కేంద్రానికి వెళుతోంది. కానీ ఆమె ఆశలు అడియాసలే అవుతున్నాయి. సహాయ శిబిరాలలో ఆహారం పరిమితంగానే అందుతోంది. రోజుకు రెండు పూటలా అన్నం, పప్పు ఇస్తున్నారు. దానితోనే కడుపు నింపుకోవాల్సి వస్తోంది. పౌష్టికాహారం లభించక, మందులు దొరకక నానా ఇబ్బందులు పడుతున్న తెతియమ్ తన కడుపులో బిడ్డ పరిస్థితి ఏమవుతుందోనని అల్లాడుతోంది. ఎలాంటి ఇబ్బంది లేకుండా సుఖ ప్రసవం కావాలని వెయ్యి దేవుళ్లకు మొక్కుకుంటోంది. ఇది ఒక్క తెరియమ్ కథే కాదు... ఏ సహాయ శిబిరంలో చూసినా ఆమె లాంటి వారు కన్పిస్తూనే ఉంటారు. మణిపూర్‌లో ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయాందోళనలతో సహాయ శిబిరాలలో తలదాచుకుంటున్న కుకీల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. రేషన్ సరుకులు తెచ్చుకోవడం కూడా గగనమవుతోంది. చురాచాంద్‌పూర్, తెంగ్‌నౌపాల్ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఏ సహాయ శిబిరాన్ని దర్శించినా కన్నీటి గాథలు, ఆకలి కేకలు విన్పిస్తున్నాయి.

కొండ ప్రాంతాలలో దుర్భర జీవనం

నిరాశ్రయులైన ప్రజల కోసం చుర్‌చాంద్‌పూర్‌లో 105 సహాయ శిబిరాలు ఏర్పాటు చేశారు. రేషన్, ఇతర ప్రభుత్వ సహాయాలు పొందేందుకు బాధితులు అష్టకష్టాలు పడుతున్నారు. శిబిరాలలో వారికి భోజనం మాత్రమే దొరుకుతోంది. శిబిరాలలో తల దాచుకుంటున్న కుకీలకు ఆహారం, ఇతర నిత్యావసరాలు రవాణా కాకుండా మైతీలు అడ్డంకులు సృష్టిస్తున్నారని భద్రతా సిబ్బంది తెలిపారు. తాము నిత్యావసరాల సరఫరాలను అడ్డుకుంటున్న విషయం నిజమేనని మైతీలు బాహాటంగానే చెబుతున్నారు. పలు ప్రాంతాలలో మే 3వ తేదీ నుంచే సమాచార వ్యవస్థ స్తంభించింది. దీంతో ఇంఫాల్ నుంచి కొండ ప్రాంతాలకు సరుకు రవాణాలో ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఇంఫాల్ మీదుగా వెళ్లే సరకు రవాణా వాహనాలను మైతీలు అడ్డుకొని దోచుకుంటున్నారు. ఆ తర్వాత వాహనాలను తగలబెడుతున్నారు. దీనికితోడు కుకీల పట్ల అధికారులు వివక్ష ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు కూడా వస్తున్నాయి. అధికారులు వారికి చాలినంత రేషన్ పంపడం లేదు. చిన్న పిల్లలకు అవసరమైన ఆహారం, మందులు, శానిటరీ వస్తువులు దొరకడం లేదు. ఇంఫాల్ నుంచి గ్యాస్, ఇంధనం సరఫరా కాకుండా మైతీలు అడ్డుకుంటున్నారు. కుకీలు నివసించే ప్రాంతాలలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. గ్యాస్ సిలిండర్ రూ.2,500 పలుకుతోంది. పెట్రోల్‌ను చీకటి బజారులో విక్రయిస్తున్నారు. ఏటీఎంల వద్ద చాంతాడంత క్యూలు కన్పిస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే కొండ ప్రాంతాలలో పరిపాలన అనేదే కన్పించడం లేదు. 'ఇక్కడ ప్రభుత్వమే లేదు. సౌకర్యాలూ లేవు. ఘర్షణలు మొదలైన తర్వాత ఒక్క బియ్యం గింజ కూడా రాలేదు. మేము ఆకలితో చనిపోవాలని మైతీలు కోరుకుంటున్నారు. రోజువారీ కూలి డబ్బులతో బతికే వారి పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చుట్టుపక్కల వారు సాయం చేస్తుంటే ఎలాగోలా ప్రాణాలు నిలుపుకుంటున్నారు' అని ఓ యువకుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అదే సమయంలో మైతీల కోసం నడుపుతున్న సహాయ శిబిరాలలో వేటికీ కొరత లేదు. వారు నివసిస్తున్న ప్రాంతాలలో జనజీవనం మామూలుగానే సాగుతోంది.



మణిపూర్ ఫైల్స్

మణిపూర్‌లో పర్యటించండి

అమిత్ షా, బిరేన్ రాజీనామాలు కోరండి

- దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయండి
- రాష్ట్రపతికి ఎన్ఏపీఎం వినతి



న్యూఢిల్లీ : మే 4న మణిపూర్‌లో కుకీ యువతులపై జరిగిన లైంగిక దాడిని నేషనల్ అలయన్స్ ఫర్ పీపుల్స్ మూవ్‌మెంట్ (ఎన్ఏపీఎం) తీవ్రంగా ఖండించింది. రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక చర్యలపై విచారణ జరిపేందుకు స్వతంత్ర దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరింది. రాష్ట్రంలో పర్యటించి స్వయంగా పరిస్థితిని తెలుసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్రపతికి ఎన్ఏపీఎం ఓ లేఖ రాసింది. పర్యావరణవేత్త మేధా పాట్కర్, మాజీ అధికారి హర్ష్ మందర్, కవి మీనా కందసామి సహ 3.256 మంది ఆ లేఖపై సంతకాలు చేశారు. రాష్ట్రంలో పర్యటించే నిజనిర్ధారణ బృందాలు, శాంతి కమిటీలు ఎటువంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా వ్యవహరించే వాతావరణం కల్పించాలని వారు ఆ లేఖలో కోరారు. రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల జాబితాలో ఏకపక్షంగా ఎటువంటి అదనపు చేర్పులు చేయకుండా చర్యలు తీసుకోవాలని, అందుకు తగిన హామీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 'మే 4న జరిగిన ఘటనకు సంబంధించి నిందితులను అరెస్ట్ చేయడంలో పోలీసులు తీవ్రమైన జాప్యం చేశారు. నిందితులు యువతులను నగ్నంగా ఊరేగించి, ఆపై అత్యాచారం చేశారు. ఇందుకు వీడియో సాక్ష్యం కూడా ఉంది. గిరిజన మహిళ అయిన మీరు రాష్ట్రంలో పర్యటించండి. స్వయంగా పరిస్థితిని తెలుసుకోండి. హింసాకాండకు బాధ్యత వహించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ రాజీనామా చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం నిస్సిగ్గుగా విభజన రాజకీయాలు చేయడం దురదృష్టకరం. క్షమించరాని నేరం. మణిపూర్‌లో బలహీనులైన తెగల వారి జీవితాలపై మెజారిటీ తెగల వారితో కలిసి ప్రభుత్వం విభజన రాజకీయాలకు తెగబడింది. విద్వేషపూరిత నేరాలు అడ్డూ అదుపూ లేకుండా సాగేందుకు సాయపడింది. ఆ నేరాలకు పాల్పడిన వారిని శిక్షించకుండా వదిలేసింది. దారుణ వైఫల్యాలకు నైతిక, చట్టపరమైన బాధ్యత వహించి రాజీనామా చేయాల్సిందిగా అమిత్ షా, బీరేన్ సింగ్‌లను కోరండి' అని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. మణిపూర్‌లో పనిచేసే పౌర సమాజ బృందాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి బెదిరింపులు రాకుండా చూడాలని, అవి స్వేచ్ఛగా తమ కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం కల్పించాలని రాష్ట్రపతికి రాసిన లేఖలో ఎన్ఏపీఎం విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో అలజడికి ప్రభుత్వ ప్రేరేపిత హింసే కారణమంటూ మణిపూర్‌లో పర్యటించిన భారత మహిళా కమిషన్ జాతీయ సమాఖ్య సభ్యులు నిర్ధారించారని, అయితే వారి పైనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని గుర్తు చేసింది. రాష్ట్రంలో ఇంటర్నెట్‌పై కొనసాగుతున్న నిషేధాన్ని రాష్ట్రపతి దృష్టికి తెచ్చింది. సంఘటన జరిగిన మే 4వ తేదీనే తన దృష్టికి వచ్చినప్పటికీ చర్యలు తీసుకోవడంలో జాతీయ మహిళా కమిషన్ జాప్యం చేసిందని విమర్శించింది.

నవచిత్రం

పవన్ కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ కలయికలో పి. సముద్రఖని దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'బ్రో'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాకి వివేక్ కూచిబొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందిస్తున్నారు. ఈనెల 28న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం గురించి దర్శకుడు సముద్రఖని మీడియాతో పలు ఆసక్తికర విశేషాలను షేర్ చేసుకున్నారు.


సముద్రఖని

నా కెరీర్‌లోనే బెస్ట్ చిత్రం బ్రో

'వినోదయ సిత్తం' కథని అన్ని భాషలకు చేరువ చేయాలని 12 భాషల్లో తీస్తున్నాం. తెలుగులో ఈ కథ ఎక్కువ మందికి రీచ్ కావడానికి కళ్యాణ్‌తో చేస్తే బాగుంటుందని త్రివిక్రమ్ చెప్పగానే ఒక్కసారిగా మాటల్లో చెప్పలేని ఆనందం కలిగింది. పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలయికలో కొన్ని మార్పులతో చేస్తే బాగుంటుందని ఆయనే చెప్పారు. మాతృకలోని ఆత్మని తీసుకుని పవన్ కళ్యాణ్ ఇమేజ్‌కి తగ్గట్టుగా కొన్ని మార్పులు చేశాం. మాతృక కంటే గొప్పగా, విజువల్ ఫీస్ట్‌లా ఉంటుంది. ఇప్పటిదాకా నేను చేసిన 15 సినిమాల్లో ఇదే నా బెస్ట్ మూవీ. ఈ సినిమా తర్వాత నాకు లభించే ప్రతీదీ బోనస్‌గా ఫీలవుతాను. ఈ సినిమా విషయంలో త్రివిక్రమ్ నాకు ఒక తండ్రిలా అండగా నిలబడ్డారు. పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా కుదిరింది. నేను తీసిన ఈ 15 సినిమాలలో మొదటిసారి తమన్ నేపథ్య సంగీతం విని కంటతడి పెట్టుకున్నాను. నిర్మాతలు ఎక్కడా రాజీపడలేదు' అని చెప్పారు.

యష్ హీరోగా ఆకాశం దాటి వస్తావా

నిర్మాత శిరీష్ సమర్పణలో దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.2గా రూపొందుతున్న సినిమాకు 'ఆకాశం దాటి వస్తావా' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. కొరియోగ్రాఫర్ యష్ ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. కార్తీక మురళీధరన్ హీరోయిన్. ఈ చిత్ర టైటిల్ పోస్టర్‌ను సోమవారం మేకర్స్ మీడియా ప్రతినిధుల చేతుల మీదుగా విడుదల చేశారు. శశి కుమార్ ముతులూరి దర్శకత్వంలో హర్షిత్, హన్షిత ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ, 'కొరియోగ్రాఫర్ యష్‌ను హీరోగా, సింగర్ కార్తీక్‌ను మ్యూజిక్ డైరెక్టర్‌గా పరిచయం చేస్తున్నాం. ఇదొక మంచి మ్యూజికల్ మూవీ. మహేష్ ఈ సినిమాకు స్టోరీ, డైలాగ్స్ అందించారు. శశి పర్సనల్ లైఫ్ నుంచి ఈ స్టోరీని చేశారు' అని తెలిపారు. నాయిక కార్తీక మురళీధరన్ మాట్లాడుతూ,' దిల్ రాజుతో కలిసి సినిమా చేయటం గౌరవంగా భావిస్తున్నాను. మలయాళంలో రెండు సినిమాలు చేశాను. తెలుగులో ఇది నా తొలి సినిమా' అని అన్నారు. 'నేను చేసిన షార్ట్ ఫిల్మ్ చూసి దిల్ రాజు ఈ అవకాశం ఇచ్చారు. అన్నీ బంధాలకు ప్రేమ, టైమ్, డబ్బులను సమానంగా ఇవ్వాలి. ఈ మూడింటిలో ఏది తగ్గినా ఆ రిలేషన్‌లో గొడవలు జరుగుతాయి. ఇదే పాయింట్‌తోనే సినిమా చేస్తామని చెప్పి కథ చెప్పాను. రాజుగారికి నచ్చటంతో సినిమా సెట్స్‌పైకి వచ్చింది. ఇదొక మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా. సినిమాలో 6 అద్భుతమైన పాటలు ఉన్నాయి' అని డైరెక్టర్ శశికుమార్ అన్నారు. హీరో యష్ మాట్లాడుతూ, 'ఇదంతా నాకొక కలలాగానే ఉంది. రాజుగారికి థ్యాంక్స్. ఈ సినిమా ఒక మంచి లవ్ జర్నీ' అని చెప్పారు.


కార్తీక మురళీధరన్, యష్


నారా రోహిత్

హీరో నారా రోహిత్ కమ్ బ్యాక్ మూవీని కొన్ని రోజుల క్రితం ఆసక్తిని రేకెత్తించే ప్రీ లుక్ పోస్టర్‌తో అనౌన్స్ చేశారు. సోమవారం ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.

పవర్‌ఫుల్ కాన్సెప్ట్‌తో ప్రతినిధి 2

వానర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మూర్తి దేవగుప్తపు దర్శకత్వం వహించనున్న ఈ చిత్రానికి 'ప్రతినిధి 2' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. దీంతో ఇది 'ప్రతినిధి' సిరీస్ నుండి రాబోతున్న రెండవ ఫ్రాంచైజీ కానుంది. 'ప్రతినిధి 2' కోసం మరింత బిగ్ స్పాన్ ఉన్న కథను ఎంచుకున్నారు. ఫస్ట్–లుక్ పోస్టర్‌ని చూస్తుంటే సోషల్ ఇష్యూస్‌ని ఈ సినిమా డీల్ చేయనుందని అర్థమవుతోంది. కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, కొండకళ్ల రాజేందర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు.

దేశాన్ని రక్షించే హీరో కథ


వరుణ్ తేజ్

దేశ రక్షణకు సంబంధించి పెద్ద సమస్య ఏర్పడుతుంది. ఈ ఎమర్జెన్సీ నుంచి కాపాడే వ్యక్తి ఎవరా? అని అందరూ ఆలోచిస్తుంటే.. అంత హై రిస్క్ నుంచి కాపాడే ఏకైక వ్యక్తిగా అర్జున్ వారికి కనిపిస్తాడు. ఇంతకీ ఆ ఎమర్జెన్సీ పరిస్థితులు ఏంటి?, అర్జున్ ఎవరు?, తనేం చేశాడు? అనే వివరాలు తెలియాలంటే మాత్రం ఆగస్ట్ 25న రిలీజ్ అవుతున్న 'గాండీవధారి అర్జున' సినిమా చూడాల్సిందేనంటున్నారు నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్.

వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాండీవధారి అర్జున'. ఎప్పటికప్పుడు డిఫరెంట్ మూవీస్‌తో మెప్పించే వరుణ్ తేజ్ ఈసారి అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో మెప్పించటానికి రెడీ అయ్యారు. ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లో వరుణ్ తేజ్ లుక్ పరంగా స్టైలిష్‌గా కనిపిస్తూనే యాక్షన్ సన్నివేశాల్లో అదరగొట్టేశారు. ప్రతి సన్నివేశం వావ్ అనిపించేలా భారీగా తెరకెక్కించారు. సన్నివేశాలను చిత్రీకరించిన తీరు, సౌండ్, విజువల్స్ ఈ సన్నివేశాలు మనల్ని ఓ డిఫరెంట్ యాక్షన్ మోడ్‌లోకి తీసుకెళుతున్నాయి. కచ్చితంగా యాక్షన్ సన్నివేశాలు హైలెట్‌గా నిలుస్తాయనటంలో సందేహం లేదు.. వరుణ్ తేజ్ ఇప్పటి వరకు కనిపించని సరికొత్త లుక్‌లో మెప్పించబోతున్నారు. ఈ టీజర్‌లో కీలక పాత్రలో నటిస్తోన్న నాజర్‌తోపాటు హీరోయిన్ సాక్షి వైద్య కూడా కనిపించింది. అయితే యావత్ దేశానికి ఎదురైన రిస్కీ పరిస్థితి ఏంటనే విషయాన్ని మేకర్స్ రివీల్ చేయలేదు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకునే పనిలో బిజీగా ఉన్న ఈ చిత్రాన్ని ఆగస్ట్ 25న గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

షారూఖ్ ఖాన్ నటిస్తున్న లేటెస్ట్ భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ 'జవాన్'. హాలీవుడ్‌లో 'ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్, కెప్టెన్ అమెరికా' వంటి టాప్ మోస్ట్ యాక్షన్ మూవీస్‌కి యాక్షన్ సన్నివేశాలను డిజైన్ చేసిన ప్రముఖ యాక్షన్ డైరెక్టర్ స్పిరో రజటోస్.. ఈ సినిమాకు యాక్షన్ సీక్వెన్స్‌లను కంపోజ్ చేశారు. ఈ సినిమాకు కళ్లు చెదిరే, వావ్ అని ఆశ్చర్యపోయేలా యాక్షన్ సన్నివేశాలను ఆయన డైరెక్ట్ చేశారు. మల్టీ టాలెంటెడ్ స్టంట్ మ్యాన్, స్టంట్ కో ఆర్డినేటర్, డైరెక్టర్‌గా పేరున్న స్పిరో రజటోస్ హాలీవుడ్‌లో తనదైన ముద్ర వేశారు.

థ్రిల్ చేసే యాక్షన్ సీన్స్


షారూఖ్ ఖాన్

ఆయన యాక్షన్ సన్నివేశాలకు బెస్ట్ స్టంట్ కో ఆర్డినేటర్‌గా టారస్ అవార్డుతో పాటు 2004లో విడుదలైన బ్యాడ్ బాయ్స్2కి మూడు అవార్డులను సొంతం చేసుకున్నారు. 'జవాన్' కోసం రూపొందించిన యాక్షన్ సన్నివేశాలను షారూఖ్ స్క్రీన్‌పై అద్భుతంగా ప్రదర్శిన్నప్పుడు ప్రేక్షకులు తెలియని ఉద్వేగానికి లోనవుతారు. వీరిద్దకి కలయికలో రానున్న 'జవాన్' యాక్షన్ సీన్స్ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్రను వేస్తాయి. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ సమర్పణలో, అట్లీ దర్శకత్వంలో గౌరీ ఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గౌవర్ వర్మ ఈ సినిమాకు సహ నిర్మాత. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 7న భారీ స్థాయిలో రిలీజ్ కానుంది. భారీ అంచనాలతో రాబోతున్న ఈ సినిమా సంచలనం సృష్టించడం ఖాయమనే దీమాతో మేకర్స్ ఉన్నారు.

సంజయ్ రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం 'స్లమ్ డాగ్ హజ్బెండ్'.చిన్న సినిమాగా మొదలైన ఈ చిత్రాన్ని రిలయన్స్ ఎంటర్టైన్మెంట్ లాంటి పెద్ద సంస్థ రిలీజ్ చేయబోతోంది. మైక్ మూవీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి పూరీ జగన్నాథ్ శిష్యుడు డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహించారు. అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని ఈనెల 29న రిలీజ్ చేస్తున్నారు.


అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి

ఆద్యంతం వినోదభరితం

ఈ సందర్భంగా నిర్మాతలు మీడియాతో మాట్లాడుతూ, 'మాది సూర్యాపేట జిల్లా. మాకు ఊర్లో థియేటర్ కూడా ఉండేది. అలా సినిమాల మీద ఇంట్రెస్ట్ ఏర్పడింది. వ్యాపార రీత్యా విదేశాలకు వెళ్లి, అక్కడే ఓ హాలీవుడ్ సినిమాను కూడా నిర్మించాం. ఈ సినిమా పూర్తి వినోదాత్మక చిత్రం. అంతర్లీనంగా ఓ సందేశాన్ని కూడా ఇస్తాం. మూఢనమ్మకాల మీద సెటైర్‌లా ఉంటుంది. హీరో, హీరోయిన్లు బాగా నటించారు. బ్రహ్మాజీ ఈ కథను బాగా నమ్మారు. ఈనెల 27న జరిపే ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు శ్రీలీల, సుకుమార్ ముఖ్య అతిథులుగా రాబోతోన్నారు. ఈ ఏడాదిలోనే ఇంకో రెండు చిత్రాలు విడుదల చేయబోతున్నాం' అని తెలిపారు.

ఇండియన్ లెజెండ్రీ క్రికెటర్ ఎం.ఎస్.ధోని 'ఎల్‌జీఎం'తో చిత్ర నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టారు. ఇందులో హరీష్ కళ్యాణ్, ఇవానా, నదియా, యోగిబాబు కీలక పాత్రల్లో నటించారు. ధోని ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లిమిటెడ్ బ్యానర్‌పై సాక్షి ధోని, వికాస్ హస్జా నిర్మిస్తున్నారు. ఆగస్ట్ 4న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో జె.పి.ఆర్.ఫిల్మ్స్, త్రిపుర ప్రొడక్షన్స్ బ్యానర్స్ విడుదల చేస్తున్నాయి. ఈ సినిమా రిలీజ్ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో నదియా మాట్లాడుతూ, 'ఇప్పటి వరకు నేను చేసిన సినిమాలను మీరెలా ఎంజాయ్ చేశారో, అలాగే ఈ సినిమాను కూడా ఎంజాయ్ చేస్తారని భావిస్తున్నాను' అని తెలిపారు. 'ఈ చిత్ర ట్రైలర్ చాలా ఎంటర్‌టైనింగ్‌గా, ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. ధోని క్రికెట్‌లో ఎలాంటి విజయాలను సాధించారో అలాంటి సక్సెస్‌ను సినిమా రంగంలోనూ సాధించాలని కోరుకుంటున్నాను' అని హీరో సుధీర్ బాబు చెప్పారు. సాక్షి ధోని మాట్లాడుతూ, 'ఈ సినిమాను తమిళంలో చేసినా, తెలుగులో ధోనికి భారీ సంఖ్యలో అభిమానులు ఉన్నారు. అందువల్ల తెలుగులో డబ్ చేసి రిలీజ్ చేస్తున్నాం. ఇదొక ఇండిపెండెంట్‌గా ఉండే అమ్మాయి కథ. మన లైఫ్‌లో రిలేషన్ షిప్స్ గురించి చెప్పే సినిమా ఇది' అని అన్నారు.


బంధాల విలువ తెలిపే సినిమా




Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఖరీదైపోతున్న విద్య

- చదవుకొనలేకపోతున్న పేదలు
- సామాన్యుల కలలను ఛిన్నాభిన్నం
- విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు, నిపుణుల ఆందోళన



న్యూఢిల్లీ : దేశంలో విద్య ఒక ఖరీదైన వస్తువుగా మారుతున్నది. ప్రభుత్వాల పర్యవేక్షణ కొరవడటంతో కొన్ని విద్యాసంస్థలు అధిక ఫీజులతో ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. విద్యను వ్యాపారం చేస్తూ లాభార్జనే ధ్యేయంగా పని చేస్తున్నాయి. అయితే, ఈ విధానమే దేశంలోని సామాన్య ప్రజల కలలను కల్లలు చేస్తున్నది. పేద విద్యార్థులు డబ్బులు వెచ్చించి చదువుకొనలేక విద్యకు దూరమవుతున్నారని విద్యావేత్తలు, నిపుణులు, సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తీరును వారు తప్పుబడుతున్నారు. విద్యాసంస్థలను కట్టడి చేయాలనీ, వాటిపై ప్రభుత్వ పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని సూచిస్తున్నారు. విద్యాసంస్థల తీరు పేద విద్యార్థులకు శాపంగా మారుతున్నది. తమ పిల్లలను చదువుకు దూరం చేయకూడదన్న తల్లిదండ్రుల తపన విద్యాసంస్థలకు ఆయుధంగా మారుతున్నది. ఈ క్రమంలో భారీ మొత్తంలో ఫీజులు చెల్లించలేక పిల్లల తల్లిదండ్రులు నానా తిప్పలు పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు సైతం చోటు చేసుకోవటం గమనార్హం. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు, ముఖ్యంగా ఇంజినీరింగ్, మెడికల్, ఇతర వృత్తిపరమైన కోర్సులలో, ఫీజులు, ఇతర ఖర్చులు విపరీతంగా పెరిగాయి. దీని కారణంగా సాధారణ పేద, శ్రామిక కుటుంబాలకు విద్య అందుబాటులో లేకుండా పోతున్నదని సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారిక లెక్కలే దేశంలోని ఈ పరిస్థితిని తేటతెల్లం చేస్తున్నాయి. కనీసం ప్రాథమిక విద్యను సైతం పైన పేర్కొన్న వర్గాలు భరించలేకపోతున్నాయని చెప్తున్నారు.



ఒక సర్వే ప్రకారం.. పట్టణ ప్రాంతాల్లో ఒక సాధారణ కార్మికుని సగటు నెలవారీ ఆదాయంలో 38 శాతం వరకు అతని ఇద్దరు పిల్లల చదువులకే ఖర్చు అవుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో ఒక తాత్కాలిక కూలీకి వచ్చే మొత్తం నెలవారీ ఆదాయంలో దాదాపు 15.2 శాతం విద్య కోసం ఖర్చు చేయబడుతున్నది. అదేవిధంగా పట్టణ ప్రాంత సాధారణ కార్మికుని సగటు నెలవారీ ఆదాయంలో 14 శాతం, గ్రామీణ ప్రాంతంలో శాశ్వత కూలీ ఆదాయంలో 6.5 శాతం ఇద్దరు పిల్లల చదువులకే వెచ్చిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని సాధారణ లేదా తాత్కాలిక కార్మికుడి నెలవారీ ఆదాయంలో 26.5 శాతం ఉన్నత మాధ్యమిక విద్యకు, 34.3 శాతం ఇద్దరు పిల్లల గ్రాడ్యుయేషన్‌కు, పట్టణ ప్రాంతాల్లోని ఒక సాధారణ కార్మికుని నెలవారీ ఆదాయంలో దాదాపు 56 శాతం ఇద్దరు పిల్లల ఉన్నత మాధ్యమిక విద్యకు ఖర్చు చేస్తున్నారు.గతనెలలో రిటైల్ ద్రవ్యోల్బణం రేటు (సీపీఐ) 4.8 శాతంగా నమోదైనప్పుడు, విద్య ద్రవ్యోల్బణం రేటు 5.92 శాతంగా ఉన్నది. పట్టణ ప్రాంతాల్లో విద్య ద్రవ్యోల్బణం రేటు 6.37 శాతంగా. నమోదైంది. బిజినెస్‌లైన్ వార్తాపత్రికలోని ఒక నివేదిక ప్రకారం.. 2014 జూన్ నుంచి 2018 జూన్ మధ్య ప్రాథమిక విద్య ఫీజులు మొదలైన వాటిపై 30.7 శాతం భారీ పెరుగుదల నమోదైంది. అదేవిధంగా, ఒక సెకండరీ తరగతుల ఖర్చులలో 21 శాతం పెరుగుదల నమోదైంది. కానీ ఇంజినీరింగ్ నుంచి మెడికల్, ఇతర ప్రొఫెషనల్ కోర్సుల వరకు ఈ ద్రవ్యోల్బణం ప్రభావం ఉన్నది. సాధారణ మధ్యతరగతి కుటుంబాలు కూడా స్థాయిని మించి ఖర్చు చేస్తున్నారు అని తేలింది.

ప్రభుత్వ ఐఐటీలు, ఐఐఎంల ఫీజులు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. దీన్ని బట్టి ప్రయివేటు యూనివర్సిటీలు, ఇన్‌స్టిట్యూట్‌ల ఫీజులను అంచనా వేయవచ్చు. విద్యానిపుణుల సమాచారం ప్రకారం.. ఐఐఎం (అహ్మదాబాద్) ఫీజులు 2007 నుంచి 2022 మధ్య 15 సంవత్సరాలలో సంవత్సరానికి రూ. 4 లక్షల నుంచి రూ. 27 లక్షలకు పెరిగాయి. ఈ పెరుగుదల 575 శాతం కావటం గమనార్హం. మరో అంచనా ప్రకారం.. దేశంలోని మొదటి నాలుగు ఐఐఎంల సగటు వార్షిక రుసుము రూ. 25 లక్షల కంటే ఎక్కువగా ఉన్నది.

ప్రభుత్వ ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఇతర ప్రొఫెషనల్ డిగ్రీ, పీజీ డిప్లొమా ఇన్‌స్టిట్యూట్‌ల ఫీజులు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి తరుణంలో ప్రయివేటు ఇన్‌స్టిట్యూట్‌ల ఫీజుల గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదని నిపుణులు తెలిపారు. ఉదాహరణకు, బెంగుళూరులోని ప్రభుత్వ నేషనల్ లా స్కూల్ యూనివర్సిటీ వార్షిక రుసుము రూ.3.2 లక్షలు (హాస్టల్,మెస్‌తో సహా). ప్రయివేటురంగ జిందాల్ లా స్కూల్ వార్షిక రుసుము రూ.8.92 లక్షలు, సింబయాసిస్ లా స్కూల్ వార్షిక రుసుము రూ.6.2 లక్షలుగా ఉండటం గమనార్హం.

భారీ మొత్తంలో ఉన్న ఫీజులను నియంత్రించి ప్రతి విద్యార్థికి విద్యనందించాల్సిన ప్రభుత్వాలే.. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫీజులను అధికంగా వసూలు చేయటం ఆందోళనకరమని సామాజికవేత్తలు, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. దేశంలో పరిస్థితి ఇలా ఉంటే పేదలు, శ్రామిక వర్గాలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలకు చదువునెలా అందించగలవని ప్రశ్నించారు. విద్య అనేది అందకపోతే దేశంలో అసమానత తీవ్రంగా ఏర్పడుతుందనీ, అది దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.

వర్షాల నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు మంత్రి వేముల ఆదేశం



నవతెలంగాణ-హైదరాబాద్

భారీ వర్షాలు, వరదల నేపథ్యలో ఆర్ అండ్ బీ శాఖ పరిధిలోని రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజల రవాణా సౌకర్యానికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటంకం కలగకూడదని స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ఉన్న అధికారికి సైతం పరిపాలన అనుమతుల అధికారం కల్పిస్తూ సీఎం కేసిఆర్ ఆర్ అండ్ బీ శాఖను పునర్వ్యవస్థీకరించారని గుర్తు చేశారు. ఇది విప్లవాత్మక నిర్ణయమన్నారు. అందుకు అనుగుణంగా డీఈ నుంచి ఆ పై స్థాయి అధికారి వరకు ప్రత్యేకంగా నిధులు అందుబాటులో ఉంచారని తెలిపారు. డీఈ స్థాయి అధికారి కూడా స్థానిక పరిస్థితులకు అనగుణంగా తక్షణం రోడ్ల మరమ్మతు కోసం నిర్ణయం తీసుకునే వెసులుబాటు కల్పించారన్నారు. డీఈ రూ. 2లక్షలు, ఈఈ రూ. 25 లక్షలు, ఎస్ఈ రూ. 50 లక్షలు, సీఈ రూ. కోటి, ఈఎన్సీ రూ. 20 కోట్ల వరకు రోడ్ల తక్షణ మరమ్మతుల కోసం నిధులు వినియోగించేలా చర్యలు చేపట్టారని అన్నారు. దాన్ని క్షేత్ర స్థాయిలో అధికారులు సద్వినియోగం చేసుకొని ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని మంత్రి సూచించారు. యుద్ధప్రాతిపదికన అధిక వర్షాల వల్ల పాడైన రోడ్లు మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ కార్యదర్శి కె. శ్రీనివాసరాజు, ఈఎన్సీ రవీందర్ రావు, సీఈ లు సతీష్, మోహన్ నాయక్, ఎస్.ఈలు మోహన్, శ్రీనివాసరావు పలువురు అధికారులు పాల్గొన్నారు.

నడుస్తూ చెత్త ఏరివేతతో.. స్వచ్ఛ పట్టణం

- సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ - సిద్దిపేట



నడకతో ఆరోగ్యం, చెత్త ఏరివేత తో స్వచ్ఛ పట్టణాన్ని చేయొచ్చంటూ మరో సంస్కరణకు సిద్దిపేట మున్సిపాలిటీ శ్రీకారం చుట్టింది. నిత్యం వేకువజామున ప్రతి వార్డులో కలియ తిరుగుతూ ప్రజలకు చెత్తో పదేశం చేస్తున్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో 18వ వార్డు వెంకటేశ్వర కళామందిర్ థియే టర్ నుంచి నడుస్తూ చెత్త ఏరివేత కార్యక్రమానికి మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలను కోరారు. మన చెత్త, మన బాధ్యత అంటూ చెత్త పేరుకుపోతే కలిగే అనర్థాలపై గృహిణులకు అవగాహన కల్పించారు. మురికి కాల్వల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ కవర్లు, కుర్ కురే ప్యాకెట్లు, చాక్‌లెట్ వెఫర్లు, వాటర్ గ్లాసులు, చాయ్ గ్లాసులు, శానిటరీ వేస్ట్ చెత్తను స్వయంగా ఎత్తి సంచిలో వేశారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రజల కు సూచించారు. మన ఇంటి శుభ్రతతో పాటు ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు రాకుండా ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

మైనార్టీ కమిషన్ రంజాన్ గిఫ్టులకే పరిమితం

లక్ష రూపాయల సహాయంతో మరో మోసం : మర్రి శశిధర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మైనార్టీల కమిషన్ రంజాన్ గిఫ్టులకే పరిమితమైందనీ, వారిని మరోమారు మోసం చేసేందుకు ఎన్నికల ముందు లక్ష రూపాయల సహాయం జీవోను విడుదల చేశారని బీజేపీ నేత, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి విమర్శించారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు ఇలాంటి జీవోలు విడుదల చేయడం నిబంధనలకు విరుద్ధమన్నారు. అప్లికేషన్ ఎప్పుడు చేయాలి? లక్ష రూపాయల అమౌంట్ ఎప్పుడు విడుదల చేస్తారు? అనే వివరాలేమీ లేవనీ, అది ఒక ఫేక్ జీవో అని విమర్శించారు. ఎన్నికల నేపథ్యంలోనే మైనార్టీ కమిషన్‌కు కొత్త డైరెక్టర్లను నియమించారన్నారు. దళిత బంధులో లాగానే ఇందులోనూ ఎమ్మెల్యేలు కమీషన్లు తీసుకుంటారని ఆరోపించారు. సిక్కులు, బౌద్ధులు, జైనులు మైనార్టీలు కాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను నమ్మితే మైనార్టీలు మోసపోయినట్టేనన్నారు.

పదోన్నతి కల్పించిన సీఎంకు ట్రెసా ధన్యవాదాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని వంద మంది ఎమ్మార్వోలకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించినందుకు సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా) నాయకులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెసా అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె గౌతమ్ కుమార్, ఉపాధ్యక్షులు కె నిరంజన్, పి రమేష్, నాయకులు ఎం జనార్ధన్‌రెడ్డి, శ్రీలత, వెంకన్న, రమణ్‌రెడ్డి, వెంకటేష్, సుమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. తగు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు .

మహిపాల్‌రెడ్డి దంపతులను అభినందించిన కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూడు కోట్ల రూపాయల విలువైన టమాటా పంట పండించిన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం మహ్మద్‌నగర్‌కు చెందిన రైతు బాన్సువాడ మహిపాల్ రెడ్డి దంపతులను ముఖ్యమంత్రి కేసీఆర్ అభినందించారు. సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డితో వచ్చిన రైతు మహిపాల్ రెడ్డి సచివాలయంలో సీఎంను కలిశారు. ఇప్పటికే రూ.రెండు కోట్ల విలువైన టమాట పంటను అమ్మామనీ, మరో రూ.కోటి విలువైన పంట కోతకు సిద్ధంగా ఉందని కేసీఆర్ ఆయన వివరించారు. వాణిజ్య పంటల సాగు విషయంలో రాష్ట్ర రైతులు వినూత్నంగా ఆలోచిస్తే పంటల సాగు లాభదాయకంగా ఉంటుందని సీఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తదితరులున్నారు.

బీఆర్ఎస్‌లోకి కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భువనగిరి యాదాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి ఉప్పునూతల వెంకటేశ్ యాదవ్, వలిగొండ ఎంపీపీ నూతి రమేశ్ ముదిరాజ్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత, గ్యాదరి కిశో ర్ , రవీంద్ర నాయక్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నలమోతు భాస్కర్ రావు, భూపాల్ రెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బాల్క సుమన్, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విధిగా హెల్మెట్లు ధరించాలి

- ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్లు ధరించాలని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు సూచించారు. సోమవారం రాష్ట్ర మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఆయన శాసనమండలి సచివాలయ సిబ్బందికి ఉచితంగా వంద హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటించాలను కోరారు.

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

- మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మైనార్టీలకు రూ.ఒక లక్ష ఆర్థిక సాయం అందించాలని నిర్ణయం తీసుకున్నందుకు సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ప్రగతిభవన్‌లో రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, క్రిస్టియన్ ప్రతినిధులతో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

మూడో వంతు మందికే పింఛన్ వికలాంగులకు అన్యాయం చేస్తున్న బీఆర్ఎస్

- బహిరంగ చర్చకు రావాలని సవాల్ : ముత్తినేని వీరయ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని వికలాంగుల్లో మూడో వంతు మందికే పింఛన్ ఇస్తూ వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని టీపీసీసీ వికలాంగుల విభాగం చైర్మెన్ ముత్తినేని వీరయ్య విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగుల సంక్షేమంపై సీఎం కేసీఆర్ లేదా మంత్రులు చర్చకు రావాలనీ, లేకపోతే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం పోరాట ఫలితంగానే వారి పింఛన్‌ను రూ.4,016కు పెంచిందని తెలిపారు. 2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం వారికి బడ్జెట్‌లో ఐదు శాతం అంటే రూ.16,025 వేలు పింఛన్ ఇవ్వాల్సి ఉందని వివరించారు. 2011లో 10,46,822 మంది ఉంటే ప్రస్తుతం వికలాంగుల జనాభా 13 లక్షలకు పెరిగే అవకాశముందని తెలిపారు. గతంలో 7 రకాల వైకల్యాలు కలిగిన వారే ఉంటే దాన్ని మరో 14 రకాల వైకల్యాలను చేర్చడం ద్వారా 21 రకాల వికలాంగులున్నారనీ, ఆ లెక్కన రాష్ట్రంలో 16 లక్షల నుంచి 17 లక్షల మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 4 లక్షల మందికి మాత్రమే పింఛన్ ఇస్తుంటే మిగతా 11 లక్షల మంది ఏమయ్యారని ప్రశ్నించారు.

ఉపాధి హామీ పథకం కింద వికలాంగులకు 150 రోజుల పని కల్పించి 25 శాతం పెంచి ఇవ్వాల్సి ఉన్నా....కేసీఆర్ సర్కార్ దాన్ని అమలు చేయలేదని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోటరైజ్డ్ వెహికిల్ సబ్సిడీ రూ.500 ను ఎత్తేసిందని దుర్మార్గం బీఆర్ఎస్ ప్రభుత్వానిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాకో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి హైదరాబాద్‌లో ఉన్న ఒక్క వికలాంగుల స్టడీ సర్కిల్ మూసేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనని ఎద్దేవా చేశారు. గృహలక్ష్మి, దళిత బంధు పథకాల్లో వికలాంగుల వాటా అమలు చేయడం లేదనీ, వారి సంక్షేమానికి సంబంధించిన 75కు పైగా జీవోలను తొక్కిపెట్టిందని బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ కు మానవత్వం ఉంటే వికలాంగుల సంఖ్య ఎంతో చెప్పాలని ముత్తినేని సవాల్ విసిరారు.

ఇంజినీరింగ్ రెండోవిడత కౌన్సెలింగ్ ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న రెండోవిడత కౌన్సెలింగ్ ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ ఒక ప్రకటన విడుదల చేశారు. 3,614 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుక్ చేసుకున్నారని తెలిపారు. ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపునకు మంగళవారం వరకే గడువుందని పేర్కొన్నారు. 7,407 మంది వెబ్‌ఆప్షన్లు నమోదు చేశారని వివరించారు. ధ్రువపత్రాల పరిశీలన కోసం ఈనెల 26 వరకు, వెబ్‌ఆప్షన్ల నమోదుకు 27 వరకు గడువుందని తెలిపారు. ఇతర వివరాలకు https://tseamcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

మేఘాలయ సీఎం కార్యాలయంపై దాడి.. ఐదుగురికి గాయాలు...

నవతెలంగాణ-మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా కార్యాలయం వద్ద మూక దాడిలో ఐదుగురు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. సంగ్మా క్షేమంగా ఉన్నారు. వందల మంది కాంపౌండ్‌ను చుట్టుముట్టడంతో అతను ఇప్పటికీ తురాలోని తన కార్యాలయంలోనే ఉన్నారు.. తురాలో శీతాకాల రాజధాని కోసం డిమాండ్ చేస్తూ గారో హిల్స్‌కు చెందిన పౌర సమాజ సంఘాలు నిరాహార దీక్ష చేస్తున్నాయి.

సోమవారం ముఖ్యమంత్రి కార్యాలయం వెలుపల వందలాది మంది గుమిగూడి రాళ్ల రువ్వడం ప్రారంభించడంతో గొడవ మొదలైంది. ఈ దాడిలో ఐదుగురు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. వారిని సంగ్మా కార్యాలయం లోపలికి తీసుకొచ్చారు.శీతాకాల రాజధాని డిమాండ్ , ఉద్యోగ రిజర్వేషన్లపై చర్చ కోసం కలవాలని సంగ్మా నిరసనకారులను కోరారు. క్యాబినెట్ మంత్రులు, ఇతర భాగస్వాములు హాజరవుతారు. వచ్చే నెలలో రాష్ట్ర రాజధాని షిల్లాంగ్‌లో చర్చలు ప్రారంభించేలోపు తమ నిరసనను ముగించాలని ఆయన సంస్థలను కోరారు.

సీఎంకు క్షీరాభిషేకం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వాటర్‌బోర్డులోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీవో నెంబర్14, 60 ప్రకారం వేతనాలు పెంచే ఫైల్‌పై ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు సంతకం చేయడాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వాటర్ వర్క్స్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్ పులిమామిడి నారాయణ, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, నాయకులు జయరాజు, రాజిరెడ్డి, జాగీరు, లక్ష్మీ నారాయణ, అక్తర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తగ్గ తనయుడు కేటీఆర్

- ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీఆర్ తండ్రి కేసీఆర్ తగ్గ తనయుడని ఏపీ బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ కొనియాడారు. సోమవారం కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశ యువతకు కేటీఆర్ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో బీఆర్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

28 నుంచి ఆర్టీసీ కార్మికుల పోస్ట్‌కార్డ్ ఉద్యమం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28 నుంచి పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్టు టీఎస్‌ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ చైర్మెన్ కే రాజిరెడ్డి, కన్వీనర్ వీఎస్ రావు, కో కన్వీనర్ కత్తుల యాదయ్య తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలు, యూనిట్ల నుంచి ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావుకు పోస్టుకార్డులు పంపుతామని తెలిపారు. ఈ మేరకు నమూనా లేఖను విడుదల చేశారు. దానిలో వారికి రావల్సిన రెండు వేతన సవరణలు వెంటనే చేయాలనీ, హైకోర్టు ఆదేశాల ప్రకారం గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలనీ, సంస్థలో వెల్ఫేర్ బోర్డులు రద్దు చేసి కార్మిక సంఘ కార్యకలాపాలను అనుమతించాలని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఆర్టీసి యాజమాన్యం సీసీఎస్ డబ్బులు చెల్లించాలనీ, 2021లో విడుదల చేసిన మార్గదర్శకాలను సవరించి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలనీ కోరారు. ఆర్టీసీ అప్పులను ప్రభుత్వం ఈక్విటీగా మార్చి, రాష్ట్రబడ్జెట్‌లో రెండు శాతం నిధులు కేటాయించాలని తెలిపారు. 2013 జూన్ నాటి వేతన ఒప్పంద పాత బకాయిల బాండ్స్ డబ్బులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికులు ఈ అంశాలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు రాసి పోస్ట్ చేయాలని పిలుపునిచ్చారు.

వర్షాలతో జాగ్రత్త

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో కురుస్తున్న బారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అధికారుల్ని ఆదేశించారు. సోమవారంనాడిక్కడి రైల్ నిలయంలో రైల్వే భద్రతపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. విజయవాడ, గుంతకల్ , గుంటూరు, సికింద్రాబాద్ , హైదరాబాద్, నాందేడ్ డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు పాల్గొన్నారు. వర్షాల వల్ల రైల్వే భద్రతకు ఎలాంటి ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ, బండరాళ్లు, ఇసుక సంచులు, ఆర్ ఎచ్ గిర్డర్‌లు నిల్వ చేసుకోవాలని చెప్పారు. గుర్తించబడిన 108 ప్రదేశాల్లో కాపలాదారులను నియమించాలని ఆదేశించారు.

అంబేద్కర్ భవనం పూర్తికి చర్యలు : మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

యాదాద్రి-భువనగిరి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరం అంజయ్య ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం ఆయన్ని కలిసింది. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ భవన నిర్మాణ విషయాన్ని ప్రస్తావించారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.రెండు కోట్ల నిధులు కేటాయించిందనీ, దానిలోంచి రూ. కోటి 40 లక్షలు వ్యయంతో నిర్మాణం కొనసాగిస్తున్నామన్నారు. మిగిలిన రూ. 40 లక్షలతో భవన నిర్మాణం పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి సీఎంకు కాసాని డిమాండ్



నవతెలంగాణ-హైదరాబాద్

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలుచేయాలని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది, చేసేది అర్థం కావట్లేదు అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో మెదక్ పార్లమెంటు పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు మెదక్ పార్లమెంట్ అధ్యక్షుడు ఇల్లందుల రమేష్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పుట్టి రాజు నాయకత్వంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పింది చేయడు..చేసింది చెప్పడని గుర్తు చేశారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక అవస్థలు పడుతుంటే నేటికీ వారికి సరైన ఉద్యోగాల కల్పన జరగలేదని విమర్శించారు. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3016 రూపాయలు నిరుద్యోగ భతి ఇస్తానని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి పదేండ్లు సమీపిస్తున్నా దాని గురించి కేసీఆర్ పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఏ.కే గంగాధర్ రావు, జక్కిలి ఐలయ్య యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శి బిక్షపతి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో ఎంహెచ్‌ఎం కోర్సు దరఖాస్తుల గడువు తేదీ పొడిగింపు

- ఆగస్టు 5వరకు ఆన్‌లైన్‌లో.. 9 వరకు నేరుగా స్వీకరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో



నిమ్స్ ఆస్పత్రిలో ఎంహెచ్‌ఎం కోర్సు కోసం దరఖాస్తుల గడువు తేదీని పొడిగించారు. రూ.లక్షల్లో వేతనం.. గౌరవ ప్రద జీవితం కావాలనుకునే కలను నిమ్స్ వైద్య కళాశాల నిర్వహిస్తున్న మాస్టర్స్ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎంహెచ్‌ఎం) కోర్సుతో సాకారం చేసుకోవచ్చని నిమ్స్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ విభాగం హెచ్‌ఓడీ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, కోర్సు అకాడమిక్ ఇన్‌చార్జి డాక్టర్ మార్త రమేశ్ తెలిపారు. రెండున్నరేండ్ల వ్యవధి ఉన్న ఈ కోర్సును పూర్తి చేసిన వారికి బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. సోమవారం నిమ్స్ ఆస్పత్రిలో వారు మీడియాకు వివరాలు వెల్లడించారు. దేశంలోనే ఎంహెచ్‌ఎం కోర్సు అందిస్తున్న వైద్య విద్యాసంస్థ ఒక్క నిమ్స్ మాత్రమేనని తెలిపారు. నిమ్స్ ఎంహెచ్‌ఎం కోర్సు 19 ఏండ్లు పూర్తి చేసుకొందని, ఈ కోర్సు చేసిన వందలాది మంది విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని వివరించారు. 20వ సంవత్సరం 20 సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆగస్టు 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో, 9వ తేదీ వరకు నేరుగా దరఖాస్తులను అందజేయాలని సూచించారు.

అర్హతలు ఇలా..

ఎంహెచ్‌ఎం కోర్సులో చేరేందుకు అభ్యర్థులు డిగ్రీ పూర్తి చేసి.. 2023 డిసెంబర్ 31 నాటికి 30 ఏండ్లలోపు వయసు ఉండాలి. ఎస్సీ, ఎస్టీ వారికి మూడేండ్ల సడలింపు ఉంటుంది. ఆయా అభ్యర్థులు తమ కుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలి. అర్హులైన వారికి వంద శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉంటుంది.

అద్భుత అవకాశాలు..

హైదరాబాద్ మెడికల్ హబ్ రంగంలో ఈ కోర్సు చేసిన వారికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని సత్యనారాయణ, రమేశ్ తెలిపారు. ఫార్మా, హెల్త్ ఇన్సూరెన్స్, మెడికల్ టూరిజం, ప్రభుత్వ, ప్రయివేటు దవాఖానలు, హెల్త్‌కేర్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, మెడికల్ ట్రాన్స్‌క్రిప్షన్, మెడికల్ కోడింగ్ లాంటి సంస్థల్లో ఉన్నత ఉద్యోగాలు లభిస్తాయని వివరించారు. ఈ కోర్సులో చేరిన అర్హులైన వారికి వందశాతం ఫీజు రీయింబర్స్‌మెంట్, టీఎస్‌ఆర్టీసీలో ఇతర విద్యార్థుల మాదిరిగా బస్సు పాస్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. వివరాలకు www.nims.edu.in వెబ్ సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఆ ఉద్యోగులను సొంత రాష్ట్రాలకు బదిలీ చేయాలి

నవతెలంగాణ-హైదరాబాద్3


తెలంగాణ, ఏపీలో స్థానికేతరులుగా ఉన్న ఉద్యోగులను వారి సొంత రాష్ట్రాలకు మానవతా దృక్పథంతో బదిలీ చేయాలంటూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కూనంనేని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ సోమవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో కూనంనేనిని తెలంగాణ నాన్ లోకల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి వి సూర్యనారాయణ, తెలంగాణ నేటివ్ ఎంప్లాయిస్ వర్కింగ్ ఇన్ సీమాంధ్ర అసోసియేషన్ అధ్యక్షులు బి లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి వి అంజయ్య, నేతలు వి మురళీకృష్ణ, శ్రీను, మల్లన్న, ప్రభాకర్, రామారావు, ప్రభాకర్ తదితరులు ఆయన్ను కలిసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ నుంచి బదిలీ కోసం ధరఖాస్తు చేసుకున్న సుమారు 1,380 మంది ఉద్యోగులను తీసుకుంటామని ఏపీ సీఎం జగన్ హామీ ఇచ్చారని వారు తెలిపారు.

ఏపీ నుంచి తెలంగాణకు వచ్చేందుకు సుమారు 1,808 మంది దరఖాస్తులు ఏడాది కాలంగా ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సీఎం కేసీఆర్‌కు లేఖ రాస్తానని కూనంనేని వారికి హామీ ఇచ్చారు.

ఫసల్ బీమాతో ప్రయివేటుకు లబ్ధి

ఆరేండ్లలో రూ.57 వేల కోట్లు లాభం

- ప్రీమియంలు వసూలు అవుతున్నా క్లెయిమ్‌లు మాత్రం తక్కువే
- వెల్లడిస్తున్న ప్రభుత్వ గణాంకాలు
- పీఎంఎఫ్‌బీవై పని తీరుపై రైతన్నల ఆవేదన



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి పంటల బీమా పథకం (పీఎంఎఫ్‌బీవై) ప్రయివేటు ఇన్సురెన్స్ కంపెనీలకు లాభాలను తెచ్చిపెడుతున్నది. అయితే, అన్నదాతలకు మాత్రం దీని నుంచి సరైన ప్రయోజనం అందటం లేదు. కేంద్రం గణాంకాలే ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. ఈ పథకం ద్వారా ప్రయివేటు ఇన్సురెన్స్ కంపెనీలకు రూ. 57,621 కోట్లు లాభం జరిగిందని సాక్షాత్తూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ తెలిపారు.

ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) వల్ల రైతుల కంటే.. ప్రయివేటు బీమా కంపెనీలకే లాభం జరుగుతుందని ఏఐకేఎస్ వంటి రైతు సంఘాలు మొదటి నుంచీ తెలుపుతున్నాయి. తమ ఆందోళనలను ఎప్పటికప్పుడు వెలిబుచ్చుతున్నాయి. అయితే, మోడీ సర్కారు మాత్రం అలాంటిదేమీ లేదని బుకాయిస్తోంది. అయితే గణాంకాలు మాత్రం ఏఐకేఎస్ చెప్పిందే వాస్తవమని పేర్కొంటున్నాయి. మోడీ ప్రభుత్వం 2016లో పీఎంఎఫ్‌బీవై పథకాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ పథకం ద్వారా రైతుల కంటే బీమా కంపెనీలు దానిని ఎక్కువగా లాభం పొందుతున్నాయి. రాజ్యసభలో కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం ప్రకారం.. గడిచిన ఏడేండ్లలో బీమా కంపెనీలు రూ.1,97,657 కోట్లను అన్నదాతల నుంచి ప్రీమియంగా స్వీకరించాయి. ఇందులో దాదాపు రూ.1,40,036 కోట్లను రైతులకు క్లెయిమ్‌ల రూపంలో చెల్లించాయి. అంటే, సుమారు రూ. 57,621 కోట్లు ప్రయివేటు బీమా కంపెనీలకు ఆదా కావటం గమనార్హం.

2022-23లో బీమా కంపెనీలు రూ.27,900 కోట్ల ప్రీమియం పొందాయి. అయితే పంట నష్టానికి సంబంధించి రైతులకు కేవలం రూ.5,760 కోట్లు చెల్లించాయి. కొన్ని రాష్ట్రాల్లో మాత్రం ప్రయివేటు బీమా కంపెనీలు రైతులకు ఒక్క పైసా కూడా చెల్లించకపోవటం గమనార్హం. అయినప్పటికీ కంపెనీలు వందల కోట్లు ప్రీమియం రూపంలో పొందాయి. మధ్యప్రదేశ్‌లో ఒక ప్రయివేటు బీమా సంస్థ రూ.672 కోట్ల ప్రీమియం పొందిందనీ, అయితే పంట నష్టం క్లెయిమ్ లేదని డేటా వెల్లడించింది. పీఎంఎఫ్‌బీవై కింద రైతులు ఖరీఫ్ సీజన్‌లో బీమా మొత్తంలో నామమాత్రంగా 2 శాతం, రబీలో 1.5 శాతం, రెండు సీజన్‌లలో వాణిజ్య పంటలకు 5 శాతంతో పాటు ప్రీమియంగా చెల్లిస్తారు. మిగిలిన ప్రీమియం మొత్తాన్ని కేంద్రం, రాష్ట్రాలు 50:50 చొప్పున చెల్లిస్తాయి. క్లెయిమ్‌లు చెల్లించకపోవడం, ఆలస్యంగా చెల్లింపులకు సంబంధించి, చాలా ఫిర్యాదులను పరిష్కరించినట్టు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ పేర్కొన్నది. వేగవంతమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్ కోసం రాష్ట్రాల సహకారం నుంచి దాని ప్రీమియం వాటాను తొలగిస్తున్నట్టు మంత్రి తెలిపారు. ప్రీమియం రూపంలో చెల్లించిన తర్వాత.. క్లెయిమ్‌లు తక్కువగా రావటం లేదా కొన్ని సందర్భాల్లో క్లెయిమ్‌లు లేకపోవటం బీమా కంపెనీలకు కలిసివస్తున్నదని రైతు సంఘాల నాయకులు తెలిపారు. అయితే, ఈ విధంగా బీమా కంపెనీలకు ఈ పథకం ద్వారా కోట్ల రూపాయల్లో లాభాలు వస్తున్నాయనీ తెలిపారు. ఈ విషయంలో కేంద్రం పటిష్టమైన చర్యలు తీసుకొని రైతులకు లబ్ధి చేకూరేలా సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని వారు సూచించారు.

కెనడాలో భారతీయ విద్యార్థిపై పాశవిక దాడి..విద్యార్థి మృతి

టోరంటో: కెనడాలో గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో ఓ భారతీయ విద్యార్థి మృతి చెందాడు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటనలో గుర్‌విందర్ నాథ్ (24) ఒంటారియో ప్రావిన్స్‌లో పిజ్జా డెలివరీబాయ్‌గా పనిచేస్తున్నాడు. జులై 9న మిస్సిసాగా ప్రాంతంలో పిజ్జా డెలివరీ చేసేందుకు వెళ్లిన గుర్‌విందర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి, అతడి వాహనాన్ని దొంగిలించారని స్థానిక వార్తా సంస్థలు తెలిపాయి. ఈ దాడిలో గుర్‌విందర్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ జులై 14న మతి చెందినట్టు టొరంటోలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం తెలిపింది. "గుర్‌విందర్ మృతి ఎంతో బాధాకరం. అతడి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం" అని టొరంటోలోని భారత కాన్సులేట్ జనరల్ సిద్ధార్థ్ నాథ్ ప్రకటించారు. గుర్‌విందర్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

కాలువలో పడ్డ కారు.. ఒకే కుటుంబంలో 5గురు మృతి

లక్నో: ఆస్పత్రికి వెళ్తుండగా కాలువలో పడ్డ కారు.. ఒకే కుటుంబంలో 5గురు మతి ఆస్పత్రికి వెళ్తుండగా ఓ కారు వేగంగా దూసుకెళ్లి కాలువలో పడిపోయింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఎటా జిల్లాలో చోటుచేసుకుంది. సోమవారం ఉదయం జరిగిన ఈ ఘటన గురించి తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. దాదాపు ఐదు గంటల పాటు సహాయక చర్యలు చేపట్టారు. చివరకు ఐదుగురి మృత దేహాలను బయటకు తీశారు. దేహత్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేవర్ బ్యారేజీ వద్ద ఈ ఘటన జరిగినట్టు యూపీ పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారంతా కస్గంజ్‌లోని గంజ్‌దుండ్వారా ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. వీరంతా ఓ అమ్మాయికి చికిత్స చేయించడానికి ఎటాలోని ఓ ఆస్పత్రికి వెళ్తున్నారు. మార్గ మధ్యలో వేగంగా వెళ్లడం వల్ల కారు అదుపు తప్పి కాలువలో పడిపోయిందని పోలీసులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

ఘోర పడవ ప్రమాదం..15 మంది మృతి

జకార్తా : ఇండోనేషియాలో ఘోర పడవ ప్రమాదం చోటు చేసుకుంది. సులవేసి ద్వీపంలోని సముద్రంలో పడవ మునిగి 15 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 19 మంది గల్లంతయ్యారు. ఆగ్నేయ సువలేసి ప్రావిన్స్ రాజధాని కేందారీకి దక్షిణంగా 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న మునా ద్వీపంలోని ఒక బే గుండా ఈ నౌక ప్రయాణికుల్ని తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో పడవలో 40 మంది ప్రయాణికులు ఉన్నట్టు తెలుస్తోంది. అందులో ఆరుగురు ప్రాణాలతో బయటపడినట్టు ఏజెన్సీ ఓ ప్రకటనలో తెలిపింది. అర్ధరాత్రి సమయంలో ప్రమాదం సంభవించినట్టు పేర్కొంది. అయితే, ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాదం నుంచి బయటపడిన వారు స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు అధికారులు తెలిపారు.

కూలిన జిమ్ పైకప్పు..10 మంది మృతి

హీలాంగ్ జియాంగ్: ఈశాన్య చైనాలో పాఠశాల జిమ్ పైకప్పు కూలిపోవడంతో 10 మంది మరణించగా, ఒకరు చిక్కుకుపోయారని రాష్ట్ర మీడియా సోమవారం నివేదించింది. హీలాంగ్‌జియాంగ్ ప్రావిన్స్‌లోని క్వికిహార్‌లోని నెం. 34 మిడిల్ స్కూల్‌లోని జిమ్ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు కుప్పకూలిందని తెలిసింది. సోమవారం ఉదయం 5:30 నాటికి, శిథిలాల నుంచి 14మందిని బయటకు తీశారు. వీరిలో నలుగురు అక్కడికక్కడే మరణించగా..మరో ఆరుగురు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. నిర్మాణ సంస్థకు బాధ్యత వహించిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వారం పాటు పలు రైళ్ల రద్దు..

నవతెలంగాణ-హైదరాబాద్

సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా నాలుగు రైళ్లను ఈనెల 24 నుంచి 30 వరకు రద్దు చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఇందులో కాచిగూడ-నిజామాబాద్ (07596), నిజామాబాద్-కాచిగూడ (07593), హెచ్.ఎస్.నాందేడ్-నిజామాబాద్ (07854), నిజామాబాద్-హెచ్.ఎస్.నాందేడ్(07853) రైళ్లున్నాయి. మరో రెండు రైళ్లను 24-30 తేదీల మధ్య పాక్షికంగా రద్దు చేసింది. దాండ్-నిజామాబాద్ (11409) రైలు దాండ్ నుంచి ముద్కేడ్ వరకే రాకపోకలు సాగిస్తుంది. అదేవిధంగా నిజామాబాద్-పంధర్‌పూర్ (01413) రైలు ముద్కేడ్ నుంచి పంధర్‌పూర్ మధ్యనే తిరుగుతుంది.

రెండు కంపోస్ట్ ప్లాంట్లకు రూ.25 లక్షలు

- సింధూర నారాయణ పెట్టుబడి




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వాప్రా బ్రాండ్ కింద రెండు కంపోస్ట్ ప్లాంట్లకు రూ.25 లక్షల పెట్టుబడిని పెడుతున్నట్టు నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ సింధూర నారాయణ ప్రకటించారు. సుధాకర్‌రెడ్డితో కలిసి 20 శాతం ఈక్విటీ పెట్టుబడి పెట్టామని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంట్లో చెత్తను సులభంగా కంపోస్ట్ చేసే కంపోస్టర్ ప్రొడక్టును వాప్రా సంస్థకు చెందిన పావని తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పరికరాలతో ఇంట్లోనే చెత్తను రీసైకిల్ చేసి కంపోస్ట్ చేయొచ్చని వివరించారు. 2020లో ఆ సంస్థను ప్రారంభించారని తెలిపారు. రోజుకు ఒక్క రూపాయితో ఇంట్లో చెత్తను రీసైకిల్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఏడు రోజుల్లో కంపోస్ట్ తయారవుతుందని వివరించారు. పావని వ్యాపారాన్ని మరింత విస్తరించాలని చూస్తున్నారనీ, అందుకే నిధుల కోసం సూపర్ ఉమెన్ కార్యక్రమానికి వచ్చారని తెలిపారు. ఆమె రెండు కంపోస్ట్ ప్లాంట్ల ఏర్పాటు కోసం రూ.25 లక్షలు కావాలని అడిగితే, ఆ సొమ్మును పెట్టుబడి పెడుతున్నట్టు సింధూర నారాయణ పేర్కొన్నారు.

జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వే నిలుపుదల

ఈనెల 26 సాయంత్రం 5 గంటల వరకు స్టే : సుప్రీంకోర్టు ఆదేశాలు



న్యూఢిల్లీ : జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వేపై భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. వారణాసి కోర్టు జారీ చేసిన సర్వే ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈనెల 26 సాయంత్రం 5 గంటల వరకు మసీదు ప్రాంగణంలో ఎలాంటి సర్వే చేపట్టరాదని ఆదేశించింది. జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని వారణాసి కోర్టు గత గురువారం కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) అధికారులు సోమవారం సర్వే ప్రారంభించారు. అయితే, దీనిని వ్యతిరేకిస్తూ మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వారణాసి కోర్టు సర్వే ఆదేశాలపై స్టే విధించాలని కోరింది. మసీదు కమిటీ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారమే అత్యవసర విచారణ చేపట్టింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలను వినిపించారు. ఇరు వర్గాల వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం.. సర్వేపై స్టే విధించింది. వారణాసి కోర్టు ఆదేశాలపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లేందుకు మసీదు కమిటీకి సుప్రీంకోర్టు అనుమతినిచ్చింది.

డీజీపీ కార్యాలయం ముందు క్వాలిఫైడ్ కానిస్టేబుళ్ల ధర్నా, అరెస్టు

జీవో నెంబర్ 46ను రద్దు చేయాలంటూ డిమాండ్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

జీవో నెంబర్ 46ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ క్వాలిఫైడ్ కానిస్టేబుళ్లు పలువురు సోమవారం డీజీపీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రద్దీ ప్రదేశమైన డీజీపీ కార్యాలయం ఎదుట అనేక మంది క్వాలిఫైడ్ కానిస్టేబుళ్లు ఒక్కసారిగా వచ్చి ధర్నాకు కూర్చోవటంతో లక్డీకాపూల్ ప్రాంతంలో తీవ్రమైన ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన క్వాలిఫైడ్ కానిస్టేబుళ్లు ఈ సదర్భంగా జీవో 46ను రద్దు చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ జీవో కారణంగా తమకు అన్యాయం జరుగుతోందనీ, తాము మెరిట్‌ను సాధించినప్పటికీ ఈ జీవో నెంబర్ 46 పరిధిలోకి వచ్చే అభ్యర్థులకు మేలు జరుగుతున్నదని వారు ఆరోపించారు. జీవోను వెంటనే రద్దు చేసి తమకు న్యాయం చేకూర్చాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. వీరి ధర్నా కారణంగా ఆ ప్రాంతంలో తీవ్రమైన ట్రాఫిక్‌జామ్ ఏర్పడటంతో వెంటనే రంగంలోకి దిగిన సైఫాబాద్ పోలీసులు ధర్నా చేస్తున్న క్వాలిఫైడ్ కానిస్టేబుళ్లను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.



మణిపూర్ ఘటనపై అమెరికా తీవ్ర ఆందోళన



న్యూఢిల్లీ : దేశంలో తీవ్ర ఆందోళనకు దారి తీసిన మణిపూర్ వైరల్ వీడియోపై యూఎస్ స్పందించింది. కుకీ తెగ మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన తీవ్ర ఆందోళనకు గురి చేసిందని వెల్లడించింది. ఈ ఘటన క్రూరమైనది, భయంకరమైనదని యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి అన్నారు. ప్రాణాలతో బయటపడినవారికి యూఎస్ తన సానుభూతిని తెలియజేసిందని వివరించారు. మణిపూర్‌లోని కాంగ్‌పోక్పిలో ఇద్దరు కుకీ మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన ఈనెల 19న సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారి తీవ్ర ఆందోళనలకు దారి తీసిన విషయం తెలిసిందే. ఈ విషయంలో కేంద్రంలోని మోడీ సర్కారు, రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

భూ ఆక్రమణ వ్యవహారంలో ఎమ్మెల్యే అరెకెపూడికి నోటీసులు



హైదరాబాద్: భూఆక్రమణల వ్యవహారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీపై హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేతోపాటు జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, ఎస్ఐ మల్లేశ్వర్, ఇతర పోలీసులకు కూడా నోటీసులు ఇచ్చింది. సర్వే నంబర్ 38/8, 38/9లో గల భూమిని తన పేర రిజిస్ట్రేషన్ చేయ్యాలని బెదిరించారని ఎమ్మెల్యే గాంధీపై సులోచన అగర్వాల్ పిటిషన్ దాఖలు చేశారు. జీడిమెట్లలోని ఫెన్‌స్ట్రేషన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లోకి అర్ధరాత్రి గాంధీ మనుషులు ఫ్యాక్టరీలో దోపిడీ చేశారని, దీనిపై ఫిర్యాదు చేస్తే పోలీస్ అధికారులు స్పందించలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.తమకు భద్రత కూడా కల్పించాలని కోరారు. దీనిని విచారించిన జస్టిస్ భాస్కర్‌రెడ్డి ప్రతివాదులకు నోటీసులు ఇచ్చారు. సమగ్ర నివేదిక సమర్పించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే గాంధీకి వ్యక్తిగతంగా నోటీసులు పంపాలంటూ పిటిషనర్ లాయర్‌కు సూచించారు. విచారణను ఆగస్టు 10కి వాయిదా వేశారు.

కేంద్ర అధికారుల కేసు విచారణ వాయిదా

సెంట్రల్ సర్వీసెస్ ఆఫీసర్లను తెలంగాణ, ఏపీలకు విభజన చేసిన తీరును తప్పుపడుతూ దాఖలైన కేసుల విచారణ వచ్చే నెల మొదటి వారానికి వాయిదా వేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ సీఎస్‌గా చేసిన సోమేశ్‌కుమార్‌ను ఏపీకి కేటాయించడాన్ని సమర్థించిన హైకోర్టు ఉత్తర్వులు డీజీపీ అంజనీకుమార్ ఇతర అధికారులకు అమలు చేయాలని కేంద్ర కోరింది. సోమేశ్‌కుమార్ కేసులో తీర్పును రివ్యూ చేయాలని కోరుతూ పిటిషన్ వేశామని, దీనిపై తీర్పు వచ్చే వరకు ఇతర ఆఫీసర్ల కేసుల విచారణ వాయిదా వేయాలని రాష్ట్రం కోరింది. దీంతో విచారణ 2 వారాలకు వాయిదా వేస్తూ జస్టిస్ అభినందకుమార్ షావిలి, జస్టిస్ పుల్లా కార్తీక్‌లతో కూడిన డివిజన్ బెంచ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

భూమి కేటాయింపుపై పిల్

రంగారెడ్డి జిల్లా షేక్‌పేటలోని సర్వే నంబర్ 403లో 4.18 ఎకరాలను రెడ్ ఫోర్ట్ అక్షర్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రాష్ట్రం కేటాయించడాన్ని సవాల్‌చేస్తూ హైకోర్టులో రాష్ట్రీయ వానరసేన పిల్ దాఖలు చేసింది. దీనిని సోమవారం చీఫ్ జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ టి.వినోద్‌కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది. ఆ భూమిలో జరిగే నిర్మాణలన్నీ హైకోర్టు తీర్పుకు లోబడి ఉంటాయని తెలిపింది. ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలంది. విచారణను ఆగస్టు 9కి వాయిదా వేసింది.

బీజేపీ ధర్నాకు అనుమతివ్వండి... పోలీసులకు హైకోర్టు ఆదేశం

ఇందిరాపార్క్ వద్ద ఈ నెల 25 తేదీ బీజేపీ ధర్నా చేసేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. 500 మందితోనే ధర్నా చేసేందుకు అనుమతి ఇవ్వాలని సిటీ పోలీస్ కమిషనర్‌కు ఆదేశించింది. ధర్నా పేరుతో ర్యాలీ నిర్వహించరాదని, శాంతిభద్రతల సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ధర్నా పేరుతో సచివాలయాన్ని ముట్టడించే అవకాశం ఉందని, ర్యాలీ కూడా నిర్వహిస్తే సమస్యలు వస్తాయని ప్రభుత్వం చెప్పింది. ఆవిధంగా చేయబోమని బీజేపీ జనరల్ సెక్రెటరీ వేసిన పిటిషనర్ తరపు న్యాయవాది హామీ ఇచ్చారు.

ఈడీ విచారణపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పిటిషన్ విచారణ వాయిదా



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ వాయిదా వేసింది. ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం కేసులో ఈడీ జారీ చేసిన సమన్లు రద్దు చేయాలని, దర్యాప్తు సంస్థలు మహిళలను వారి ఇం ట్లోనే విచారించాలంటూ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాంశు ధులియాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారిం చింది. కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి చిదంబరం భార్య నళిని చిదంబరం, పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్‌బెనర్జీల పిటిషన్‌లతో కలిపి కవిత పిటిషన్ ధర్మాసనం ముందుకొచ్చింది. ఇతర కేసుల విచారణ వల్ల సమయం లేకపోవడంతో శుక్రవారం కవిత పిటిషన్ విచారిస్తామని ధర్మాసనం పేర్కొంది.

బీఆర్ఎస్ ఎంపీ బిబి పాటిల్ పిటిషన్ కొట్టివేత

ఎన్నికల అఫిడవిట్‌కు సంబంధించిన జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టి వేసింది. 2019 ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి గెలుపొందిన బీబీ పాటిల్ (బీఆర్ఎస్) తన ఎన్నికల అఫిడవిట్‌లో కేసుల వివరాలు దాచారని, అనర్హత వేటు వేయాలంటూ కాంగ్రెస్ అభ్యర్థి మదన్‌మోహన్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై రోజువారీ విచారణ చేపడతామని హైకోర్టు పేర్కొనగా దాన్ని సవాల్ చేస్తూ బీబీ పాటిల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ రవీంద్రభట్, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధరా మసనం విచారించి ఇటీవల తీర్పును రిజర్వు చేసింది. సోమవారం ధర్మాసనం తీర్పు వెలువరించింది. బీబీ పాటిల్ అభ్యర్థనను కొట్టివేస్తున్నట్టు ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది.

మార్గదర్శి కేసు విచారణ ఆగస్టు 4కి వాయిదా

మార్గదర్శి కేసు విచారణ ఆగస్టు 4కి వాయిదా పడింది. ఆంధ్రప్రదేశ్‌లో చిట్స్ (చందాదారుల) మొత్తాన్ని హైదరాబాద్‌కు నిబంధనలకు విరుద్ధంగా తరలించారని ఆరోపిస్తూ మార్గదర్శి చిట్ ఫండ్ కంపెనీపై ఏపి ప్రభుత్వం ఏడు కేసులు నమోదు చేసింది. దీని మర్గదర్శి తెలంగాణ హైకోర్టులో సవాల్ చేసింది. తెలంగాణ హైకోర్టు విచారించే పరిధి ఉందని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీన్ని సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను సోమవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సిటి రవి కుమార్, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం విచారించింది. ఆంధ్రప్రదేశ్‌లో నమోదైన కేసులపై విచారణ ఆంధ్రప్రదేశ్ పరిధిలోనిదని, తెలంగాణ హైకోర్టు పరిధిలోకి రాదని ఏపి ప్రభుత్వ తరపు సీనియర్ న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ వాదించారు. ఎఫ్ఐఆర్ ఎక్కడ నమోదైన విచారణ ఎక్కడైన చేయొచ్చని, ఈ విషయాన్ని 40 ఏళ్ల క్రితమే సుప్రీం కోర్టు స్పష్టం చేసిందని మార్గదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. కాజ్ ఆఫ్ యాక్షన్ ఎక్కడ జరిపారో, ఆ హైకోర్టు పరిధిలోకే కేసుల విచారణ వస్తుందని తెలిపారు. ఏపీలో చిట్స్ (చందాలు) హైదరాబాద్ ప్రధాన కార్యాలయానికి తరలించి, అక్కడ నుంచి మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టారని ఏపి ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. విచారణకు సహకరిస్తున్నామని, ఏడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తే అందులో మూడు, నాలుగు చార్జిషీట్‌లు దాఖలు చేశారని మార్గదర్శి తరపు సీనియర్ న్యాయవాది తెలిపారు. అయితే సుప్రీం కోర్టు ధర్మాసనం జోక్యం చేసుకొని గతంలో ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన బదిలీ పిటిషన్లతో కలిపి విచారిస్తామని పేర్కొంటూ కేసు తదుపరి విచారణ ఆగస్టు 4కి వాయిదా వేసింది.

ఇపిఎఫ్‌పై 8.15 శాతం వడ్డీ కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ : గడిచిన ఆర్థిక సంవత్సరం (2022-23)గాను ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (ఇపిఎఫ్)పై 8.15 శాతం వడ్డీ చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించి ఇపిఎఫ్‌ఒ సోమవారం ఓ సర్క్యులర్ జారీ చేసింది. ఇపిఎఫ్ పథకం- 1952లోని 60 (1) పేరా కింద ప్రతి సభ్యుని ఖాతాలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి గానూ వడ్డీని జమ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదాన్ని తెలియజేసిందని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ తెలియజేసినట్లు తెలిపింది. ఇంతక్రితం ఆర్థిక సంవత్సరానికి (2021-22) ఏకంగా 40 బేసిస్ పాయింట్లు తగ్గించి కేవలం 8.10 శాతం వడ్డీ రేటు మాత్రమే ఇచ్చింది. గత నాలుగు దశాబ్దాల్లో ఇపిఎఫ్ ఖాతాలపై ఇదే అతి తక్కువ వడ్డీ రేటు కావడం గమనార్హం. 2022-23గాను ఇపిఎఫ్‌పై 2023 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలోనే వడ్డీ రేటుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా.. ఈ దఫా కేంద్రం ఆలస్యంగా ఆమోదం తెలపడం గమనార్హం. దేశంలోని 7.5 లక్షల కంపెనీలు ఇపిఎఫ్‌లో 7.02 కోట్ల మంది చందాదారులకు సొమ్ము జమ చేస్తున్నాయి.

బిజినెస్


సోనా మసూరీ ఎగుమతులను అనుమతించాలి

- యుఎస్‌లో సరిపడ బియ్యం నిల్వలున్నాయి
- డెక్కన్ గ్రెయింజ్ ఇండియా డైరెక్టర్ కిరణ్ కుమార్



హైదరాబాద్ : అమెరికాలో వచ్చే ఆరు నెలలకు సరిపడ బియ్యం నిల్వలు ఉన్నాయని హైదరాబాద్ కంపెనీ డెక్కన్ గ్రెయింజ్ ఇండియా డైరెక్టర్ కిరణ్ కుమార్ పోల తెలిపారు. ప్రస్తుతం సుమారు 12,000 మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలు ఉన్నాయని.. అలాగే భారత్ నుంచి 18,000 మెట్రిక్ టన్నుల బియ్యం రవాణాలో ఉందని ఎగుమతిదార్లు అంచనా వేస్తున్నారని పేర్కొన్నారు. అక్కడి భారతీయుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం త్వరలోనే తగు నిర్ణయం తీసుకుంటుందన్న విశ్వాసం ఎగుమతిదార్లకు ఉందని కిరణ్ కుమార్ తెలిపారు. "కొరత భయంతో బియ్యం కోసం అధికంగా వెచ్చించడం ఆందోళన కలిగిస్తోంది. ఈ సమస్య ఎక్కువ కాలం కొనసాగదు. అమెరికాలోని భారతీయులు సోనామసూరి బియ్యం అధికంగా వాడతారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నిషేధం నుంచి సోనామసూరి బియ్యంను మినహాయించాలి." అని కిరణ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భారత్ నుంచి నెలకు సగటున బాస్మతీయేతర బియ్యం 6,000 మెట్రిక్ టన్నులు యుఎస్ఎకు ఎగుమతి అవుతోందని వ్యాపారులు చెబుతున్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాల వాటా 4,000 మెట్రిక్ టన్నులు ఉంటుందని సమాచారం.

ట్విట్టర్‌లో పక్షి పోయి..ఎక్స్ వచ్చే..



శాన్‌ఫ్రాన్సిస్కో : మైక్రోబ్లాగింగ్ సైట్ ట్విట్టర్ లోగో మారింది. ఇప్పటి వరకు ఉన్న పక్షిని తొలగించి.. ఆ చోట ఎక్స్ లోగోను ప్రవేశపెట్టారు. అదే విధంగా ట్విటర్ వెబ్‌సైట్‌ను కూడా ఎక్స్.కామ్‌తో అనుసంధానం చేశారు. ట్విట్టర్‌ను స్వాధీనం చేసుకున్నప్పటి నుంచి ఎలన్ మస్క్ భారీ మార్పులపై దృష్టి సారించారు. ఇందులో భాగంగానే సోమవారం తెల్లవారుజామున శాన్‌ఫ్రాన్సిస్కోలోని ట్విటర్ ప్రధాన కార్యాలయంలో బ్లాక్ బ్యాక్ గ్రౌండ్‌లో వైట్ కలర్ 'ఎక్స్' తో కొత్త లోగోను మస్క్ ఆవిష్కరించారు. ట్విటర్ విస్తృత రీబ్రాండింగ్ ప్రయత్నంలో ఈ మార్పు అని మస్క్ తెలిపారు. ఇక ట్విట్టర్ పేరు కూడా ఎక్స్‌గా మార్చేశారు. ఇకపై ట్విట్టర్ డాట్ కామ్ బదులు ఎక్స్.కామ్ లైవ్‌లోకి వస్తుందని మస్క్ వెల్లడించారు. ఎక్స్ అనేది భవిష్యత్‌లో యూజర్లకు ఆడియో, వీడియో, మెసేజింగ్, చెల్లింపులు, బ్యాంకింగ్ వంటి అపరిమిత సేవలు అందిస్తుందని ట్విట్టర్ సిఇఒ లిండా యాకారినో తెలిపారు. కృత్రిమ మేధ ఆధారితమైన ఎక్స్ ఊహించని రీతిలో అందరినీ కలుపుతుందన్నారు.



భారీగా తగ్గిన ఐడిబిఐ బ్యాంక్ ఎన్‌పిఎలు

న్యూఢిల్లీ : ఎల్ఐసి, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంలోని ఐడిబిఐ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1) 62 శాతం వృద్ధితో రూ.1,224 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.756 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.2,448 కోట్లుగా ఉన్న నికర వడ్డీపై ఆదాయం (ఎన్ఐఐ) గడిచిన క్యూ1లో 61 శాతం పెరుగుదలతో రూ.3,998 కోట్లకు పెరిగింది. మరోవైపు బ్యాంక్ మొండి బాకీలు తగ్గాయి. 2022 జూన్ ముగింపు నాటికి 20 శాతంగా ఉన్న బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు.. గడిచిన త్రైమాసికం ముగింపు నాటికి 5 శాతానికి తగ్గడం విశేషం. నికర నిరర్థక ఆస్తులు 1.26 శాతం నుంచి 0.44 శాతానికి పరిమితమయ్యాయి. ఐడిబిఐ బ్యాంక్‌లో ఎల్ఐసితీ 49.24 శాతం, కేంద్రానికి 45.48 శాతం, పబ్లిక్ షేర్‌హోల్డర్లకు 5.28 శాతం చొప్పున వాటాలున్నాయి.